

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

మంగళవారం 19-8-2025 పేజీలు: 22




## పోర్టు మాఫీయాలో గ్యాంగ్‌వార్?

- టతిరోడ్డుపై తుపాకీ లతో హల్చల్..!
- పోర్టులో అక్రమ బొగ్గు తరలింపు వ్యాపారంలో గ్యాంగ్‌ల మధ్య వార్
- తుపాకీతో ఒకరి పై కాల్పులు
- మాఫీయా రింగ్ మాస్టర్ గా విశాఖ సిటీ కానిస్టేబుల్.!
- పోలీసు ఉన్నతాధికారుల సపోర్టుతో రెచ్చిపోతున్న డాన్
- నలుగురు పోలీసు అధికారులకు ఈ కానిస్టేబుల్ దత్తపుత్రుడు..!
- సినీ తరహాలో నడిపిస్తున్న మాఫీయా..!
- తనకు పోటీ వస్తున్నాడని తన పార్ట్నర్ పై గన్‌తో కాల్పులు
- బీహార్ గన్ కల్చర్ తరహా లో ప్రస్తుతం విశాఖ!

2వ పేజీలో



(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖలో గన్ కల్చర్ పెరిగిపోతుంది. ఆర్థిక లావాదేవీలు, రియల్ ఎస్టేట్ వ్యవహారాలు,పాత కక్షలు,దొంగ వ్యాపారాలలో వాటాల పంపిణీలలో మనస్పర్థలు కారణంగా ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటున్నారు.అక్కడితో ఆగకుండా ఒకరిపై ఒకరు కాల్పులు కూడా జరుపుకుంటున్నారు. ఈ కాల్పులలో కొందరు ప్రాణాలతో బయటపడుతుండగా, మరి కొందరు మృతి చెందుతున్నారు. గత పదేళ్ల కాలంలో విశాఖలో గన్ కల్చర్ బాగా పెరిగినట్లు తెలుస్తుంది. నేరస్తుల పట్ల సిపి మెతక వైఖరి ప్రదర్శిస్తూ ఉండటంతో నేరస్తులు మరింతగా రెచ్చిపోయి పలు ఆసాంఘిక కార్యకలాపాలకు (తరువాయి 2వ పేజీలో)

### మధురవాడలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు అక్కడక్కడే మృతి



6వ పేజీలో

## పర్యాటకంగా కైలాసగిరి మరింత అభివృద్ధి

- కైలాసగిరిపై త్రిశూలం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన
- సందర్శకులను అలరించేలా బీచ్ రోడ్‌లో హెలీ మ్యూజియం
- యూహెచ్3హెచ్ హెచ్‌లీ మ్యూజియం ప్రారంభం

2వ పేజీలో



## 30న కొత్త బార్లకు లాటరీ



- జిల్లాకు 121 బార్లు కేటాయింపు
- ఇందులో గీత కార్మికులకు 10 బార్లు
- 29 వరకు దరఖాస్తులు స్వీకరణ
- 30న వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ ఎరీనాలో లాటరీ

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో

కూటమి ప్రభుత్వం జిల్లాకు 131 బార్లకే కేటాయించినట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీరామచంద్రమూర్తి తెలిపారు. వీఎంఆర్‌డీఏ భవనంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సోమ వారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తంలో బార్లలో 121 జనరల్‌కు, 10 గీత కులాలకు కేటాయించినట్లు చెప్పారు. కొత్త బార్లకు సంబంధించి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సోమవారం గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసినట్లు తెలిపారు. జనరల్ కేటగిరీ బార్లకు ఈ నెల 26వ తేదీ వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, (తరువాయి 7వ పేజీలో)

### కేంద్రానికి ఇస్తున్న మద్దతు


## చంద్రబాబు ఉపసంహరించుకోవాలి

### మాజీ మంత్రి అమర్నాథ్ డిమాండ్



6వ పేజీలో

## ప్లాంట్ ప్రైవేటీకరణకు పక్కా స్కెచ్



- విడతలవారీగా కార్మికుల తొలగింపు
- ఉత్తరాది కార్మికులతో ప్లాంట్ నడిపించే వ్యూహం
- యాభై ఏజెన్సీలకు ప్లాంట్ నిర్వహణ బాధ్యతలు
- నాడు ప్రైవేటీకరణను నిలువరిస్తామన్న కూటమి నేతలు
- నేడు ముఖం చాటేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్, ఎంపీ భరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శీను
- కార్మికుల ఆందోళనలను పట్టించుకోని యాజమాన్యం
- సీఎంకు లేఖ రాస్తామంటున్న యూనియన్ నాయకులు

విశాఖపట్నం, ఆగస్టు 18, రీజనల్ బ్యూరో: నలభై ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. దేశంలోని ఇతర స్టీల్ ప్లాంట్ల కన్నా మెరుగైన ఉత్పత్తి సాధిస్తున్నా విశాఖ స్టీల్ ప్లాంట్ ను చేజెక్కించుకునేందుకు దేశంలోని అత్యంత ధనవంతుల్లో ఒకరు దీనిపై కన్నేశారు. ఆ బిగ్ షాట్ కు కేంద్రం సాగిలపడి ప్లాంటును త్వరితగతిన ఆయన చేతికి అప్పగించేందుకు పక్కా స్కెచ్ వేసి, (తరువాయి 7వ పేజీలో)

# పోర్టు మాఫీయాలో గ్యాంగ్ వార్?

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడుతున్నారు. సంఘవి ద్రోహులుగా మారుతున్నారు. వీరికి స్థానిక పోలీసుల సపోర్ట్ ఉండటంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులంటే భయం లేకుండా పలు అరాచకాలకు పాల్పడుతున్నారు. తాజాగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తుపాకీ కాల్పుల కలకలం రేగింది. ఈ ఘటనలో బాధితుడు ప్రాణాలతో బయటపడటం జరిగింది. ప్రస్తుతం ప్రాణాపాయ స్థితిలో కేజీహెచ్ లో చికిత్స పొందుతున్నాడు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనను సీరియస్గా తీసుకున్న సీపీ తక్షణమే విచారణ చేపట్టి నిందితులను పట్టుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. వన్ టౌన్ సీఐ జీడి బాబు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**ఆర్థిక లావాదేవీలే కాల్పులకు కారణమా ?..**

దొంగ వ్యాపారంలో నిందితులకు, బాధితుడుకు మధ్య మనస్పర్థలు ఏర్పడడంతో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తుంది. సోమవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల చిలకపేట ఆర్చ్ సమీపంలో ఈ కాల్పుల ఘటన చోటు చేసుకుంది. అదే ప్రాంతానికి చెందిన బాధితుడు చేపల రాజేష్ అలియాస్ మాగ్నెట్ తన ఇంటికి నడుచుకుని వెళ్తుండగా, నిందితులు దూడ నూకరాజు అలాగే జంపా రాజేష్ అలియాస్ దిలీప్ అక్కడికే బైక్ మీద వచ్చి బాధితుడిని ఆపి తమ వ్యాపార లావాదేవీలకు సంబంధించి అతనితో వాగ్వాదానికి దిగారు. ఆ సమయంలో ఆ ముగ్గురు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. బాధితుడు చేపల రాజేష్ తమకు ఎదురు తిరిగే మాట్లాడుతూ ఉండటంతో సహించలేని నిందితులు చేపల రాజేష్ పై దేశీయ తుపాకీతో కాల్పులు జరిపారు. అందులో ఒక బుల్లెట్ బాధితుడు కడుపులో కుడివైపున తగిలింది. దీంతో బాధితుడు ప్రారంభంతో అక్కడి నుంచి పారిపోయాడు. నిందితులు కూడా వెంటనే బైక్ పై అక్కడి నుంచి పరారయ్యారు. వీరి మధ్య జరుగుతున్న వ్యాపార లావాదేవీలకు సంబంధించి ఈ ఘటన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

**పోర్టులో అక్రమ వ్యాపార లావాదేవీలే ఘర్షణలకు కారణమా ?...**

విశాఖ పోర్ట్ లో వారి అక్రమ బొగ్గు వ్యాపార కార్యకలాపాలు అలాగే సంబంధిత ఆర్థిక లావాదేవీలు నుండి తలెత్తిన వివాదాల కారణంగానే ఈ కాల్పుల ఘటన జరిగినట్లు తెలుస్తుంది.గతంలో పోలీస్ కానిస్టేబుల్ గా పనిచేసి తన ఉద్యోగాన్ని సైతం వదిలి పోర్టులో అక్రమ వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తూ కోట్లు సంపాదించాడు. బాధితుడు చేపల రాజేష్ అలియాస్ మ్యాగ్నెట్ అతనితో చేతులు కలిపి అక్రమ బొగ్గు వ్యాపారంలో చేరాడు.హార్బర్ పోలీస్ స్టేషన్ చెందిన కానిస్టేబుల్ సత్ఫల నాయుడు కూడా వీరితో చేతులు కలిపాడు. కొంతకాలంగా ఈ ముగ్గురు కలిసి తమ అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తూ వచ్చేవారు.అయితే ఈ క్రమంలో దూడనూకరాజు, సత్ఫల నాయుడు కలిసి వ్యాపారానికి సంబంధించి చేపల రాజేష్ ను పక్కన పెట్టారు.తనను దూరంగా పెట్టడం వల్ల చేపల రాజేష్ ఆర్థికంగా నష్టపోయాడు. దీంతో వీరి ముగ్గురి మధ్య మనస్పర్థలు తారాస్థాయికి చేరుకున్నాయి.ఘర్షణలకు కూడా దారి తీసాయి. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో చేపల రాజేష్ అలియాస్ మ్యాగ్నెట్ వేరే కుంపటి పెట్టవలసి వచ్చింది.

**పోర్టులో గ్యాంగ్ వార్..**

ఇప్పటికే దూడనూకరాజు, సత్ఫల నాయుడు ఒక గ్యాంగ్ గా ఏర్పడి పోర్టులో బొగ్గు అక్రమ వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తుండగా, వీరికి పోటీగా చేపల రాజేష్ అలియాస్ మ్యాగ్నెట్ మరొక గ్రూపు ఏర్పాటు చేసి తన వ్యాపారాన్ని సాగించడం మొదలుపెట్టాడు.దీంతో ఈ రెండు గ్రూపుల మధ్య తరచుగా వాగ్వాదం జరుగుతూ ఉండేది. కొన్ని సంవత్సరాలుగా అక్రమ బొగ్గు తరలింపులో అలాగే ఇతర ఆర్థిక లావాదేవీలపై రెండు గ్రూపులు తరచుగా గొడవ పడుతూ ఉండేవి. పరస్పర దాడులకు కూడా తెగించేవారు. తమ వ్యాపారానికి పోటీగా వచ్చి,తమ ఆర్థిక లావాదేవీలకు గండి కొడుతున్న చేపల రాజేష్ ను మట్టు బెట్టాలని నిర్ణయం తీసుకున్నారు దూడ నూకరాజు, సత్ఫలనాయుడు. ఆ అవకాశం కోసం వాళ్ళు ఎదురు చూస్తూ ఉన్నారు.






తమకు అనుకూల పరిస్థితులు వచ్చినప్పుడు చేపల రాజేష్ ను హత్య చేయాలని భావించారు.

**పథకం ప్రకారం హత్యకు ప్రయత్నం..**

చేపల రాజేష్ ను హత్య చేయాలని పథకం వేసిన దూడ నూకరాజు,సత్ఫల నాయుడు సమయం కోసం వేచి చూశారు.సోమవారం ఆ సమయం రానే వచ్చింది.వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చిలకపేట ఆర్చ్ వద్ద నుంచి తన ఇంటికి వెళ్తున్న చేపల రాజేష్ ను అక్కడికి బైక్ మీద వచ్చిన దూడ నూకరాజు, సత్ఫల నాయుడు అడ్డుకున్నారు. పోర్టులో అక్రమ బొగ్గు తరలింపు వ్యవహారంలో అలాగే ఆర్థిక లావాదేవీల విషయమై ముగ్గురు మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది.ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు.

ఆ కోపంలో దూడ నూకరాజు తన వద్ద గల తుపాకితో చేపల రాజేష్ పై ఒక్కసారిగా కాల్పులు జరిపాడు.బుల్లెట్ రాజేష్ కడుపులోకి చొచ్చుకెళ్లిపోయింది. దీంతో బాధితుడు ప్రాణ భయంతో అక్కడి నుంచి పారిపోయాడు.. నిందితులు కూడా అక్కడి నుంచి వెంటనే పరారయ్యారు.వీరి ముగ్గురికి మధ్య ఉన్న ఒక స్నేహితుడు సహాయం తో గాయపడిన బాధితుడు రాజేష్ ను చికిత్స కోసం వెంటనే కేజీహెచ్ హాస్పిటల్ కి తరలించారు. కేజీహెచ్ లో బాధితుడు తనపై జరిగిన సంఘటనను పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు.

**రంగంలోకి దిగిన పోలీసులు..**

సమాచారం అందుకున్న వన్ టౌన్ సిఐ జీడి బాబు వెంటనే తన సిబ్బందితో రంగంలోకి దిగారు. కేజీహెచ్ ని సందర్శించి బాధితుడు తో పాటు కీలక సాక్షుల వాంగ్మూలాను ధృవీకరించి నిందితుల పై నమోదు చేసుకున్నారు. అలాగే దర్యాప్తులో భాగంగా నేరం జరిగిన ప్రదేశాన్ని సందర్శించారు. క్లూస్ టీమ్ ను పిలిపించారు.ఘటన జరిగిన సమీపంలో సీసీటీవీ ఫుటేజీ అలాగే సాంకేతిక డేటా వంటి మరిన్ని ధ్రువీకరించే ఆధారాలను సేకరించడానికి పోలీసులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. నిందితులను అరెస్టు చేయడానికి అలాగే నేరంలో ఉపయోగించిన ఆయుధాన్ని స్వాధీనం చేసుకోవడానికి పోలీసులు 5 ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.పరారీ లో ముగ్గురు నిందితుల్లో పక్క జిల్లా లో ఇద్దరు నిందితులను పట్టకునట్లు తెలుస్తోంది. మరో కీలక నిందితుడు కోసం ఇంకా గాలింపు చర్యలు జరుగుతున్నట్లు తెలుస్తోంది!ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న సీఐ జీడీ బాబు క్షుణ్ణంగా దర్యాప్తు ముమ్మరం చేశారు.

**అక్రమ దందాకు అడ్డగా పోర్టు..?**

విశాఖ పోర్టులో బొగ్గు మాఫీయా రెచ్చిపోతుంది. ఈ వ్యాపారంలో కోట్లాది రూపాయలు అక్రమ దందా కొనసాగుతుంది. అక్రమంగా కొనసాగుతున్న వ్యాపారంలో అధికంగా లాభాలు వస్తుండటంతో విచ్చలవిడిగా ఇక్కడ గ్యాంగ్లు తిష్ట వేసాయి. బొగ్గు మ్యాగ్నిస్, సల్ఫర్,కుకింగ్ బొగ్గు ,ముడి సరుకులు దోపిడీకి ఈ మాఫీయా పనిచేస్తుంది. లావాదేవీల్లో భాగంగా తరచూ పోర్టులో గ్యాంగ్ వార్ జరుగుతుంది. మాఫీయా కి రింగ్ లీడర్ గా విశాఖ మాజీ పోలీసు కానిస్టేబుల్ దూడ నూకరాజు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. 30 వేలకు సర్కార్ సేవకుడు గా చేరి ఈరోజు కోట్లాది రూపాయలు సంపాదించినట్లు సమాచారం. ఈ వ్యాపారంలో ఆర్థిక లావాదేవీలలో భాగంగా పంపకాలలో వచ్చిన అభిప్రాయ భేదాల కారణంగా ఈ మాఫియా బాగోతం బయటపడింది. నడిరోడ్డుపై మాఫీయాలో స్నేహితుడు పై తుపాకీ కాల్పులకు తెగబడిన వరకు పరిస్థితి ఏర్పడింది. ఈ వ్యాపారానికి రింగ్ మాస్టర్ గా వ్యవహరిస్తున్న మాజీ కానిస్టేబుల్ నలుగురు పోలీసు అధికారుల కు దత్తపుత్రుడుగా చెప్పుకుంటున్నారు. పోర్టు ల్లో కొందరు అధికారులకు భారీగా అక్రమ వ్యాపారాలకు బినామిగా దత్త పుత్రుడుగా ఉన్నట్లు సమాచారం. వారి అండదండలతో మాఫీయా లీడర్ గా ఎదిగిన దూడ నూకరాజు తన అక్రమాలకు అంతే లేకుండా పోతుంది. గతంలో స్పెషల్ బ్రాంచ్ రిపోర్టులు ఇచ్చిన ఓ ఏసిపి లంచాలు మింగేసి ఉత్తముడు అని కానిస్టేబుల్పై సీపీ కి తప్పుడు రిపోర్టు ఇచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనితో సీపీ నమ్మడం తో చర్యలు శూన్యంగా మారాయని విమర్శలు వచ్చాయి.ప్రస్తుతం ఇద్దరు హార్బర్ సీఐలు ఈ కానిస్టేబుల్ పనితీరు పై అనేకసార్లు సీపీ కి ఫిర్యాదు చేసినట్లు కూడా తెలుస్తుంది.అయిన సిపి అతనిపై దృష్టి పెట్టకపోవడం పట్ల పలు విమర్శలకు తావిస్తోంది. సీపీ కి తప్పుదోవ పట్టిస్తున్న ఆ అధికారుల చెప్పిందే నిజం అని నమ్మేయడంతో ఇప్పుడు పెద్ద సమస్య వచ్చి పడింది. పోర్టు అక్రమ సంపాదన అలవాటు పడటం తో 8 ఈనెల క్రితమే కానిస్టేబుల్ ఉద్యోగానికి దుమ్మా కొట్టినట్లు సమాచారం. సినీ తరహాలో ఈ కానిస్టేబుల్ మాఫీయా తరహాలో తన హవా సాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే విశాఖలో బీహార్ తరహాలో విశాఖలో గన్ కల్చర్ పెరిగిందన్న ఆరోపణలు ఉన్నాయి.

## సీపీ నిఘా ఘోర వైఫల్యం?

కొందరి అధికారుల తప్పుడు రిపోర్టులతో ఏది వాస్తవమో ఏది అవాస్తవమో సిపి తెలుసుకోకుండా ముందుకు వెళ్తున్న వైనంపై పలు విమర్శలు ఇప్పుడు వచ్చిపడుతున్నాయి. కింది స్థాయి అధికారులు కొందరు కొన్ని నేరాలు పట్ల ఆరోపణలు ఉన్న పోలీసు అధికారుల పట్ల సిపికి సరైన సమాచారం ఇవ్వడం లేదు.స్పెషల్ బ్రాంచ్ అధికారులు స్పష్టంగా పని చేయడం లేదని తెలుస్తోంది..!! పలు విషయాలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రవర్తిస్తున్నారనే ఆరోపణలు పోలీసు కమిషనరేట్ లో గట్టిగా వినిపిస్తున్నాయి. సిపిని గుడ్డిగా నమ్మిస్తున్నారని అక్కడ పని చేసే అధికారులే గుసగుసలాడు కుంటున్నారు. నేడు కాల్పులకు తెగబడిన కానిస్టేబుల్ సత్ఫల నాయుడు పై గతంలో సరైన రిపోర్టు ఇచ్చి ఉంటే ఇప్పుడు ఈ కాల్పుల ఘటన జరిగి ఉండేది కాదని అంటున్నారు. పోలీసు ఉన్నతాధికారుల అండ చూసుకొని సస్పెన్షన్ కానిస్టేబుల్ తన గ్యాంగ్ తో పోర్టులో బొగ్గు అక్రమ తరలింపు వ్యవహారంలో కోట్లాది రూపాయలు వెనకేసుకున్నాడు. తన వ్యాపారానికి అడ్డు వచ్చేవారిని తప్పించే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ క్రమంలో హత్యాయత్నం,హత్యలకు కూడా తెగబడుతున్నాడు. ఈ వ్యాపారంలో ఒకప్పటి తన పార్ట్నర్ అయిన చేపల రాజేష్ పై తుపాకితో కాల్పులు జరపడమే ఇందుకు ఉదాహరణ గా కనిపిస్తుంది.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దృష్టి సారించి విశాఖ పోలీసుల పనితీరు పై ప్రక్షాళన చేయాలని విశాఖ ప్రజలు కోరుతున్నారు

---

# పర్యాటకంగా కైలాసగిరి మరింత అభివృద్ధి

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు విశాఖను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు ఆకర్షణీయమైన ప్రాజెక్టులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని, ఇందులో భాగంగా పర్యాటక ప్రాంతం కైలాసగిరిని మరింత అభివృద్ధి చేస్తున్నామని జిల్లా ఇంచార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, హెూం శాఖ మంత్రి అనిత , వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ కె ఎస్ విశ్వనాథన్ అన్నారు. సోమవారం సాయంత్రం కైలాసగిరి పై నూతనంగా చేపట్టబోతున్న త్రిశూలం ప్రాజెక్ట్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పైలాన్ ను ప్రారంభించి, త్రిశూలం నమూనా ను ప్రదర్శించారు.

అనంతరం చైర్మన్ ప్రణవ్ గోపాల్మాట్లాడుతూ విశాఖ కు వచ్చే సందర్శకులను ఆకట్టుకునే విధంగా కైలాసగిరిపై రూ 1.55 కోట్లతో సుమారు 55 అడుగులతో డమరుకం తో కూడిన త్రిశూలం ఏర్పాటుచేస్తున్నామని, నగరం నుంచి చూస్తే అందరికీ కనిపించే విధంగా హనుమంతవాక వైపు ఏర్పాటుచేస్తున్నామని వెల్లడించారు. అతి త్వరలోనే దేశంలోని అతి పెద్ద గ్లాస్ బ్రిడ్జి ను కూడా అందుబాటులో కి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేసి, విశాఖ వచ్చే సందర్శకులకు, పర్యాటకులను ఆకర్షించే విధంగా పలు ప్రాజెక్టులు అందుబాటులో కి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం బీచ్ రోడ్ లో సుమారు రూ 3.50 కోట్ల రూపాయల నిధులతో నెలకొల్పిన యూహెచ్3హెచ్ హెలికాప్టర్ మ్యూజియం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీ కృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు , జిల్లా కలెక్టర్ హరేందర ప్రసాద్, వీఎంఆర్డీఏ కార్యదర్శి మురళీ కృష్ణ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదన రావు, కార్యనిర్వహక ఇంజినీర్లు రామరాజు, దుర్గా ప్రసాద్ , సుధీర్ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నీట మునిగిన వరి పొలాలను పరిశీలించిన అధికారులు

## - రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిన
## - జిల్లా వ్యవసాయాధికారి మోహన్ రావు



**దేవరాపల్లి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మండలంలోని తారువ, ఎం.అలమండ, కొత్తపెంట, పెదనందిపల్లి, చిననందిపల్లి గ్రామాల్లో నీట మునిగి ఉన్న వరి పంట పొలాలను జిల్లా వ్యవసాయాధికారి బి.వి మోహన్ రావు, స్థానిక మండల వ్యవసాయాధికారి ఎల్. వై కాంతమ్మతో కలిసి సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆదివారం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కాలువలలో నీరు పొంగి పొర్లుతూ ఉన్న ప్రస్తుత సమయంలో పొలాలు నీటితో నిండి ఉండడం గమనించారు. రైతు సోదరులు అందరికి పొలాలలో నీరు నిల్వ ఉండకుండా పొలంలో అక్కడకక్కడా గట్లు తెగగొట్టి నీరు బయటకు వెళ్లే విధముగా ప్రయత్నం చేయాలని సూచి%శీ%చారు. ఇప్పటి వరకు మండలంలో 19 గ్రామాలకు సంబంధించి 270 ఎకరాలు వరకు వరి పొలాల్లో నీరు నిల్వ వున్నట్టు గుర్తించడం జరిగిందని అన్నారు. చేపల చెరువులలో యూరియా వాడు తున్నారా..లేదా అన్నది తారువలో ఉన్న చేపల చెరువును తనిఖీ చేశారు. ఈ వర్షాలు వల్ల తెనుగుపూడి, వాకపల్లి, వెంకటరాజుపురం, గరిసింగి, చినగంగవరం తో మరి కొన్ని గ్రామాల్లో ముమ్మరంగా ఉడుపులు జరుగుతున్నాయన్నారు. అనంతరం దేవరాపల్లి లో ఉన్న శ్రీ వెంకట నాగ చైతన్య రైతుడిపో ఎరువుల షాప్ ను తనిఖీ చేసి యూరియా నిల్వలు గురించి అడిగి తెలుసుకున్నారు. విక్రయించిన ఎరువులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, షాపు బయట ధరల పట్టిక వేలాడి తీయాలని షాపులో యజమానులకు ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట ఏ ఈ ఓ ఎస్ కిరణ్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు దిగితే అంతే సంగతి

## బురదలో తిప్పలు పడవలసిందే



**అచ్చుతాపురం, ఆగస్టు 18 ,మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం జంక్షన్ నుండి రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి అచ్చుతాపురం అనకాపల్లి రోడ్ లో వాహన చోదికులు పరిస్థితి ఇబ్బందికరంగా మారింది దీంతో రోడ్డు ఇరువైపులా మట్టి రోడ్డు ఆధ్వరంలో వాహనాలు ఏమాత్రం తారు రోడ్డు దిగిన ఇరుక్కుపోతున్నాయి శనివారం నిండి సోమవారం వరకు వర్షం కురుస్తూ ఉండడంతో రోడ్లుబురద మహిమ అయ్యాయి భారీ వాహనాలు ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించ క్రమంలో రోడ్డు దిగితే బురదలో ఇరుక్కుని ఉండిపోతున్నాయి దీంతో కంపెనీలకు వెళ్తున్న వాహన చోదకులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.

## కళ్యాణపు లోవ రిజర్వాయర్‌ను పరిశీలించిన అధికారులు



**రావికమతం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మండలంలో కళ్యాణపులోవ రిజర్వాయర్ ను అధికారుల బృందం సోమవారం పరిశీలించింది. భారీ వర్షాల నేపథ్యంలో రిజర్వాయర్ల ప్రస్తుత పరిస్థితి పై నివేదిక ఇవ్వాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ సీతారామస్వామి, సర్వేయర్ శ్రీనివాసరావు లు రిజర్వాయర్ ను పరిశీలించారు. రిజర్వాయర్ గరిష్ఠ నీటిమట్టం 460 అడుగుల కాగా ప్రస్తుతం 450 యొక్క అడుగుల వద్ద నీటిమట్టం ఉంది. వర్షాలు విరివిగా కురుస్తున్నందున కాలువల్లోకి నీరు విడుదల చేయలేదని రిజర్వాయర్ ఏఈ తెలిపారు. వివిధ గ్రామాల్లో ఉన్న పంట పొలాలను అధికారుల బృందం పరిశీలించింది. రెండు రోజులు పెట్టి కురుస్తున్న వర్షాలకు ప్రస్తుతం వరి పొలాలు ముంపునకు గురి కాలేదని అధికారులు తెలిపారు. ఆస్తి నష్టం జరిగిందని కూడా ఫిర్యాదులు అందలేదని చెప్పారు.


## భారీ వర్షాలకు ఆహ్లాదకరంగా మారిన

# దారమటం జలపాతం

### పాల పుంతలతో కూడిన దార మఠం వాటర్ ఫాల్స్

**గొలుగొండ, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** ప్రకృతితో ప్రశాంతంగా హాయిగా గడపాలనుకునే వారికి, నీటి చినుకులతో, పచ్చటి చెట్ల నడుమన పారే పాలవంటి జలధారలు చూడాలనుకునే ప్రతి పర్యాటకుడికీ ధార మఠం వాటర్ ఫాల్స్ ఒక అద్భుతమైన ప్రదేశంగా మారింది.

### ఈ జలపాతం ప్రత్యేకతలు



**ప్రకృతి అందాలు:** అడవిలోని తెల్లని నీటి ప్రవాహం రాళ్ళమీద పడుతున్నప్పుడు పాల దారల్లా కనిపిస్తుంది. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ ఉల్లాసంగా ఫోటోలు తీసుకునేందుకు, ప్రకృతిని కంపించేందుకు ఉత్సాహపడతారు.

**ప్రవాహం శబ్దం:** నీరు రాళ్ళపై పడుతూ, ప్రకృతిని ప్రతిధ్వనింపజేస్తుంది. ఆ శబ్దం మనసుని ప్రశాంతత కలిగిస్తుంది.

**పచ్చని పరిసరాలు:** జలపాతం చుట్టూ పెద్దగా పచ్చ చెట్లు, అడవి మొక్కలు ఉంటాయి. వాతావరణం చల్ల బడి, పులకరిస్తుంది. పర్యాటకుల కోసం ఉపయోగ కరమైన సమాచారం.

**వెళ్ళే సమయం:** వర్షాకాలంలో, జూన్ నుండి అక్టోబర్ మధ్య ఈ జలపాతం అత్యంత అందంగా గోచరిస్తుంది. అప్పుడప్పుడు అయినా జాగ్రత్తగా ఉండటం మంచిది, ఎందుకంటే ప్రవాహం పెరుగుతుంది.

ఫోటోగ్రఫీకి ఇక్కడి ప్రకృతి ఆదర్శంగా ఉంటుంది. పక్కనే ఉన్న రాళ్లపై కూర్చుని జలపాతాన్ని ఆస్వాదించొచ్చు. కుటుంబ సభ్యులతో కాస్త విశ్రాంతి కోసం బేస్ వద్ద ఉండొచ్చు. సురక్షితంగా ఉండేందుకు సూచనలు పరిసరాలని కలుషితం చేయొద్దు. ప్లాస్టిక్ వంటి పదార్థాలు పడేయొద్దు. రాళ్ళమీద జారిపడకుండా జాగ్రత్త పడాలి. పిల్లలను కళ్లలో పెట్టుకుని చూసుకోండి. ధారమట్నం వాటర్ ఫాల్స్, పాల పుంతలతో కూడిన ధారల మధ్య నీరు ఎలా పారుతుందో, అలాగే మనలో ఉన్న ఒత్తిడిని కూడా తీసుకుపోతుంది. అలాంటి సీమామధ్య ప్రకృతి ఆహ్లాదం కోసం మీ టూర్ లిస్ట్ లో ఈ వాటర్ ఫాల్స్ ను తప్పక చేర్చండి!




## పెదపాడు ఖాజీపాలెం పరిశీలించిన

# తహసిల్దార్ సత్యనారాయణ



**అచ్చుతాపురం, ఆగస్టు 18 ,మేజర్‌న్యూస్:** మండలంలో ఆదివారం ఉదయం నుంచి ఎడతెరపిలేని వర్షం కురుస్తూనే ఉంది. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి సోమవారం పల్లపు ప్రాంతాలు ఖాజీపాలెం, పెదపాడు గ్రామాలను తహసిల్దార్ సత్యనారాయణ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో వర్ష ప్రభావితం పై గ్రామస్తులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షాలతో ఎలాంటి ఇబ్బంది పడకుండా సహాయ చర్యలు చేపడతామన్నారు. వరద నీరు ప్రవహించే ప్రాంతాలకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లవద్దని ప్రజలకు ఎమ్మార్వో సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శివ బాపు నాయుడు, వీఆర్వో శశి, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వర్షంలోనూ కొనసాగుతున్న

# దళిత రైతుల నిరాహార దీక్ష



**నర్సీపట్నం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా మాకవరపాలెం మండలం జి. కోడూరులోని క్వారీ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత రైతులు 27 రోజులుగా నర్సీపట్నం ఆర్‌డీఓ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఆదివారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, తుపాను ప్రభావం సోమవారం కూడా కొనసాగినప్పటికీ, వృద్ధులు, చిన్నపిల్లలతో సహా రైతులు వర్షంలో తడుస్తూ నిరాహార దీక్ష చేస్తున్నారు. తమ జీవనాధారాన్ని కాపాడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.క్వారీ నుంచి మైనింగ్ మాఫియా కార్యకలాపాలు తమ జీవితాలను నాశనం చేస్తున్నాయని, దీనిని రద్దు చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "మా పొట్ట కొట్టే క్వారీని మూసివేసి, మా జీవనాధారాన్ని కాపాడాలి," అని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయితే, 27 రోజులుగా కొనసాగుతున్న ఈ ఆందోళనపై ప్రభుత్వం ఎలాంటి స్పందన చూపకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.వర్షాన్ని సైతం లెక్కచేయకుండా, మొక్కవోని పట్టుదలతో దీక్ష కొనసాగిస్తున్న రైతుల పోరాటం ప్రజలను కంటతడి పెట్టిస్తోంది. ఈ నిరాహార దీక్షకు ఏఐ బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొట్టా నాగరాజు మద్దతు తెలిపారు. 27 రోజులుగా వారు రైతులకు అండగా నిలుస్తూ, ఈ కార్యక్రమంలో అప్పారావు, పెంటయ్య, చిన్నదేముడు, కళ్యాణం, నాగభూషణం,సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## 21 తేదిలోగా డైట్ సెట్ అభ్యర్థులు వెబ్ ఆప్సన్లు ఇవ్వాలి




**నెల్లిమర్ల, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** వేణుగోపాలపురం ప్రభుత్వ జిల్లా విద్యా శిక్షణ సంస్థలో 2025-2006 డైట్ సెట్ ర్యాంకు వచ్చిన అభ్యర్థులు థర్డు ఫేస్ కౌన్సిలింగ్ కోసం ఈనెల 19నుంచి 21వ తేదిలోగా వెబ్ ఆప్సన్లు ఇవ్వాలని ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అభ్యర్థులు 21 నుంచి 24 తేదిలోగా అడ్మిషన్ లెటర్ డౌన్లోడ్ చేసుకుని ఈనెల 25 నుంచి 31 తేదిలోగా కళాశాలలో అడ్మిషన్ కోసం హాజరు కావాలని సూచించారు.

## ఆ మూడు ఎంపిటీసీలు వైసీపీ ఖాతాలోకే

### పబ్లిక్ టాక్.!

### టిడిపి తప్పిదాలే ! వైసీపీకి శ్రీరామ రక్ష.!

### ఉదాహరణలతో విశ్లేషించిన రాజకీయ పరిశీలకులు.!



**మెరకముడిదాం ఆగస్టు 18 మేజర్ న్యూస్ :** మెరక ముడిదాం మండలం వైయస్సార్ పార్టీ మంచి జోష్ మీద ఉంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా ఎంపిపి, జడ్పీటీసీ రెండింటినీ మరలా గెలిచి తీరాలని వ్యూహ రచన చేస్తోంది. టిడిపి పార్టీయే వైయస్సార్ పార్టీ గెలుపుకు బాటలు వేస్తోందని ప్రచారం. చినబంటుపల్లి పిఎసియస్ డైరక్టర్ ఎంపికలో టీడీపీలో రేగిన చిచ్చే ఇందుకు కారణం. ఈ డిస్టబెన్స్ ఎంతో కొంత వైయస్సార్ పార్టీ కి పరోక్షంగా ప్లస్ అయ్యే అవకాశం ఉందని పరిశీలకుల అంచనా. అసెంబ్లీ ఎన్నికల ముందు వైయస్సార్ లో ఉంటూ గౌరవం కోసం గగ్గోలు పెట్టి టిడిపి లోకి వెళ్లిన ఆ నాయకులే, పాత టీడీపీ లో ఉన్న సీనియర్లుకు గౌరవం ఎందుకు ఇవ్వడం లేదన్నది ప్రస్తుతం చర్చ జరుగుతోంది.. పిఎసియస్ పదవులు పందేరం లో టిడిపి లో 30 సంవత్సరములగా ఉన్న వారిని అవమానించిన కారణంగా టిడిపి లో అసమ్మతి బయదేరింది. ఈ అసమ్మతి మండలమంతా ఉంది. అయితే వారు కొన్ని కారణాల వల్ల బయటకు రాకపోయినా స్థానిక సంస్థల ఎన్నికల నాటికి బయటకు రాక మానవు.ఇదిలా ఉండగా చెల్లాపురం లో పుట్టిన ఈ అసమ్మతే రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల లో టీడీపీకి ఇబ్బందులు తెచ్చిపెట్టే విధంగా ఉంది. ఈ కారణంగా ఒకే వరుస లో ఉన్న మూడు ఎంపీటీసీ స్థానాలు చినబంటుపల్లి , ఇప్పలవలస, కొర్లాం ఎంపీటీసీ స్థానాలు ను వైసీపీ సునాయాసంగా కైవసం చేసుకొనే అవకాశం దక్కింది. చినబంటుపల్లి పిఎయఎస్ పదవులు పందేరంలో టిడిపిలో చెలరేగిన చిచ్చు రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల పై పడే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. చినబంటుపల్లిలో ఇప్పుడున్న రెండు పార్టీలు బలా బలాలు నువ్వా! నేనా అన్నట్టు ఉన్నాయి. వారిలో ఒకరికి చెల్లాపురం పంచాయితీ తెలుగు దేశం పార్టీ సపోర్ట్ తప్పని సరి అవసరంగా మారింది. చినబంటుపల్లి పిఎసియస్ డైరక్టర్ పదవిని కనీసం తనకు మాట వరుస కైనా చెప్పకుండా జనసేన కు కేటాయించి, తనను అవమానించారని చెల్లాపురం సర్పంచ్ ప్రతినిది, మాజీ సర్పంచ్ రెడ్డి.వరం టిడిపి పార్టీపై గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. తన రాజకీయ జీవితం ఎలా పోయినా గానీ తనకు జరిగిన అవమానానికి బదులుగా టిడిపి పై పగ తీర్చుకోడానికి సిద్ధమై, ఎలాగైనా ఎంపిటిసి, జెడ్పీటీసీ ఎన్నికల్లో టిడిపి పార్టీకి తనకు చేతనైనంత దెబ్బకొట్టాలని ఆవేశంతో ఉన్నట్లు సమాచారం. ఈ పరిణామంలో చినబంటుపల్లి ఎంపీటీసీ గెలుపు టిడిపి కష్టంగా మారడం ఖాయమని ఇప్పుడున్న పరిస్థితిల బట్టి తెలుస్తోంది. ఇక రెండోది ఇప్పలవలస ఎంపిటిసి విషయానికి వస్తే జనసేన మండల పార్టీ అధ్యక్షరాలు సొంత ఊరు అది. అక్కడ మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైస్సార్ బారీ మెజార్టీ తెచ్చుకొని క్లీన్ స్లీప్ చేసి టీడీపీని చావు దెబ్బ కొట్టింది. అందువల్ల ఇప్పలవలస లో ఎంపీటీసీ గెలుపు టిడిపికి కష్టమే. ఇక మూడోది కొర్లాం. ఈ ఎంపిటిసి వైయస్సార్ పార్టీకి కంచుకోట.అక్కడ ఎప్పుడూ వైయస్సార్ పార్టీనే గెలుస్తుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో, టిడిపిలో అసమ్మతి వల్ల చినబంటుపల్లి ఎంపిటిసికి అసమ్మతి బెడద, ఇప్పలవలస ఎంపిటిసి బలం లేక, ఇక కొర్లాం ఎంపీటీసీ ఒన్ సైడ్‌గా వైయస్సార్ పార్టీ ఖాతాలో చేరడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ వార్తా కథనంలో ఉన్న వివరాలు పూర్తి ఆధారాలతో పాఠకులకు అందించడమైనది.

## తీర ప్రాంత మత్స్యకార గ్రామాలకు తరలిన అధికార యంత్రాంగం







**పూసపాటిరేగ, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** మండలంలోని మత్స్యకార గ్రామాల్లో మండల అధికార యంత్రాంగం సోమవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు తాసిల్దార్ ఎన్వి రమణ తిప్పలవలసతోపాటు బర్రిపేట, చింతపల్లి మత్స్యకార గ్రామాల్లో పర్యటించారు. తీర్ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ లోతట్టు ప్రాంతాలతో పాటు మత్స్కార్ గ్రామాలను కూడా పరిశీలించి వీఆర్వోలను అప్రమత్తం చేశారు. సముద్ర తీరంలో ఉన్న మత్స్కార్లతో తాసిల్దార్ రమణ గంగపుత్రులతో మాట్లాడారు. సముద్రం అలజడి పరిస్థితి ఉండే ప్రమాదం ఉందని, సముద్రపు వేటకు ఎవరూ వెళ్లరాదని ఈ సందర్భంగా తహసిల్దార్ గంగపుత్రులకు దిశా నిర్దేశం చేశారు గంగపుత్రుల వేటకు సంబంధించిన సామాగ్రిని తీరం ఒడ్డున కాకుండా సుదూర ప్రాంతంలో భద్రపరిచే విధంగా ఉండాలంటూ ఈ సందర్భంగా గంగపుత్రులకు మార్గ నిర్దేశం చేశారు. అదేవిధంగా ఎంపీడీవో రాధిక కూడా కోనాడ సముద్ర తీర ప్రాంతాన్ని పరిశీలించారు. కోనాడ ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలు ఉన్నందున సముద్ర ఉప్పెన వస్తే తీసుకోవలసిన చర్యలపై ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి వివరించారు. వీఆర్వో తో పాటు పంచాయతీ కార్యదర్శి కూడా గ్రామాల్లో మకాం ఉండి ప్రజలను అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** జిల్లాకు భారీ వర్షాలు హెచ్చరికల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధికారాలను అదేశించారు. జిల్లాలో వాతావరణ పరిస్థితులపై సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా, మండలం స్థాయి అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ విడిచి వెళ్ళకూడదని, అత్యవసర సమయంలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు గ్రామాలలో పర్యటించాలని, క్షేత్ర స్థాయి పరిస్థితులపై వెంటనే నివేదిక సమర్పించాలని తెలిపారు. నీటి పారుదల కాలువలు పర్యవేక్షణ చేయాలని, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు, మత్స్యకారులు వాతావరణ శాఖ సూచనలు పాటించాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని తెలియజేసారు. ఎస్.కోట, ఎల్.కోట, వేపాడ మండలాలలో 100 మి.మి.పైగా వర్షపాతం నమోదు అయిందని, రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. నాగావళి పరివాహక ప్రాంత సంతకవిటి, రాజాం, ఆర్. అముదాల వలస, వంగర మండలాల ప్రజలను ప్రజలను అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాల నుంచి ప్రజలను తరలించుటకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మడ్డువలస రిజర్వాయర్ ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో నిలకడగా ఉందని, పరిస్థితిని నిరంతరం పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. నీటి పారుదల శాఖ, రోడ్డు భవనాలు, మునిసిపాలిటీ అధికారులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వారి శాఖలకు సంబందించి అవసరమైన వెంటనే చేపట్టాలని అదేశించారు. పంట కాలువలు రక్షణ, పట్టణాలు, గ్రామాలలో పారిశుధ్యం సక్రమంగా నిర్వహించాలని, ఎక్కడా నీరు నిలువకుండా చూడాలని తెలిపారు. తీర ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, మత్స్యకారులకు వాతావరణ శాఖ సూచనలు తెలియజేయాలని, గ్రామాలలో దండోరా, మైక్ ద్వారా ప్రచారం చేయాలని పోలీస్, రెవిన్యూ, మత్స్య శాఖ అధికారులను అదేశించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాలు పర్యవేక్షణ అధికారులు జాగ్రత్తగా ఉండాలని ఆహారం, నీరు కలుషితం కాకుండా చూడాలని, విద్యుత్ లీకేజీ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున ప్రజలు వాటిని దాటకుండా కట్టడి చేయాలని తెలిపారు.

## వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి : డిఎల్‌డిఓ



**చీపురుపల్లి ఆగస్టు 18 మేజర్ న్యూస్ :** గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న కుండపోత వర్షాలతో మండల, గ్రామ స్థాయి, అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎక్కడా అవంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల నోడల్ ఆఫీసర్ హేమసుందర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు మండలంలో గల అన్ని విభాగాల మండల స్థాయి అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కొక్క అధికారిని ఒక్కో గ్రామ పంచాయతీ కి కేటాయిస్తూ భారీ వర్షాలు నేపథ్యంలో అన్ని శాఖల అంశాలను అప్పగించి సమన్వయం చేస్తూ పనిచేయాలని తెలిపారు. నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని, చెరువులు, కాలువలు పొంగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. పంట నష్టాలు, రోడ్లు గండ్లు తదితర అంశాలు పరిశీలించాలని, వర్షాలు సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోమన్నారు. సమావేశంలో ఎంపీడీఓ సురేష్, తహసీల్దార్ ధర్మరాజు, అన్ని శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.




# పి.జి.ఆర్.ఎస్‌కు 78 ఫిర్యాదులు



**శ్రీకాకుళం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజల నుంచి నేరుగా అందిన ఫిర్యాదులను శాఖల వారీగా సమీక్షిస్తూ, సమస్యల తక్షణ పరిష్కారంపై కలెక్టర్ దృష్టి సారించారు. ఈ సందర్భంగా మొత్తం 78 ఫిర్యాదులు వివిధ శాఖలకు అందగా, వాటిలో రెవెన్యూ శాఖకు అత్యధికంగా 14 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. సర్వే సెటిల్‌మెంట్స్ అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగానికి 11, గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘానికి 10, పంచాయతీ రాజ్ శాఖకు ఏడు, వ్యవసాయ శాఖకు ఆరు, మున్సిపల్ పరిపాలన శాఖకు ఆరు ఫిర్యాదులు నమోదు అయ్యాయి.

అలాగే ఆంధ్ర ప్రదేశ్ ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్, నీటి వనరులు శాఖలకు చెరో ఐదు ఫిర్యాదులు వచ్చాయి. రోడ్లు, భవనాలు శాఖకు మూడు, మహిళా – శిశు సంక్షేమ శాఖకు రెండు ఫిర్యాదులు అందాయి. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, గ్రామీణాభివృద్ధి, ఆర్.టి.సి., బి.సి. సంక్షేమం, ప్రజా ఆరోగ్యం, పాఠశాల విద్య, కార్మిక శాఖ, పోలీస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖలకు ఒక్కో ఫిర్యాదు చొప్పున నమోదు అయ్యింది. ప్రజలు ఇచ్చిన ప్రతీ ఫిర్యాదును నిర్లక్ష్యం చేయకుండా పరిష్కా దిశగా తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.

## ఎమ్మెల్యే రవికుమార్‌పై
# ఆరోపణలు చేయడం తగదు

### పిఎసిఎస్ డైరెక్టర్ పైడి మురళీమోహన్



**ఆమదాలవలస, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** విద్యా వ్యవస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్ పై కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య తప్పుడు ఆరోపణలతో బురద చల్లడం తగదని కొత్తకోట పిఎసిఎస్ డైరెక్టర్ పైడి మురళీమోహన్ అన్నారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురంలో తన నివాసంలో సోమవారం మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తూ విద్యా విధానం పటిష్టతకు కృషి చేస్తూ నిరంతరం అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తూ విద్యను బలోపేతం చేస్తున్న రవికుమార్ పై నిస్సుగ్గుగా లేని పోనీ అభండాలు వేసి ఆయన ప్రతిష్టను దిగజార్చాలనుకోవడం మూర?త్వమని అన్నారు. సౌమ్య గతంలో ఒకసారి సస్పెండ్ అయ్యారని అలాగే లోలుగు కేజీబీవీలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇప్పటికే లిఖితపూర్వకంగా ఆమెపై జిల్లా అధికారులకు, ఎమ్మెల్యేకు ఫిర్యాదులు చేశారని అన్నారు. ఎమ్మెల్యే రవికుమార్ నిత్యం ప్రజా సమస్యలపై విద్యా విధానం లోటు పాటులపై ప్రశ్నిస్తూ ఉంటారని అది నచ్చని సౌమ్య ఇటువంటి ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎమ్మెల్యే రవికుమార్ వ్యక్తిత్వం నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసునని, అటువంటి వ్యక్తిపై లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రజలు హర్షించరని ఈ సందర్భంగా అన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు..

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి హెచ్చరికం

**శ్రీకాకుళం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** జిల్లా కోర్టుల పరిధిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైందని, ఈ నియామక పరీక్షల విషయంలో దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా హెచ్చరించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ నియామక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. స్టెనోగ్రాఫర్ గ్రేడ్–xxx, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్, ఫీల్డ్ అసిస్టెంట్, డ్రైవర్, ప్రాసెస్ సర్వర్, ఆఫీస్ సబార్డినేట్, కాపీయిస్ట్, ఎగ్జామినర్, రికార్డ్ అసిస్టెంట్ తదితర ఉద్యోగాల భర్తీ కోసం ఇప్పటికే కంప్యూటర్ ఆధారిత పరీక్షల షెడ్యూల్ విడుదల చేశామని తెలిపారు. ఈ నెల 20 నుంచి 24 వరకు నాలుగు పరీక్షా కేంద్రాలలో కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరుగనున్నాయని వివరించారు. అభ్యర్థులు కేవలం మెరిట్ ఆధారంగానే ఎంపిక అవుతారని, డబ్బు లేదా సిఫారసుతో ఉద్యోగాలు సాధ్యం కాదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. కొంతమంది దళారులు తప్పుడు హామీలు ఇస్తూ అభ్యర్థులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి మోసపూరిత చర్యలకు ఎవరైనా పాల్పడిన యెడల ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగాలు కష్టపడి చదివిన ప్రతిభావంతులకే దక్కుతాయని, దళారుల మోసపూరిత ప్రయత్నాలకు లోనుకాకుండా అభ్యర్థులు నమ్మకంగా పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. ఈ పరీక్షలను జిఎంఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రాజాం ,శ్రీ శివాని కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చిలకపాలెం, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఎచ్చెర్ల, కోర్ టెక్నాలజీస్ గొట్టిపల్లి నరసన్నపేట కేంద్రాలలో జరుగుతాయని తెలియజేశారు.



# బురద నీరు తాగేదెలా ?



**మెలియాపుట్టి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలోని మర్రిపాడు ( సి ) గ్రామపంచాయతీ పరిధిలో గల సవర మర్రిపాడు గిరిజన గ్రామంలో గత కొద్ది రోజులుగా కుళాయిలు ద్వారా త్రాగు నీరు బురద నీరుగా వస్తుందని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. బురద నీరు సమస్యను పరిష్కరించాలని పంచాయితీ కార్యదర్శి కి తెలియజేసినట్లు తెలిపారు. వేరే నీటి పథకానికి నూతన విద్యుత్ మీటర్ బిగించి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తామని పంచాయతీ కార్యదర్శి తెలియజేశారని తెలిపారు. అయితే నేటికీ ఆయన ఇచ్చిన హామీ అమలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో కలుషితమైన నీరు తాగితే అనేక రోగాలు వస్తాయని గిరిజన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై పంచాయతీ అధికారులు దృష్టి సారించాలని, సమస్యను వెంటనే పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారు.

# ఐగాట్ కర్మయోగి పేరిట ఉపాధ్యాయుల పీకపై కత్తి..!

### బోధనేతర పనులతో వేధించడం సమంజసం కాదు :యూటిఎఫ్



**నరసన్నపేట, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** గత మేనెల నుంచి ఐగాట్ కర్మయోగి యాప్ లో ఉన్న వీడియో పాఠాలు వీక్షించి తీరాలని ఉపాధ్యాయులపై అధికారులు ఒత్తిడి తేవడం ఏమాత్రం సమంజసం కాదు. వీడియోలు వీక్షించి ఎస్సెస్మెంట్ లను పూర్తి చేసి సర్టిఫికెట్లను డౌన్లోడ్ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు.మొదట్లో నాలుగు పాఠాలు వినాలని తెలిపారు. మరలా ఇప్పుడు సుమారు 20 పాఠాలు వినాలని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల నుంచి వ్యక్తిగతంగా సందేశాలు పంపి 6 పాఠాలు కు మించని ఉపాధ్యాయుల పేర్లు వాట్సాప్ లో పంపి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఇంతవరకు ఒక్క అధికారి కూడా ఐగాట్ కర్మయోగి అంటే ఏమిటి? ఎందుకు ఇందులో వీడియో పాఠాలు వినాలి? అనే దానిపై ఉపాధ్యాయులకు స్పష్టం చేయలేదు. గుడ్డిగా వినాలని కలెక్టర్ కార్యాలయాలు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం, చివరకు మండల విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి కూడా ఒత్తిడికి గురి చేస్తున్నారు. ఒక్క పాఠం 10 నిమిషాలు వినేసరికి 2జిబి ఇంటర్నెట్ అయిపోతుంది. రోజంతా ఇంటర్నెట్ పై ఆధారపడి యాప్ లలోనే పనిచేయాల్సిన పరిస్థితి ఉంది. ఈ యాప్ లలోనే జీవితాన్ని అంకితం చేస్తూ పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పాఠాలు చెప్పే అవకాశం లేకుండా చేస్తున్నారు. ఉపాధ్యాయులకు సమయం, అవకాశం ఉంటే స్వచ్ఛందంగా వింటారు కానీ బలవంతంగా పాఠాలు వినాలని పీకమీద కత్తి వేలాడదీయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(%ఖుఖీ%) శ్రీకాకుళం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుందని ఒక ప్రకటన విడుదల చేశారు.

## ఎన్ఆర్ఐ వైద్య విజ్ఞాన సంస్థలో ర్యాగింగ్ వ్యతిరేక వారోత్సవాలు



**తగరపువలస, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** స్థానిక తగరపువలస లోని ఎన్ ఆర్ ఐ వైద్య విజ్ఞాన సంస్థ ర్యాగింగ్ వ్యతిరేక వారోత్సవాల ముగింపు సభకు విశాఖ పోలీస్ కమీషనర్ డా శంక బ్రత భాగ్చి ముఖ్య అధితిగా హాజరయ్యారు. ర్యాగింగ్ వలన కలిగే దుష్పరిణామాలు ర్యాగింగ్ చేస్తే చట్టరీత్యా తీసుకొనే చర్యలు పవర్ పాయింట్ సహాయంతో స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల డిన్ డా. పి వి. సుధాకర్ అధ్యక్షత వహించారు సంస్థ సి ఈ ఓ. డా.చంద్రశేఖర్ రెడ్డి పరిపాలన అధికారి శివ ప్రసాద్, ఏసిపి. అప్పలరాజు, సిఐ. తిరుమల రావు వివిధ విభాగ అధిపతులు, సుమారు 600మంది విద్యార్థులు పాలొగొన్నారు. ఈ సందర్బంగా నిర్వహించన వివిధ పోటీలలో నెగ్గిన విద్యార్థులకు కమిషనర్ బహుమతులు అందజేశారు. అనంతరం డా. శంక బ్రత భాగ్చి ను సంస్థ డి న్, సి ఈ ఓ ఘనంగా సత్కరించారు.

## కోళ్ల షెడ్డు కూలి వృద్ధురాలు మృతి



**భీమిలి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** విశాఖ జిల్లా భీమునిపట్నం జోన్ కాపులుప్పాడ పరిధి సోమన్నపాలెంలో కోళ్ల షెడ్డు కూలి పాల సింహాచలం (75) అనే వృద్ధురాలు మృతి చెందింది. కుటుంబ జీవనోపాధి నిమిత్తం ఇంటి వద్ద కోళ్లు పెంచుకునే నిమిత్తం ఒక్క నిర్మాణం చేశారు.అందులో ఉన్న కోళ్ల కు మేత వేసే క్రమంలో అది కాస్త ఈ వర్షం కణంగా కూలిపోయింది. అని బాధిత కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు కన్నీరుమున్నిరగుతున్నారు.

## మంగమారిపేటలో బీమిలి ఆర్డీవో పరిశీలన



**భీమిలి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** విశాఖ జిల్లా భీమిలి బీచ్ లో ఎడతెరిపిలేని వర్షాల కారణంగా ప్రభావితమైన మంగమారిపేట ప్రాంతంలో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను, తుఫాన్ షెల్టర్ కేంద్రాన్ని పరిశీలించిన భీమిలి ఆర్డీవో సంగీత్ మాధుర్, స్థానిక తహసిల్దార్ రామారావు. ... ముందస్తుగా ఈ ప్రాంతంలో కేటాయించిన పునరావాస కేంద్రానికి వెళ్లాలని సూచించారు.

## కనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న సినీ నటుడు సాయికుమార్



**విశాఖపట్నం మేజర్ న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారిని సినీ నటుడు సాయికుమార్ కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ఆశీర్వాదం చేశారు. కాగా సాయికుమార్ కు ఆలయ సూపర్డెంట్ ముద్దాడ రమణ అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.

# అధికారుల నిర్లక్ష్యం..! ప్రభుత్వ స్థలాలు కబ్జాలు..!





- పెందుర్తిలో ఆగని కబ్జాల పర్వం
- చోద్యం చూస్తున్న అధికారులు
- తప్పుడు పత్రాలతో ప్లానింగ్ అప్రూవల్ పక్కా నిర్మాణాలు
- సర్వేర్లదే కీలక పాత్ర సస్పెన్షన్ వేటు ఏది..?



పెందుర్తి తహశీల్దార్ వెంకట అప్పారావు

**పెందుర్తి, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** జీవీఎంసీ,జోన్8,పాపయ్య రాజుపాలెం,95వార్డు,పెందుర్తి సచివాలయం సంఖ్య 503, ప్లానింగ్ సెక్రటరీ కుమార్ క్లస్టర్లో 101 ప్రభుత్వ సర్వే నంబర్లో,ప్రభుత్వ పాఠశాల నానుకొని అనాధికారిక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి ఈ నిర్మాణాలకి పూర్తిస్థాయిలో టౌన్ ప్లానింగ్ రెవెన్యూ అధికారులు సహకరించాలని స్థానికులు మండిపడుతున్నారు సర్వేనెంబర్ 101 ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు ఇప్పటికే స్టిల్టు జి ప్లస్ త్రీ నిర్మాణం 101 సర్వే నెంబర్ మార్చి జరిపారు సింగల్ యూనిట్ పర్మిషన్తో డబల్ యూనిట్ నిర్మిస్తూ ఫ్లోర్ కి రెండు యూనిట్లు చెప్పిన 8 యూనిట్లు నిర్మాణం నిర్మించారు, దీని వెనుక భాగంలో ఉన్న ఇదే 101 సర్వేనెంబర్ గల ప్రభుత్వ భూములు మరల కొత్త నిర్మాణానికి సదరు కబ్జా రాయుళ్లు పూనుకొని తప్పుడు డాక్యుమెంట్లు చూపిస్తూ సర్వే నంబర్లు మార్చి ప్లాన్ పొంది రెవెన్యూ,ప్లానింగ్ అధికారులకు భారీ ఎత్తున ముడుపులు అందించి నిర్మాణాన్ని కొనసాగిస్తున్నారు పెందుర్తి తాసిల్దార్ వెంకట అప్పారావు జోనెట్ టౌన్ ప్లానింగ్ ఏసిపి రామలింగేశ్వర రావు ఈ నిర్మాణాలపై పూర్తి దర్యాప్తు జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.పెందుర్తి రెవెన్యూ పరిధిలోగల కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయిపోవడం బాధాకరమని ప్రజలు సామాజికవేత్తలు ప్రజాసంఘాలు గగ్గోలు పెడుతున్న పట్టించుకోని ఆర్డీవోనీ చూసి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కలెక్టర్ రెవిన్యూ పరిధిలో జరుగుతున్న అక్రమాలపై ఇప్పటివరకు ఎటువంటి ఆరా తీసిన దాఖలాలు లేవని ప్రజల ఆరోపిస్తున్నారు. పెందుర్తి రెవెన్యూ పై జిల్లా కలెక్టర్ ది సీత కన్నెనని ప్రజల భావిస్తున్నారు ప్రభుత్వ భూములు మాయమైపోతుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినటువంటి వ్యవహరిస్తున్నారు తప్ప కబ్జారాలపై చట్టపరమైన చర్యలు ల్యాండ్ గ్రావింగ్ కేసులు పెట్టడం లేదని సర్వే నంబర్లు మార్చి దర్జాగా అనుమతులు తెచ్చుకొని మరి నిర్మాణాలు చేపడుతున్నారు ఇటువంటి నిర్మాణాలు అరికట్టే దిశగా జీవీఎంసీ కమిషనర్ ప్రభుత్వ స్థలాలను కాపాడే దిశగా ఆర్డీవో కలెక్టర్ చర్యలు తీసుకోవాలని పాపయ్యరాజుపాలెం జరుగుతున్న 101 ప్రభుత్వ స్థలాన్ని స్వాధీన పరుచుకొని నిర్మాణాలపై పూర్తి చర్యలు తీసుకోవాలని సహకరించిన అధికారులపై సర్వేర్లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కలెక్టర్ డిమాండ్ చేస్తున్నారు.

# కేంద్రానికి ఇస్తున్న మద్దతు చంద్రబాబు ఉపసంహరించుకోవాలి

## మాజీ మంత్రి అమర్నాథ్ డిమాండ్



**విశాఖపట్నం ఆగస్టు 18, రీజనల్ బ్యూరో:** స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరిస్తే తన మద్దతు ఉపసంహరించుకుంటానని చంద్రబాబు మోడీకి చెప్పాలని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పై అను సరిస్తున్న వైఖరిని చంద్రబాబు ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. మోడీ నుంచి నిత్యం ప్యాకేజీలు అందుకుం టున్నందువలనే చంద్రబాబు మాట్లాడలేక పోతున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ కార్మికుల వద్దకు వచ్చి వారి పక్షాన మాట్లాడారని ఇప్పుడు వారి గురించి ఎందుకు పట్టించుకోవడం లేదని అమర్నాథ్ ప్రశ్నించారు. కూటమి నాయకులు స్టీల్ ప్లాంట్ కార్మికులను మోసం చేశారని ఆయన విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ కార్మికుల పక్షాన నిలబడిందని, తమ హయాంలో స్టీల్ ప్లాంట్ కార్మిక ఉద్యమాన్ని ఏనాడు నిరోధించలేదని అమర్నాథ్ గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే 1100 రోజులుగా కొనసాగుతున్న స్టీల్ కార్మికుల ఆందోళన శిబిరాన్ని తొలగించారని ఆయన తెలిపారు. 2024 ఎన్నికల ప్రచారంలో జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఒప్పుకోలేదు కాబట్టే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగలేదని చెప్పిన విషయాన్ని అమర్నాథ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ రంగ సంస్థ లను మూసేయడం చంద్రబాబుకు అలవాటేనని ఉమ్మడి రాష్ట్రంలో 64 కంపెనీలను మూసేసిన ఘనత ఆయనకు ఉందని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను విక్రయించడానికి మిట్టల్ ప్లాంట్ యాజమాన్యంతో చంద్రబాబు నాయుడు ఒప్పందం కుదుర్చుకున్నారా? అని అమర్నాథ్ ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల ఆందోళనలను తాము అర్థం చేసుకున్నామని వైసిపి ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పక్షాలను సమీకరించి ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు ప్రారంభిస్తామని అమర్నాథ్ వెల్లడించారు.

### మధురవాడలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఇద్దరు అక్కడక్కడే మృతి

**పీఎం పాలెం, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** మధురవాడ లో సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. మధురవాడ బస్టాప్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న యువతి, యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు..పీఎం పాలెం పోలీసులు తెలిపిన వివరాలు మేరకు వాసుపల్లి సతీష్(19), ఉషా(18) ను పరదేశి పాలెం నుండి రైల్వే స్టేషను వెళ్తున్నట్లు సమాచారం. అయితే చంద్రం పాలెం స్కూల్ సమీపంలో లారీని ఓవర్టేక్ చేస్తున్న సమయంలో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పీఎం పాలెం సీఐ బాలకృష్ణ తెలిపారు.

# హైకోర్టు జడ్జిల నియామకాలలో ఉత్తరాంధ్రకు పెద్దపేట

డాక్టర్ సుంకరి రమణమూర్తి



**విశాఖపట్నం, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన గేదెల తుహిన్ కుమార్‌కి ఉత్తరాంధ్ర విద్యార్థి సేన తరపున సత్కారం చేశారు. వ్యక్తిగత పర్యటనలో భాగంగా సోమవారం విశాఖకు వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులైన గేదెల తుహిన్ కుమార్‌ని ఉత్తరాంధ్ర విద్యార్థి సేన ఆధ్వర్యంలో సర్క్యూట్ హౌస్ లో కలిసి ఘనంగా అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ ఇటీవల హైకోర్టు న్యాయమూర్తుల నియామకాలలో ఉత్తరాంధ్ర జిల్లాలకు పెద్దపీట వేసి అత్యంత వెనుకబడిన వర్గాల నుంచి మరియు వెనుకబడిన ప్రాంతం నుంచి న్యాయవాద వృత్తిలో అత్యంత ప్రతిభ గలిగిన గేదెల తుహిన్ కుమార్‌ని ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమించడం ఆనందించదగ్గ విషయమని, గర్వించదగ్గ విషయమని తెలిపారు. ప్రతిభను గుర్తించి న్యాయమూర్తి నియామకానికి కారణమైన గౌరవ సుప్రీంకోర్టు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు రావాడ సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో భారీ వర్షాలకు జీవీఎంసీ చర్యలు: కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో నగరంలో భారీ వర్షాలు కురు స్తున్నందున జీవీఎంసీ అధికార యంత్రాంగం ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా నిరంతరం అత్యవసర చర్యలు చేపడుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ లతో పాటు కార్పొరేటర్లు, జీవీఎంసీ అధికార యంత్రాంగం నిరంతరం తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 28 చెట్లు నేలకూలగా రహదారులపై రాకపోకలకు ఆటంకం కలగకుండా వెనువెంటనే ఆయా చెట్లను తొలగించామని తెలిపారు. నగరంలోని రాపిడ్ యాక్షన్ రెస్పాన్స్ టీమ్లను వినియోగించి సమస్యలను వెనువెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే నగర మేయర్, కమిషనర్ ఇతర జోనల్ అధికారులు ప్రధాన గెడ్డలను పరిశీలించి వర్షపు నీటిపారుదల నిరంతరాయంగా కొనసాగేందుకు తక్షణ చర్యలు చేపట్టే విధానాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. ప్రజల ఫిర్యాదులు, అత్యవసర ఫోన్ కాల్స్ ఆధారంగా వెంటనే స్పందించి జీవీఎంసీ యంత్రాంగం సమస్యలను పరిష్కరించే దిశగా 24 గంటలు అందుబాటులో సిద్ధంగా ఉందన్నారు. కొండవాలు, లోతట్టు ప్రాంతాలలో ప్రజలకు రక్షణ కల్పించే దిశగా శిధిలావ్యవస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిలో నివసిస్తున్న వారిని జీవీఎంసీ సామాజిక భవనాలు, పాఠశాలలో ఆశ్రయం కల్పించేందుకు సిద్ధం చేసామన్నారు. రోడ్ల పైన, కాలువలలో వ్యర్థాలను తొలగించి వాటిని ఎప్పటికప్పుడు డంపింగ్ యార్డ్ కు తరలించడం జరుగుతుందన్నారు. కాలువలు, మ్యాన్ హోల్స్, అధికంగా నీరు పారే ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున హోర్డింగులు కూలిపోయే ప్రమాదం ఉన్నందున వాటిని తొలగించే ప్రక్రియ పట్టణ ప్రణాళిక విభాగం చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలను తొలగించేందుకు ఒక స్థానిక రిజిస్టర్ కాంట్రాక్టర్ ఏజెన్సీని నియమించి యంత్ర సామాగ్రి తో మురుగు నీటిని తొలగించే చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు. అవసరమగు ఇంధనం. , జెసిబిలు, ట్రక్కులు, ట్రిప్పర్లు, తదితర పనిముట్లు రక్షణ చర్యలకు సిద్ధంగా ఉంచమన్నారు. నీటి సరఫరా వ్యవస్థలో విద్యుత్ అంతరాయం కలిగిన సందర్భాల్లో తాగునీటి సరఫరా చేయడానికి ప్రత్యామ్నాయంగా నీటి ట్యాంకర్లను సిద్ధం చేశామన్నారు. వర్షాల వలన వ్యాపించే వ్యాధుల నివారణకు సరిపడిన క్లోరిన్ లిక్విడ్, ఆలం నిల్వ ఉంచడం జరిగిందని తెలిపారు.

## కొండ వాలు ప్రాంతాల్లో

# పర్యటించిన మేయర్



- సూర్య కథనంతో అధికారి యంత్రాంగం కదలిక
- కొండవాలు ప్రాంతాల ప్రజలతో మేయర్ ముఖాముఖి
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

నగరంలో విస్తృతంగా భారీ వర్షాలతో భయం భయం గా జీవిస్తున్న కొండ వాలు ప్రాంతాల ప్రజల సమస్య పై సూర్య దిన పత్రిక "కొండవాలు ప్రాంతాల్లో భయం భయం" వార్త కథనం ప్రచురిం చింది. దీనితో జీవీఎంసీ మేజర్ కథనానికి స్పందిస్తూ కొండ వాలు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసేందుకు సోమవారం కొండవాలు ప్రాంతాల్లో సోమవారం పర్యటించారు. 9,12, 13 వార్డులలోని సింహపురి కాలనీ, పెదగదిలి జంక్షన్, రామకృష్ణాపురం తదితర ప్రాంతాలలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి తో కలిసి మేయర్ పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను వలన నగరంలో భారీ వర్షాలు కురుస్తున్నందువలన నగరంలోని లోతట్టు, కొండవాలు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. 9 వ వార్డు సింహపురి కాలనీ అన్న క్యాంటీన్ సమీపంలో ఉన్న కొండమెట్లు జారిపోయిన ప్రాంతాన్ని, అదే ప్రాంతంలో మరొక చోట కొండచరియ జారిపోయి మూడు ఇళ్లకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నందున రక్షణగా చర్య దిశగా యుద్ధ ప్రాతిపదికన ఇసుక బస్తాలను మట్టి జారకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. అలాగే 13వ వార్డు రామకృష్ణాపురంలో ఒక ఇంటి గోడ కూలిన ప్రాంతాన్ని సందర్శించారు. ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టేందుకు జీవీఎంసీ యంత్రాంగం 24 గంటలు అందుబాటులో ఉంటుందని, విపత్తులు సంభవిస్తే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని నగర ప్రజలకు మేయర్ సూచించారు. జీవీఎంసీ అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ఏ ఏ ప్రాంతాలలో ప్రమాదాలు జరగవచ్చు ముందుగా గుర్తించి ఆయా ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే ఆ ప్రాంత ప్రజల్ని గుర్తించిన పునరావస కేంద్రాలకు తరలించాలని అధికారులకు సూచించారు. కొండవాలు ప్రాంతాలలో శాశ్వతంగా రక్షణ గోడలు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.




సూర్య

www.suryaa.com

ఎఫెక్ట్

(మొదటి పేజీ తరువాయి)

# ప్లాంట్ ప్రైవేటీకరణకు పక్కా స్కెచ్

దానిని దశలవారీగా అమలు చేస్తోంది. స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటేకరించబోమన్న అధికారులు, కేంద్ర పెద్దలు, కూటమి నాయకులు హామీలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే గడచిన కొద్ది రోజులుగా ప్లాంట్ యాజమాన్యం ప్రైవేటీకరణ దిశగా అడుగులు ముందుకు వేస్తూ తాజాగా ప్లాంట్ లోని పలు విభాగాల నిర్వహణ బాధ్యతను కాంట్రాక్టు అప్పగించాలని నిర్ణయం తీసుకుంది. ప్లాంట్ లో కొద్ది నెలల కిందట వరకు 14, 500 మంది కాంట్రాక్ట్ కార్మికులు ఉండేవారు. ఇప్పుడు ఆ సంఖ్య తొమ్మిది వేలకు పడిపోయింది. అలాగే పర్మనెంట్ వర్కర్స్ 16 వేల మంది ఉండేవారు. ఇప్పుడిది 10,100 కు తగ్గించారు. ప్లాంట్ లోని 30 పైగా విభాగాలను 50 ఏజెన్సీలకు ఇచ్చేందుకు స్టీల్ యాజమాన్యం సిద్ధపడింది. ఈ విధంగా కార్మికులను దశలవారీగా తగ్గించి ఉత్తరాదికి చెందిన వారిని ఆయా స్థానాల్లో నియమించాలని యాజమాన్యం కుట్ర పన్నుతున్నట్టు కార్మిక వర్గాల ఆరోపిస్తున్నాయి. ఇంకో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే 2021 జనవరి 27వ తేదీన కేంద్ర ఆర్థిక వ్యవహారాల సబ్ కమిటీ ఈ ప్లాంట్ ను విక్రయించాలని నిర్ణయం తీసుకుంది. ఆ నిర్ణయాన్ని ఇప్పటికీ కూడా కేంద్రం వెనక్కి తీసుకోపోవడం గమనార్హం. అంటే ప్లాంట్ ను విక్రయించాలన్న అభిప్రాయంతోనే కేంద్రం ఇటువంటి చర్యలు తీసుకుంటుందని అర్థమవుతోంది. ప్లాంట్ చేజారిపోతుందన్న బాధను కార్మికులు దిగమింగుకుంటూ, ఉత్పత్తిని లక్ష్యానికి మించి చేస్తున్నారు. రోజుకు 19 వేల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేస్తున్నారు. దేశంలోని మిగిలిన స్టీల్ ప్లాంట్ లతో పోలిస్తే, విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు లేకపోయినా ఇంత పెద్ద ఎత్తున ఉత్పత్తి సాధిస్తున్నారు. అయినప్పటికీ ఈ ప్లాంట్ ను ఎందుకు ప్రైవేట్ పరం చేయాలనుకుంటున్నారు? అనేకమంది బలిదానాలతో ఆవిర్భవించిన ఈ ప్లాంట్ తెలుగువారి సెంటిమెంట్ అని తెలిసిన, స్టీల్ ప్లాంట్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం పై వెనక్కి తగ్గేటట్టు కనిపించడం లేదు.

## ముఖం చాటేసిన 'కూటమి'

విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు కూటమి నేతలు బాధ్యత వహించాల్సి ఉంది. గత ఎన్నికల్లో స్టీల్ ప్లాంట్ కార్మికుల ఉద్యోగుల ఓట్లను దక్కించుకునేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, శ్రీభరత్, పల్లా శ్రీనివాసరావు కార్మికుల వద్దకు వచ్చి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా చూస్తామని, కార్మికులకు అండగా ఉంటామని హామీ ఇచ్చి వారు వేసిన ఓట్లతో గెలిచి, ఇప్పుడు ముఖం చాటేశారు. గాజువాకలో పల్లా శీను గెలుపునకు ప్లాంటు ఓటర్లు ప్రధాన కారణం చెప్పవచ్చు. కానీ గత కొద్ది రోజులుగా స్టీల్ ప్లాంట్ లో జరుగుతున్న వ్యవహారాలపై పల్లా శ్రీనివాసరావు ఎందుకు నోరు మెదపటం లేదు? అలాగే చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితులుగా ఉన్నారు. స్టీల్ ప్లాంట్ కార్మికుల్లో నెలకొన్న ఆందోళనను వీరు పట్టించుకోవడం లేదు. ప్లాంట్ భవిష్యత్తు మీద వీరికి ఏమాత్రం పట్టింపు లేదు. అదే కనుక ఉంటే వీరిద్దరూ మోదిని కలిసి స్టీల్ ప్లాంట్ యధావిధిగా కొనసాగేలా ఎందుకు ఒప్పించలేకపోతున్నారు? ప్లాంట్ లోని వివిధ విభాగాలను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్న ఈ తరుణంలో కూడా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాట్లాడకపోవడం విచారకరం. వీరి వైఖరిని చూస్తుంటే తెలుగువారి సెంటిమెంటును వీళ్లే తుంగలోకి తొక్కుతున్నారన్న భావన కనిపిస్తోంది. అంతేకాదు ఈ ప్లాంట్ ప్రైవేట్ పరం అయితే ఈ సోకాల్డ్ కూటమి నాయకులు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది. ఇదిలా ఉండగా స్టీల్ ప్లాంట్ యాజమాన్యం వైఖరిని ఖండిస్తూ సిఐటియు నాయకులు సోమవారం ప్లాంట్ పరిపాలన భవనం ఎదుట ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకుడు అయోధ్యరాం మాట్లాడుతూ ఇక్కడ జరుగుతున్న వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాస్తామని తెలియజేశారు.

# 30న కొత్త బార్లకు లాటరీ

హైబ్రిడ్ విధానంలో దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో నేరుగా సమర్పించాలని సూచించారు. 28వ తేదీన వీఎంఆర్‌డీఏ ఛిల్డ్రన్స్ థియేటర్‌లో లాటరీ విధానంలో డ్రా తీస్తున్నట్లు వెల్లడించారు. దరఖాస్తుతో పాటు నాన్ రిఫండబుల్‌గా రూ.5 లక్షలు, అప్లికేషన్ ఫీజు రూ.10 వేలు చెల్లించాలన్నారు. బార్ లైసెన్సు కోసం 50 వేలు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల వరకు జనాభా ఉంటే రూ.55 లక్షలు, రూ.5 లక్షలు దాటితే రూ.75 లక్షలు చెల్లించాలని చెప్పారు. ఈ లైసెన్సు ఫీజును ఒకేసారి కాకుండా ఆరు ఇన్‌స్టాల్మెంట్లలో చెల్లించే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించినట్లు తెలిపారు. అయితే ఒకరు బ్యాంక్ గ్యారెంటీ ఇవ్వాలన్నారు. ఒక్కో బార్‌కు కనీసం 4 దరఖాస్తులు రావాలని, లేని పక్షంలో ఆ బార్‌కు డ్రా తీసే అవకాశం లేదన్నారు. ఒకరు ఎన్ని బార్లకైనా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. సుప్రీంకోర్టు మర్గదర్శకాలకు అనుగునంగా స్కూళ్లు, దేవాలయాలకు దూరంగా బార్లను ఏర్పాటు చేసుకోవాలని తేల్చి చెప్పారు.

## 20న గీత కార్మికుల కోసం నోటిఫికేషన్

గీత కార్మికులకు మరో 10 బార్లును కే టాయించినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రసాద్ తెలిపారు. ఇందులో శెట్టిబలిజలకు 6, యాతలకు 4 కేటాయించినట్లు వెల్లడించారు. వీరికి ఈ నెల 20వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేస్తామన్నారు. ఈ నెల 28వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ, 30వ తేదీన డ్రా ప్రక్రియ ఉంటుందన్నారు. గీత కార్మికులకు బార్ లైసెన్స్ ఫీజులో 50 శాతం రాయితీ ఉంటుందన్నారు. కొత్త బార్ పాలసీ ప్రకారం బార్ నిర్వహణ సమయాన్ని పొడిగించినట్లు చెప్పారు. గతంలో ఇప్పటి వరకు ఉదయం 11 నుంచి రాత్రి 11 వరకు ఉండగా.. కొత్త బార్లకు మాత్రం ఉదయం 10 నుంచి రాత్రి 12 వరకు వ్యాపారాన్ని చేసుకోవచ్చన్నారు. ఈ బార్లలో రూ.99 క్వార్టర్ మద్యం ఉండదన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ సూపరింటెండెంట్ టి.రాజశేఖర్, పెందుర్తి సీఐ సరోజిని దేవి తదితరులు పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న

# వర్షపు నీరు మళ్లించేందుకు ప్రణాళిక సిద్ధం

వర్షాలు కురుస్తున్నాయి.. అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

లోతట్టు ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

కాలువలకు అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని అధికారులను సూచించిన ఎమ్మెల్యే



**పార్వతీపురం,ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** పార్వతీపురం పట్టణంలో లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉంటున్న వర్షపు నీటిని వరహాలగెడ్డకు మళ్లించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పట్టణంలో గల సౌందర్య థియేటర్ వెనుక శత్రుచర్ల రియల్ ఎస్టేట్ కాలనీలు ముంపునకు గురయ్యాయి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సోమవారం పరిశీలించారు. వర్షపు నీరు నిల్వకు గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో గల కాలువలకు అడ్డంగా విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అడ్డంగా ఉండడాన్ని గమనించారు. వెంటనే ఈ విద్యుత్ స్తంభాలను తొలగించి వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. అలాగే ఈ ప్రాంతంలో తక్షణమే కాలువల్లోని పూడికలు తీయించాలని మున్సిపల్ కమిషనర్‌ను సూచించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గత రెండు రోజులుగా తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో కూడా భారీ వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. ఈరోజు, రేపు కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచించిందని, దీనికి ముందస్తుగా జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. సోమవారం పాఠశాలలకు కూడా ప్రభుత్వం సెలవులు ప్రకటించిందని అన్నారు. అలాగే పార్వతీపురం పట్టణంలో పాత కాలువలకు, కొత్త కాలువలకు కనెక్టింగ్ లేకపోవడం వల్ల నీరు నిల్వ ఉంటుందని



అన్నారు. ప్రధాన రహదారిలో వున్న కాలువలపై కట్టడాలు జరిగాయని, వీటిని తొలగించి నిల్వ ఉంటున్న వర్షపు నీటిని వరహాలగెడ్డకు పోయే విధంగా చర్యలు చేపట్టాలని కమిషనర్ ను సూచించారు. పట్టణంలో ఎన్ని లోతట్టు ప్రాంతాలు ఉన్నాయో గుర్తించి వర్షపు నీరు నిలవకుండా ప్రధాన రహదారిలో గల వరహాల గడ్డకు నీటిని మళ్లించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఇకమీదట పార్వతీపురంలో ఏ ప్రాంతంలో కూడా వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంఎల్ఏతో పాటు కౌన్సిలర్స్, మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.




## పి.ఆమిటి రోడ్డు నిర్మాణానికి

# శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 18 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, పి.ఆమిటి బీటీ రహదారి పునర్నిర్మాణానికి ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సోమవారం శంకుస్థాపన చేశారు. గుమ్మలక్ష్మీపురం-పార్వతీపురం ప్రధాన రహదారి నుండి పి.ఆమిటి గ్రామం వరకు 1.20 కోట్ల రూపాయలతో 2.5 కిలోమీటర్లు వరకు బీటీ రోడ్డు పునర్నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రహదారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కురుపాం ఏఎంసీ చైర్మన్ కడ్రక కళావతి, ట్రైకర్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ పువ్వల లావణ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీ శంకర్రావు, ఎస్టి మోర్చా బిజెపి జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, బిజెపి మండల కన్వీనర్ కడ్రక అప్పలస్వామి, జియ్యమ్మవలస మండల కన్వీనర్ జోగి భుజంగరావు, నాయకులు రామరావు, శాంతకుమార్, చిన్న, రాజేష్, హైమావతి, దొరబాబు, దివాకర్, భాస్కర్ రావు, వల్లభ రావు, స్థానిక సర్పంచ్ దమయంతి, ఎంపీడీవో త్రివిక్రమరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## టిడిపి కార్యాలయాన్ని పునఃప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర

**పార్వతీపురం, ఆగష్టు 18, మేజర్ న్యూస్ :** పార్వతీపురం వైకేయం కాలనీలో సుందరంగా తీర్చిదిద్దిన టిడిపి కార్యాలయాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పున ప్రారంభించారు. గతంలో నిర్మించిన కార్యాలయానికి నూతనంగా ద్వార బంధాలు, తలుపులు అమర్చి అందంగా తయారు చేశారు. ఈ కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే విజయ్ చంద్ర దంపతులు ప్రత్యేక పూజలు చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు తెలుగువీర మహిళలు పాల్గొన్నారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ఎమ్మెల్యే సతీమణి తాంబూలాలు ఇచ్చి సత్కరించారు. అలాగే టిడిపి నాయకులు కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# దేసూరిగెడ్డ సమస్య పరిష్కారంకై జిల్లా కలెక్టర్‌కు వినతి

- సర్పంచ్ బొంతాడ మహేష్ ఆధ్వర్యంలో వినతి అందజేత - దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టి సమస్యను పరిష్కరించాలి

- ప్రతి ఏటా రైతులకు తప్పని ఇబ్బందులు - సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను కోరిన రైతులు



**గరుగుబిల్లి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రావు పల్లి గ్రామంలోని దేసూరి గెడ్డ సమస్యను పరిష్కరించాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలు వురు జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ కు వినతి పత్రమును అందజేశారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ సర్పంచ్ మహేష్ ఆధ్వర్యంలో పళ్లెం భార్గవ్ రామ్, చింతల మోహనకృష్ణ, బొబ్బిలి సుదర్శనరావు, పళ్లెం తేజేశ్వరరావు, మరిశర్ల త్రినాథస్వామి, తదితరులు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రమును అందజేశారు. గత కొన్ని సంవత్సరాలు నుండి దేసూరి గెడ్డ అభివృద్ధి పనులు చేపట్టకపోవడం తో ఇరువైపులా తుప్పలు,డొంకలు ఎక్కువగా ఉన్న కారణంగా నీరు ప్రవహించేందుకు ఇబ్బందులు ఎదురవుతూ ఉండడంతో పంట పొలాల్లో నీరు నిల్వ ఉంటుందని తెలియజేశారు. దేసూరి గెడ్డకు ఇరువైపులా ఉన్న తుప్పలు, డొంకలు ఎక్కువగా ఉండడంతో భారీ వర్షాలు కురిసిన సమయంలో నీటి ఉధృతికి దాదాపు నాలుగు వందల ఎకరాల మేర ఇటీవల ఉభాలు చేపట్టిన వరి నాట్లు ముంపునకు గురవ్వడంతో ఎందుకు పనికి రాకుండా కుళ్ళి పోతాయని కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లారు. ఈమేరకు దేసూరిగెడ్డ అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అందజేసిన వినతి పత్రంలో కోరారు. పైనుంచి వచ్చే నీటి ప్రవాహం పూర్తిస్థాయిలో ప్రవహిం చేందుకు దేసూరి గెడ్డలో తుప్పలు,డొంకలు కారణంగా నీటి ప్రవాహంకు అడ్డంకిగా ఉన్న కారణంగా పంట పొలాల్లో నీరు నిల్వ ఉంటుందని తెలియజేశా రు. దీంతో ఎకరాకు 30 బస్తాలు ధాన్యం మేర పండవలసి ఉన్నప్పటికీ పది నుంచి 15 బస్తాలు మేర ధాన్యం దిగుబడి రావడం జరుగు తుందని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందజేసిన వినతి పత్రంలో పేర్కొ న్నారు. రావుపల్లి గ్రామంలోని దేసూరిగెడ్డ సమస్యను పరిష్కరిం చేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.



## మరణించిన కుటుంబాలను పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం పుష్ప శ్రీవాణి

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 18 (మేజర్ న్యూస్) :** కురుపాం నియోజకవర్గంలో పలు గ్రామాలలో ఇటీవల మరణించిన కుటుంబాలను మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి సోమవారం పరామర్శించారు. కురుపాం మండలం, ఎగువ కొత్త గూడలో ఈ మద్యన మరణించిన కుటుంబాన్ని పరామర్శ చేసి దైర్యం చెప్పారు. అలాగే మండల కన్వీనర్, ఈమె వెంట ఎంపీపీ శెట్టి పద్మావతి, జెడ్పీటీసీ సుజాత,ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## కాలుష్యం బోర్డు సభ్యుడు సందీప్ ప్రమాణ స్వీకారం



**పిఎం పాలెం ఆగస్టు 18 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాలుష్యం బోర్డు సభ్యులు గా భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ సందీప్ పంచకర్ల సోమవారం విజయవాడ పొల్యూషన్ కార్యాలయం లో పొల్యూషన్ బోర్డు చెర్మన్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ నాగబాబు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 7వ వార్డ్ నుంచి వార్డ్ అధ్యక్షులు నాగోతి నరసింహ నాయుడు ఆధ్వర్యంలో వార్డ్ కార్యకర్తలు పాల్గని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ కాలుష్య నివారణ కు తనవంతు కృషి చేస్తాను అని తెలిపారు. అలాగే తన పై ఉన్న నమ్మకం తో ఈ పదవీ బాధ్యత ఇచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు భీమిలి నియోజకవర్గం జనసైనికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పిళ్ళా శ్రీను, పోతిన తిరుమల రావు, శంకబత్తుల సతీష్, మజ్జి విజయపాత్రుడు, పట్నాల త్రినాథ్, వి.చిన్న, ఆశనాల అప్పన్న, పోతిన సాయి, స్వాతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జనసేన మహిళా నాయకురాలు మానవత్వం

### రెండు రోజులుగా వర్షంలో తడిసి ముద్దయిన అభాగ్యురాలకు సపరియలు వైద్యులకు పిలిపించి చికిత్స అందించిన వైనం



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** రెండు రోజులుగా నడిరోడ్డుపై వర్షంలో తడుస్తూ అనారోగ్యానికి గురైన ఓ అభాగ్యురాలకు 38వ వార్డు జనసేన పార్టీ మహిళా నాయకురాలు శ్రావణి సపరియాలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. వన్ టౌన్ టౌన్ హాల్ రోడ్ లో ఎక్కడి నుంచి వచ్చిందో తెలియదు గానీ ఒక వృద్ధ మహిళ గత రెండు రోజులుగా రహదారి పక్కనే వానకు తడుస్తూ ఉంది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు స్థానిక 38వ వార్డు మహిళా నాయకురాలు శ్రావణి కి సమాచారం అందించారు. దీంతో ఆమె అక్కడికి చేరుకొని సదరు వృద్ధురాలు పరిస్థితి చూసి కరిగిపోయాయి. ఆమెను వెంటనే శ్రావణి వర్షం లేని ప్రదేశంలో తీసుకువెళ్లారు. గత రెండు రోజులుగా వర్షంలో తడుస్తూ ఉన్న నేపథ్యంలో ఆమె చలికి గజగజ వణుకుతుండడంతో వెంటనే ఆమెకు బట్టలు మార్పించారు. దుప్పటి తెప్పించి ఆమెకు కప్పారు. వేడి కాఫీని టిఫిన్ అందజేశారు. అలాగే కాలికి దెబ్బ తగిలి ఇబ్బంది పడుతున్న నేపథ్యం వైద్య సిబ్బందిని పిలిపించి చికిత్స అందించారు. ఆమె ఎక్కడి నుంచి వచ్చింది అనే విషయాన్ని శ్రావణి ఆరా తీశారు. అయితే సదరు వృద్ధురాలు పొంతనలేని సమాధానం చెబుతుండడంతో ఆమె మతిస్థిమితం లేదని గుర్తించారు. స్థానిక సచివాలయ సిబ్బందికి, అలాగే వన్ టౌన్ పోలీసులకు సమాచారాన్ని అందజేశారు. ప్రస్తుతంఅక్కడ ఆమె ఉండడానికి తాత్కాలికంగా భోజనం వసతి ఏర్పాటు చేశారు. వివిధ స్వచ్ఛంద సంస్థలతో ఆమె మాట్లాడారు. మరోవైపు వృద్ధురాలకు ఏదైనా సంస్థకు తరలించే విధంగా ఏర్పాట్లు శ్రావణి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రావణి మీడియాతో మాట్లాడుతూ గత రెండు రోజులుగా వృద్ధురాలు వర్షానికి తడుస్తూ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తనకు ఎంతగానో కలిచివేసిందన్నారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, అలాగే దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఇరువురు సేవా కార్యక్రమాల్లో ముందుంటారన్నారు. వారి స్ఫూర్తితోనే మానవత దృక్పథంతో వృద్ధురాలికి సేవ చేయడానికి తాను ముందుకు రావడం జరిగిందని శ్రావణి తెలిపారు.

# ఈఓఐని తక్షణమే రద్దు చేయాలి

## స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు డిమాండ్



**గాజువాక, ఆగస్టు 18 మేజర్ న్యూస్:** విశాఖ స్టీల్ ప్లాంట్ లో స్టీల్ యాజమాన్యం ప్రకటించిన ఈఓఐని తక్షణమే రద్దు చేయాలని స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ ప్రధాన పరిపాలన భవనం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అనుమతితోనే స్థానిక స్టీల్ యాజమాన్యం స్టీల్ ప్లాంట్ లోని 32 విభాగాలలో 44 ఈఓఐ లను ప్రకటించిందని అన్నారు. ఇది పూర్తిగా విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరించడమే అని ఆయన వివరించారు. కూటమి ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పిన ప్యాకేజీలో భాగంగా ఇప్పటికే కాంట్రాక్ట్ కార్మికులను తొలగించారని,పర్మినెంట్ కార్మికులను వి ఆర్ ఎస్ పేరుతో ఇంటికి పంపించారని ఆయన వివరించారు. ఇప్పటికే పర్మినెంట్ కార్మికులకు సంవత్సర కాలంగా పూర్తి జీతాలు చెల్లించకుండా కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేసి ఈ ఈఓఐ ద్వారా మానసిక క్షోభకు గురిచేసి వారి ఆత్మస్థైర్యాన్ని మరింత క్షీణించే విధంగా స్టీల్ యాజమాన్యం చర్యలు చేపట్టడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. కనుక ఈ సమయంలో కార్మిక వర్గం మరింత ఐక్యంగా ఈ ఈఓఐ లను తక్షణం ఉపసంహరించుకునే విధంగా ఐక్య పోరాటాలను మరింత ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ భూములను ఎన్ఎండిసి సంస్థకు ఇచ్చినప్పటికీ వారి వద్ద నుండి కాక కుదురుముక్ ఐరన్ ఓర్ నుండి పిలెట్స్ ఎందుకు కొంటున్నారని ఆయన ప్రశ్నించారు. పూర్తిస్థాయి ఉత్పత్తికి అవసరమైన రా మెటీరియల్ అందుబాటులో లేదని బ్లాస్ట్ ఫర్నేస్-3 ప్రారంభానికి ముందే యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్ళమని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ, యాజమాన్యాల అనాలోచిత నిర్ణయాలతో పూర్తిస్థాయి ఉత్పత్తికి ఆటంకాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. దీనికి ప్రధాన కారణం సరియైన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకునే వారు ఇక్కడ లేకపోవడమే అని ఆయన అన్నారు. ఈ సమస్య రాష్ట్ర ముఖ్యమంత్రి గారి దృష్టిలో ఉన్నప్పటికీ వారు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనుక రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేసి ఈ పరిశ్రమను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి రమణ మూర్తి మాట్లాడుతూ స్థానిక స్టీల్ యాజమాన్యం కార్మికులలో గందరగోళాన్ని, భయాందోళనలను సృష్టిస్తూ కార్మికులపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్లాంట్లో అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఉన్నప్పటికీ కార్మిక వర్గం అత్యంత నైపుణ్యంతో నేడు ఉత్పత్తి చేస్తున్నదని ఆయన వివరించారు. కార్మికుల ప్రాణాలు గానీ, యంత్రాల భద్రతపై ఎటువంటి చర్యలు చేపట్టకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశాలపై స్థానిక పార్లమెంటు సభ్యులు, స్థానిక ఎమ్మెల్యే దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టే విధంగా యాజమాన్యంపై ఒత్తిడి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, ఏఐటీయూసీ అధ్యక్షులు కెఎస్ ఎన్ రావు, ఐ ఎన్ టి యు సి నాయకులు నీరుకొండ రామచంద్రరావు మాట్లాడుతూ కూటమి ప్రజా ప్రతినిధులు ఎన్నికల ముందు ఇచ్చిన తమ వాగ్దానాలను నిలబెట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. యాజమాన్య చర్యలకు వ్యతిరేకంగా నేటి సాయంత్రం స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో నిర్ణయించి తగిన కార్యాచరణను ప్రకటిస్తామని వారు అన్నారు. ఈ కార్యాచరణలో పెద్ద ఎత్తున స్టీల్ కార్మిక వర్గంతో పాటు రాష్ట్ర ప్రజానీకాన్ని కదిలించే విధంగా తమ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని వారు అన్నారు. కనుక పెద్ద ఎత్తున స్టీల్ కార్మిక వర్గం ఈ పోరాటాలకు మద్దతు ఇవ్వాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు పి శ్రీనివాసరాజు, కె గంగాధర్, పుల్లారావు, వి ప్రసాద్, మోహన్ బాబు, ఎం శ్రీనివాసరావు, బి ఎన్ రాజు, కారు రమణ, బంటు రాము, కోరాడ వెంకటరమణ, అట్ట అప్పారావు, పల్ల పెంటరావు, యు వెంకటేశ్వర్లు, బి అప్పారావు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## కొండవాలు ప్రాంతాలను సందర్శించిన గణబాబు



**గోపాలపట్నం ఆగస్టు 18 మేజర్ న్యూస్:** రెండు రోజులుగా కొండపూతగా పడుతున్న భారీ వర్షాలకు కొండవాలు ప్రాంతంలో నివాసం ఉంటున్న వారిని సందర్శించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అప్రాంతంలో సందర్శించి అధికారులకు దిశా నిర్దేశాల్ని తెలియజేసిన ఘనబాబు ప్రజలు భయపడవ సంవత్సరం లేదని ప్రభుత్వం ప్రజలకు అన్ని రకాలుగా అండగా ఉంటుందని ప్రజలకు భరోసా ఇచ్చారు 90,91,57, 56వ వార్డులో 91వ వార్డు లక్ష్మి నగర్,ఈ-బ్లాక్ 90వ వార్డు ఎఫ్-బ్లాక్,కురుస్తున్న వర్షాలకు నిర్మించిన రిటైనింగ్ వాల్లను,కొండవాలు ప్రాంతాలను పర్యటించారు 57వ వార్డు శ్యామ్ నగర్ కాలనీ, 56వ వార్డు చాకలి గడ్డలో కాలువ పారుతున్న నీరు పొంగి రోడ్లు మీద వీధుల్లోకి వచ్చిన విషయం చేసుకొని సంబంధిత జీవీఎంసీ అధికారులతో సందర్శించి పరిశీలించిన ప్రభుత్వ విప్ గణబాబు ఈ కార్యక్రమంలో పర్యటనలో జోనల్ కమిషనర్ -5 రాము,ఈ.ఈ ప్రసన్న, 90 వ వార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, 56వార్డ్ కార్పొరేటర్ శరగడం రాజశేఖర్, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు

## వేములవలస పిఏసిఎస్ చైర్మన్ రౌతునాగరాజుకు ఘన సన్మానం



**ఆనందపురం, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** ఆనందపురం మండలం వేములవలస ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గా నూతనంగా నియమింపబడిన రౌతు నాగరాజును స్థానిక కూటమి నాయకులు కొండ్రోతు రామారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆనందపురం పిఏసిఎస్ డైరెక్టర్ చైర్మన్ మీసాల రామ్ నాయుడు కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, ఉప్పాడ కృష్ణ మీసాల నాయుడు, కనకరాజు, కృష్ణ, గంద్రేటి వంశీ, దుర్గ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాద స్థాయికి చేరుకున్న రైవాడ నీటిమట్టం

**- ఏ క్షణంలోనైనా నీరు విడుదల చేసే అవకాశం**

**- వర్షాలకు నీట మునిగిన వరి పొలాలు**





**దేవరాపల్లి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న వర్షాల కారణంగా రైవాడ జలాశయం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. జలాశయం అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు కాగా సోమవారం సాయంత్రానికి 112.90 మీటర్ల వద్ద నమోదయింది. ప్రస్తుతం జలాశయంలోకి వరద నీరు(ఇన్ఫ్లో) సుమారు 4000 క్యూసెక్కులు వచ్చి చేరుతుంది. జలాశయం నీటిమట్టం 113.50కి నీటిమట్టం చెరగానే స్పిల్ వే గేట్స్ తెరచి శారదా నదిలోకి వరద నీరు విడిచిపెట్టడం జరుగుతుందని నది పరివాహక ప్రాంత ప్రజలు అంతా అప్రమత్తంగా వుండగలరని జలాశయం డిఈ ఆర్. సత్యం నాయుడు కోరారు.

### వంద ఎకరాలలో నీట మునిగిన పంట పొలాలు

మండల వ్యాప్తంగా ఆదివారం నుంచి కురిసిన వర్షాలకు జనజీవనం స్తంభించిపోయింది. దీంతో భారీ వర్షపాతం నమోదయింది. యువర్ సెల్ కారణంగా పలుచోట్ల లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దేవరాపల్లి, కాశీపురం, నాగయ్యపేట, పెదనందిపల్లి, చిననందిపల్లి తదితర గ్రామాలలో వరి పంట నీటమునిగింది. వేమలమండ సమీపంలోని పిరగాడి కాలువ పొంగి ప్రవహించడంతో సుమారు 100 ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. మంగళవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణం హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు నది పరివాహక ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## చోద్యం పిఏసిఎస్ చైర్మన్

## సాంబమూర్తి ప్రమాణ స్వీకారం



**గొలుగొండ, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** గొలుగొండ మండలం చోద్యం పిఏసిఎస్ చైర్మన్ గా కొత్త మల్లంపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చిటికెల సాంబమూర్తి, డైరెక్టర్లుగా జి కొత్తురు గ్రామంకు చెందిన కొరుప్రోలు నూకరాజు, సీహెచ్.నాగాపురం గ్రామంకు చెందిన జనసేన పార్టీ నాయకులు రేగుపల్లి శివ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా బ్యాంకు సిబ్బందివారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ బ్యాంకు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అలాగే రైతులకు అన్ని విధాలా అండగా ఉంటామని చెప్పారు. ఈ సందర్భంగా టీడీపీ మండల అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, గాదంపాలం నిటిసంఘం చైర్మన్ గొర్లు సత్యనారాయణ, తదితరులు నూతన పాలకవర్గ సభ్యులను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## శారదా నది నీటి తీవ్రతను పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్



**అచ్చుతాపురం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గంలో యలమంచిలితో పాటూ రాంబిల్లి మండలంలో గోకివాడ వద్ద కొండవారు ప్రాంతాలను, శారదానది నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ రెండు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వలన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు,కూటమి శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశించారు. లోతట్టు, కొండవాలు, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సమస్య ఎదుర్కొన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు.రాంబిల్లి మండలంలో గోకివాడ వద్ద కొండవారు ప్రాంతాలని,నది ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై యూరియా బస్తాల పంపిణీ



**పాయకరావుపేట, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీ రాంపురం పిఏసిఎస్ పరిధిలోని రైతులకు సోమవారం సబ్సిడీ పై యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు,పిఏసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీను, సర్పంచ్ గారా కృష్ణ ప్రసాద్,మల్లి కుమార్, బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నేలకొరిగిన భారీ వృక్షాలు





అల్లూరి జిల్లా కొయ్యూరు ఆగస్టు 18 మేజర్ న్యూస్: అల్పపీడనం ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని నిమ్మలపాలెం రేవళ్ల గ్రామాల మధ్య భారీ వృక్షాలు నేలకొరిగాయి. ఈ కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న మంప ఎస్సై శంకర్ రావు ఘటనా స్థలానికి చేరుకుని జెసిబి సహాయంతో చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా కొయ్యూరు మంప ఎస్సైలు మాట్లాడుతూ వర్షాల కారణంగా వాగులు పొంగి ప్రవహిస్తున్నాయని దయచేసి ఎవరు అటుగా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా చెట్లు పడిపోయిన 9440904241 ఫోన్ నెంబర్కు సమాచారం తెలియజేయమని కోరారు.

## ప్రజలందరూ పరిశుభ్రత పాటించండి



**దేవరాపల్లి, ఆగస్టు 19, మేజర్‌న్యూస్:** తుఫాన్ కారణంగా కురుస్తున్న వర్షాలకు ఇంటి పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తామరబ్బ పంచాయతీ టిడిపి బూత్ కన్వీనర్ శెట్టి అప్పలకొండ అన్నారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు కారణంగా గ్రామ వీధుల్లో, నీటి గుంతల్లో, కొబ్బరి బొండాల్లో, పాత టైర్లలో నీళ్లు లేకుండా చూడాలని ప్రజలను కోరారు. నీరు వేడి చేసుకుని తాగాలని అలా చేయడం వల్ల మలేరియా, టైఫాయిడ్, వైరల్ వ్యాధులు రాకుండా ముందుగా జాగ్రత్త పడొచ్చు అని సూచించారు. అదే విధంగా తడిసి ఉన్న విద్యుత్ స్తంభాలను తాకరాదని, గెడ్డ వాగుల వైపు వెళ్లకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలందరూ సురక్షితంగా, సంతోషంగా ఉండాలని కోరారు.

# పారిశుధ్య పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్ట్ 18, మేజర్‌న్యూస్:** జిల్లాలో వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని పారిశుద్ధ్యపు పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు కలెక్టర్ విజయకృష్ణ న్ . సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మున్సిపల్ కమిషనర్లు , ఎంపిడిఒలతో కలెక్టర్ విజయ కృష్ణన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్, ఉపాధి హామీ, తాగునీటి సమస్యలు, జల్ జీవన్ మిషన్‌లో కొనసాగుతున్న పనులు,మేజిక్ డ్రెయిన్లు, క్యాటిల్ షెడ్లు, షేడ్ నెట్లు, సోక్ పిట్స్, గొలుసు కట్టు చెరువులు తదితర అంశాలపై సమీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో పారిశుధ్య డ్రైవ్ ను నిర్వహించాలన్నారు. కాలువల్లో పూడిక తీత, దోమల లార్వా నివారణ పిచికారీ (ఏఎల్ఓ) కార్యకలాపాలు, తుప్పల తొలగింపుతో సహా బావులు, కుళాయిలు, బోరుల వద్ద మురుగు నీరు నిల్వ ఉండకుండా వివిధ పనులు చేపట్టాలన్నారు. గొలుసు కట్టు చెరువులను కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గొలుసు కట్టు చెరువులు దెబ్బతింటే నీరు వృధా అవుతుందని, వీటి నిర్మాణాలు పటిష్టంగా, సక్రమంగా ఉండేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ సజావుగా జరగాలని అన్నారు. గ్రామాలలో ఆస్తి పన్నుల వసూలు పై దృష్టి పెట్టాలని అన్నారు.

ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి శచీదేవి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్ , డెప్యూటీ సి.ఈ.వో రాజ్ కుమార్ , జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ అధికారి మంజులావాణి, డ్వామా పిడి పూర్ణిమాదేవి, ఎస్ డబ్ల్యూ పిసి ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, హార్టికల్చర్ అధికారి ఎంఏ రహీం తదితర అధికారులు పాల్గొన్నారు.

# "ఆదివాసీలకు దరిచేరని ఉచిత బస్సు"

**- ఆర్టీసీ నిర్లక్ష్యానికి ఊడిన ఉచిత బస్సు సౌకర్యం**
**- గిరిజనుల గోడు పట్టించుకొనే వారు కరువు**



**కొత్తూరు, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీల అమలు లో భాగంగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం ఆదివాసీ గిరిజనులకు ఎండ మావిగా మిగిలింది.కొత్తూరు మండలం గొట్టిపల్లి, అడ్డంగి, ఇరపాడు ఇరపాడు గూడ ఆదివాసీ పంచాయితీ లలో సుమారు ఇరవై ఆదివాసీ శివారు గ్రామాలున్నాయి. అదేవిధంగా సీతంపేట మండలం పరిధి లో గల మర్రిపాడు, పూతికవలస, కీసరిజోడు గిరిజన పంచాయితీల్లో సుమారు ఇరవై వరకు శివారు గ్రామాలు ఉన్నాయి. ఈ మూడు పంచాయితీలు సీతంపేట మండలంలో ఉన్న నిత్యం కొత్తూరు మండల కేంద్రానికి రాకపోకలు సాగిస్తున్నారు. గతం లో ఈ పంచాయతీ లకు పాలకొండ ఆర్టీసీ డిపో నుండి బస్ సర్వీసులు నడిపారు.పూతికవలస హద్దు బంగి కి రెండుబస్ సర్వీస్ లు నడిపారు.గత ప్రభుత్వం హయాంలో ఈ రెండు సర్వీసులు అర్ధంతరం గా రద్దు చేశారు. అదేవిధంగా గొట్టిపల్లి పాలకొండ కు ఒక బస్ సర్వీస్ తిరిగింది. దీనిని కూడ రద్దు చేయడం తో ఆరు పంచాయితీ ల ఆదివాసీ గిరిజనులకు ఆర్టీసీ బస్ సౌకర్యం పోయింది. పూతికవలస హద్దు బంగి, గొట్టిపల్లి పాలకొండ బస్ సర్వీసులు పునరుద్దరించాలని గత కొంత కాలం నుండి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకొనే వారు లేరు. వీరు గత నాలుగు సంవత్సరాలనుండి ఆటోలు పై ఆధార పడి రాకపోకలు సాగిస్తున్నారు.గిరిజన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఉన్న ఆయన పట్టించు కోవడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి.నిత్యం తమ అవసరాలు కోసం కొత్తూరుకు ఆటోపై వస్తున్నారు. ప్రభుత్వం మహిళలు కోసం ఉచిత బస్సు సౌకర్యం పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. మా గ్రామాలకు ఆర్టీసీ బస్సులే రాకపోతే మాకు ఉచిత బస్సు సౌకర్యం ఎలా వర్తిస్తుందని గిరిజనులు వాపోతున్నారు. సుమారు 15 కిలోమీటర్లు దూరనికి ఆటో యజమానులు 40 రూపాయలు వసూలు చేస్తున్నారని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ఆర్టీసీ బస్సులు నడిపి ఉచిత బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. వేలల్లో జీతాలు తీసుకొంటున్న మహిళా ఉద్యోగులు తమ విధులు నిర్వహణ కోసం రాకపోకలు సాగిస్తున్న మహిళలు మాత్రం ఉచిత బస్సు సౌకర్యం వినియోగించు కొంటున్నారుగాని , అర్హులై పేద ఆదివాసీ గిరిజనులకు మాత్రం ఉచిత బస్సు సౌకర్యం మాత్రం ఎండమావిగా మిగిలిపోయింది.

# మరణించిన కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించిన జనసేన పార్టీ నాయకులు

**సారవకోట, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** సారవకోట గ్రామం రెల్లి వీధి సాగి పల్లి అప్పయ్య మృతి చెందారు ఈయన మృతి పట్ల వెల్లివేదిక చెందిన జనసేన పార్టీ కార్యకర్తలు అడపా ఈశ్వరరావు మృతుని ఆర్థిక పరిస్థితులు వివ రించి చెప్పగా సారవకోటకు చెందిన జనసేన నాయకులు బచ్చల పృద్వి జలుమూరు మండలం కు చెందిన జనసేన నాయకులు తంగి కృష్ణ అన్న సోమవారం వెల్లి వీధికి వచ్చి ఒక బస్తా బియ్యం వాటర్ ప్యాకెట్లు బస్తాలు మరియు భోజనం చేసే విస్తీరాకులు ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు టిడిపి నాయకులు గొర్రె శ్రీను లోపింటి రాము పాల్గొన్నారు.

## "సారథ్యం" యాత్రను జయప్రదం చేయండి..

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు**



**నరసన్నపేట, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ శ్రీకాకుళం పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతు పాపారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉర్లాంలో ఆయన మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సారథ్యం పేరుతో రాష్ట్రమంతా సుడిగాలి పర్యటన నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా 20వ తేదీ బుధవారం శ్రీకాకుళంలో పర్యటిస్తారని, సెవెన్ రోడ్ జంక్షన్ నుండి అరసవల్లి వరకు బిజెపి కార్యకర్తలతో భారీ ర్యాలీలో పాల్గొంటారని, అనంతరము సన్రైజ్ హోటల్ లో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి కార్యకర్తల్లో నాయకుల్లో ఉత్తేజాన్ని నింపుతారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దేశ అభివృద్ధికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొనాలని చింతు పాపారావు పిలుపునిచ్చారు.

## పీఎం, సీఎం చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**మెలియాపుట్టి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి పీహెచ్సీ ఆవరణలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చిత్ర పటాలకు ఆశవర్కర్లు సోమవారం క్షీరాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ......ఆశా వర్కర్ల వయోపరిమితి 62 సంవత్సరాలు,180 రోజులు మెటర్నటీ లీవ్ ,1,50,000 గ్రాడ్యుటీ ప్రభుత్వం చెల్లించేందుకు అంగీకరించినందుకు కృతజ్ఞతగా క్షీరాభిషేకం చేసినట్లు ఆశావర్కర్లు తెలిపారు. ఈ కార్యక్రమములో స్వర్ణలత, పద్మ ,సుజాత ,హేమలత, ప్రభ ,చామంతి ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గుడ్ టచ్- బ్యాడ్ టచ్‌పై అవగాహన కార్యక్రమం..




**నరసన్నపేట, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం సభ్యులు నారాయణరావు విజయలక్ష్మి ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. శక్తియాప్ పనితీరు టోల్ ఫ్రీ నెంబర్లు పని చేయు విధానాన్ని వివరించారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మహిళా రక్షణే ప్రధాన ధ్యేయంగా శక్తి యాప్ పనిచేస్తుందని టీం సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా మహిళా, బాలికల భద్రత,సైబర్ క్రైమ్, జువైనల్ జస్టిస్ చట్టము, పోక్సో యాక్ట్ పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్, రోడ్డు భద్రతా విద్యపై టీం సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**- 24 గంటలు అందుబాటులో సిబ్బంది**
**- సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ అధికారులు విజ్ఞప్తి**

**చింతపల్లి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** అల్పపీడన ద్రోణి ప్రభావం కారణంగా ప్రజల అత్యవసర పరిస్థితులను తెలుసుకునేందుకు స్థానిక పంచాయతీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ను పంచాయతీ అధికారులు సోమవారం ఏర్పాటు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ తుఫాన్ అత్యవసర సహాయ కేంద్రంలో సిబ్బంది 24 గంటలు అందుబాటు లో ఉంటారని ఈ సందర్భంగా తెలియజేశారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత రెండు రోజులుగా చింతపల్లి ఏజెన్సీలో కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో తుఫాను కారణంగా మన్య ప్రాంతంలోని ప్రజలకు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకుగాను జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఇందులో భాగంగా స్థానిక పంచాయతీ కేంద్రంలోని కార్యాలయంలో తుఫాన్ అత్యవసర సహాయ కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ తుపాను అత్యవసర సహాయ కేంద్రంలో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉంటారని పంచా యతీ అధికారులు తెలిపారు. మూడు షిఫ్ట్ లలో సచివాలయం సిబ్బంది విధులు నిర్వహిస్తారన్నారు. ఈ మేరకు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు 9494522 519, 6304897150,7901071022.,

మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 10 గంటల వరకు 94904 31154, 9492953703, 85006 21244, రాత్రి పది గంటల నుండి ఉదయం 6 గంటల ,9121088185, 9493652024 ,6303980872 వరకు సిబ్బంది విధులలో ఉంటారన్నారు.. ఈ నేపథ్యంలో షిఫ్ట్ ల వారీగా ఉన్న ఆయా సమయాలలో , ఆయా ఫోన్ నెంబర్ల కు ఫోన్ చేసి, తుఫాన్ అత్యవసర సహాయ కేంద్రం యొక్క సహాయం ను పొందవచ్చునని



(సంప్రదించాలని) పంచాయతీ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## కో-ఆపరేటివ్ బ్యాంక్ ఛైర్ పర్సన్‌గా గండి దేముడు ప్రమాణ స్వీకారం



**సబ్బవరం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో గల పిఎసిఎస్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్ పర్సన్‌గా గండి దేముడు రమణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు. ముఖ్య అతిథి రాష్ట్ర ఐ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి ఆధ్వర్యంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ గా ప్రమాణం స్వీకారం చేసిన గండి దేవుడు బాబు డైరెక్టర్లు. పల్లా తాతారావు బొబ్బలి కన్నారావు సబ్బవరం శ్రీ దుర్గమాంబ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన గండి దేవుడు బాబు. డైరెక్టర్లుగా ఎన్నికైన పల్ల తాతారావు బొబ్బరి కన్నరావు కోరాడ శ్రీను,ఈనాటి ఈ మంచి కార్యక్రమానికి కూటమి నాయకులు. అధిక సంఖ్యలో పాల్గొని జోడిగుడ్లు జంక్షన్ వద్ద నుండి కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ వరకు అధిక సంఖ్యలో ర్యాలీగా రావడం జరిగింది. ఈనాటి ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి.మండల పార్టీ అధ్యక్షులు గండి ముత్యాల నాయుడు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత గండి బాబ్జి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు భరిణికాన బాబురావు బిజెపి సీనియర్ నాయకులు జనసేన నాయకులు పాల్గొని ఈ చక్కని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## కేంద్ర హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ జిల్లా కేంద్ర హాస్పిటల్ ను జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సోమవారం మధ్యాహ్నాం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా డయాలసిస్, గర్భిణీ స్త్రీల, డి-అడిక్షన్, అవుట్ పేషెంట్ విభాగలను పరిశీలించి. అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వాళ్లకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ విభాగం పనులను పరిశీలించి నిర్మాణ పనులు వేగవంతం చెయ్యాలని మరియు ఆసుపత్రి ఆవరణలో ని అన్ని విభాగాలను పరిశుభ్రంగా ఉంచాలని రోగులకు అసౌకర్యం కలగకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎన్టీఆర్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ కృష్ణ రావు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలో అర్జీలను పరిష్కరించాలి

- **పి జిఆర్.ఎస్.కు 94 అర్జీలు**
- **జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి నిర్ణిత సమయంలో అర్జీలను పరిష్కరించలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా రెవిన్యూ అధికారి వై.సత్యన్నారాయణ రావు లు అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, పి జి ఆర్ ఎస్ లొ ఇచ్చిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ రోజు పి.జి.అర్.ఎస్. లో 94 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కె ఆర్ ఆర్ సి, పి జి ఆర్ ఎస్ ప్రత్యేక ఉప కలెక్టర్లు ఎస్ సుబ్బలక్ష్మి, రమామణి , జిల్లా విద్యా శాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి, గృహనిర్మాణ, డ్వామా, మెప్మా పథక సంచాలకులు, శచిదేవి, శ్రీనివాస్, పూర్ణిమ దేవి, కె సరోజినీ, జిల్లా పంచాయతి అధికారి సందీప్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమావతి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి వి.సుదీర్ , వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### 2 కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూమి

# పీ.ఎస్ భోనంగిలో ఆక్రమణ చర్యలేవీ?

### ఫిర్యాదులున్నా పట్టించుకోని రెవెన్యూ అధికారులు



**పరవాడ, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** పరవాడ మండలం పిఎస్ భోనంగిలోని 2 కోట్ల రూపాయలు విలువైన ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదులు ఉన్న రెవెన్యూ అధికారుల స్పందన కరువైంది. ఇటీవల కొన్ని రోజుల నుండి సర్వేనెంబర్ 2/5లోని ప్రభుత్వ భూమిలో అక్రమార్కులు యదేచ్చగా నిర్మాణాలు జరుపుతున్నారు. సుమారు అరెకరా స్థలంలో 8 షెడ్లు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు కనీసం పట్టించుకోలేదు. స్థానికులు స్వయానా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా దానికీ స్పందన లేదు. అక్రమార్కులు మాత్రం యదేచ్చగా నిర్మాణాలు జరుపుతున్నారు. ఈ తతంగమంతా లోకల్ కూటమి నాయకుడు కను సన్నలలోనే జరుగుతున్నట్లు స్థానికంగా విమర్శలు వెలివెత్తుతున్నాయి .కుటమి నాయకుల ఆశీస్సులు ఉండడంతోనే అక్రమ నిర్మాణాలు తొలగించడానికి రెవెన్యూ అధికారులు భయపడుతున్నారని స్థానికులు అంటున్నారు. ఆ స్థలం విలువ సుమారు రూ.2 కోట్లు విలువ ఉంటుందని స్థానికులు చెబుతున్నారు. గత ప్రభుత్వంలోనే అక్రమాలు భూకబ్జాలు జరుగుతున్నాయని గగ్గోలు పెట్టిన కూటమి నాయకులే బరితెగించి ప్రస్తుతం ప్రభుత్వ స్థలాల కబ్జాకు పాల్పడడం ఇక్కడ చర్చనీయాంశంగా మారింది. మరి ఈ అక్రమం వెనుక కూటమి నాయకుల ప్రమేయం ఉందా లేదా అన్నది ఆయన అనుచరులే వెల్లడించాల్సి ఉంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పీ ఎస్ భోనంగి లో విలువైన ప్రభుత్వ భూమిని రక్షించాలని పలువురు కోరుతున్నారు.

# ఫార్మాస్యూటికల్‌లో షాట్ మైలు రాయి

**విశాఖపట్నం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** స్పెషాలిటీ గ్లాస్‌లో ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న షాట్ , నేడు గుజరాత్ రాష్ట్రం జంబుసర్‌లో తన ప్రస్తుత అత్యాధునిక తయారీ సామర్థ్యాలకు సిరంజి, క్యాట్రిడ్జ్ ట్యూబింగ్‌ను జోడించామని వెల్లడించింది. ఇది ఇండియన్ గ్లాస్ ప్రాథమిక ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్ విభాగంలో ఒక కీలక మైలురాయిని సూచిస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' చొరవకు షాట్ నిబద్ధతను బలోపేతం చేస్తుంది."భారతదేశంలో ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్ సామర్థ్యాలకు మద్దతు ఇచ్చే మా ప్రయాణంలో ఈ వ్యూహాత్మక విస్తరణ ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది" అని షాట్ గ్లాస్ ఇండియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సేల్స్ & మార్కెటింగ్ సందీప్ ప్రభు పేర్కొన్నారు. ఈ పెట్టుబడి 'మేక్ ఇన్ ఇండియా' నినాదానికి అనుగుణంగా ఉంది. దేశంలో ఎక్సలెన్స్, ఆర్థిక వృద్ధిని ముందుకు తోడ్కొనివెళ్లేందుకు మా నిరంతర నిబద్ధతను ప్రదర్శిస్తుంది" అని వివరించారు.స్పెషాలిటీ గ్లాస్‌లో 140 ఏళ్లకు పైగా వారసత్వం, 1998 నుంచి భారతదేశంలో రెండు దశాబ్దాలకు పైగా ఉనికితో, పేరెంటరల్ ఫార్మాస్యూటికల్ ప్యాకేజింగ్ పరిశ్రమకు అత్యంత విశ్వసనీయ గాజు గొట్టాల సరఫరాదారుగా, భాగస్వామిగా కొనసాగుతోంది. నాణ్యత వ్యవస్థతో, మేము జీరో-డిఫెక్ట్ తయారీని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము" అని షాట్ గ్లాస్ ఇండియా అధ్యక్షుడు మరియు మేనేజింగ్ డైరెక్టర్ పవన్ కుమార్ శుక్లా వివరించారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పచ్చి దగా...

●ఉచిత బస్సుకు ఆంక్షలెందుకు? ...

●మోసం చేయడం లో చంద్రబాబు మాస్టర్ డిగ్రీ ...

●మహిళలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం...

●వైఎస్ఆర్‌సీపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి




**పాతపట్నం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుండి మహిళలకు రక్షణ కరువైంది. ఎక్కడ చూసినా మహిళల మీద అఘాయత్యాలు జరుగుతూనే ఉన్నాయి. మహిళలు బయటకు వచ్చి వారిపైన జరిగే అరాచకాలను, అఘాయత్యాలను చెబుతామంటే పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయించడమే తప్ప, మరో పని లేనట్లు పోలీసులు వ్యవహరిస్తున్నారు. జగనన్న పరిపాలనలో దిశ యాప్ ద్వారా మహిళలకు ఆపద జరిగితే వెంటనే చర్యలు తీసుకొనేవారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో దిశ యాప్ ను కాపీ కొట్టి శక్తి యాప్ ను తీసుకువచ్చినా ఉపయోగం లేకుండా పోతుంది. నాడు రాష్ట్రంలో ఎక్కడికి అయిన ఉచిత బస్సు అని హామీ ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం నేడు ఫ్రీ బస్సు పథకానికి అడుగుఅడుగున షరతులు విధించడం పై మండిపడ్డారు. పచ్చి అబద్ధాలతో మోసం చేసిన కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి ఆంక్షలు విధించడం మహిళలను మోసం చేయడమే అని అన్నారు. ఇవాళ తిరుపతి కి నో ఫ్రీ బస్సు ? శ్రీకాళహస్తికి నో ఫ్రీ బస్సు? శ్రీశైలం కి నో ఫ్రీ బస్సు ? అలాంటప్పుడు ఈ తరహా యాడ్ లతో ఎందుకు మహిళలను మోసం చేశారు. ఇవాళ మహిళలకు ఏ బస్సు ఉచితమో అర్థం కావట్లేదని చెప్పారు.

మహిళలకు రాష్ట్రం లో ఎక్కడి నుండి అయినా ఎక్కడికి అయిన బస్సు ప్రయాణం ఉచితం అని చెప్పారు. ఇప్పుడేమో 16 రకాల బస్సులు ఉంటే 5 రకాల బస్సు లోనే ఉచిత ప్రయాణం, మిగిలిన బస్సుల్లో లేదు అని చెబుతున్నారు. మరో వైపు 18 ఏళ్ల నిండిన వారికి ఆడబిడ్డనిధి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు.ఇచ్చిన హామీలను అమలు చేసింది జగనన్న మాత్రమేనని తెలియజేశారు. రెండు కోట్ల మంది ఆడబిడ్డ నిధి ఎగ్గొట్టారు. ఆడబిడ్డ నిధి పథకానికి 33 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం సూపర్ హిట్టా? కోటిమందికి నిరుద్యోగ భృతి ఇవ్వకపోవడాన్ని సూపర్ హిట్ అంటారా? ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వకపోవడం సూపర్ హిట్టా? ఇది సూపర్ హిట్ కాదు అట్టర్ ఫ్లాప్ అని అన్నారు.

సారవకోట మండల కేంద్రం రెల్లి వీధిలో వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యల వలన ఇటీవల కాలంలో మరణించిన సాగిపల్లి అప్పయ్య పరిస్థితి వివరించి పెద్దకర్మకు తగిన సాయం చేయమని స్థానిక జనసేన గ్రామ నాయకులు ఈశ్వరరావు అన్నయ్య చెప్పిన మేరకు

సారవకోట జనసేన మండల నాయకులు బచ్చల పృథ్వి ఆధ్వర్యంలో జలుమూరు సీనియర్ మండల నాయకులు





తంగి కృష్ణన్న ఆర్థిక సహాయంతో పెదకర్మకు 25 కేజీల రైస్ బ్యాగు, వాటర్ ప్యాకెట్ బస్తాలు,పేపర్ ప్లేట్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు లోపింటి రాము గారు, స్థానిక జనసేన నాయకులు గొర్లె శ్రీను, లారా,శివ స్థానిక యువత,పెద్దలు పాల్గొనడం జరిగింది .

## వదలని వర్షం కదలని బురద..

### సోమవారం రోజంతా కురిసిన భారీ వర్షం..




**నరసన్నపేట, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావం వల్ల సోమవారం రోజంతా వర్షం కురుస్తూనే ఉంది. నరసన్నపేట పట్టణంలో పలు ప్రాంతాలలో వర్షం నీరు నిలిచి స్థానికులు ఇబ్బంది పడ్డారు. స్థానిక కామేశ్వరి నగర్ జోగంపేట మురుగు కాలువల్లో నీరు ఇళ్లలోకి చేరింది. బొంతల వీధి వద్ద నీరు చేరి స్థానికులు ఇబ్బంది పడ్డారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం వర్షం నీరు భారీగా చేరడంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గాంధీనగర్ 1,2 వీధుల్లో వర్షం నీరు నిలిచింది. కళాశాల రహదారి వద్ద మురుగు కాలువల నీరు రోడ్డుపై ప్రవహించడంతో ఆప్రాంతమంతా మురుగునీరుతో నిండిపోయింది. బజారు ప్రాంతంలో వర్షపు నీరు రోడ్డుపై ప్రవహించడంతో జనజీవనం వ్యాపార కార్యకలాపాలు స్తంభించిపోయాయి.సోమవారం సంత పాక్షికంగా కొనసాగింది పట్టణంలో పలు ప్రాంతాలలో నీరు చేరి రాకపోకలకు ఇబ్బంది కలిగినట్లు స్థానికులు తెలియజేశారు . వాయుగుండం ప్రభావంతో కురిసిన వర్షాలు రైతులకు కొంత హర్షాన్ని కలిగించాయి. మండలంలోని పలు గ్రామాలలో వీధి రోడ్లు బురదగా మారడంతో ప్రజలు ఇళ్లలో నుంచి బయటికి రావడానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## కొత్తూరు వీధుల్లో ఇళ్లలోనికి చేరిన బురద నీరు చెత్త

### దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు



**కొత్తూరు, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు హద్దుబంగి గెడ్డ ప్రవాహానికి , గెడ్డ లో పేరుకు పోయిన చెత్త రెల్లి వీధి, బిసి కాలనీ లో ఇండ్ల లోనికి బురద , ప్లాస్టిక్ వ్యర్థాలుచేరడం తో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గత కొంతకాలం నుండి హద్దు బంగి గెడ్డ లో పూరికపోయిన చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలు ఇళ్లలోనికి చేరడం తో భోజనాలు చేయలేని పరిస్థితి నెలకొంది. వీధుల్లో హద్దుబంగి గెడ్డ లోని బురద చెత్త కూడిన నీటి ప్రవాహం వల్ల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి వీధుల్లోనికి పేరుకు పోయిన చెత్త తొలగించి సహాయక చర్యలు చేపట్టాలనిబాధితులు కోరుతున్నారు. హద్దుబంగి గెడ్డ లోని పారుతున్న మురికి నీరు వలన జ్వరాలు,ఇతర అంటు రోగాలు ప్రభలే అవకాలు ఉంటాయని ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

## హై కోర్టు న్యాయమూర్తిని కలిసిన ఎస్పీ మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి తుహిన్ కుమార్ గేదెల జిల్లాకు విచ్చేసిన సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయం అతిథి గృహంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా వారితో కలిసి రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి తుహిన్ కుమార్ గేదెల ని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

## మా గ్రామానికి మౌలిక వసతులు కల్పించండి



**టెక్కలి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మా గ్రామాన్ని పరిశీలించి మౌలిక సదుపాయాలు కల్పించాలని లచ్చన్నపేట గ్రామస్తులు ఆర్డీవో ఎం కృష్ణమూర్తిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదికలో గ్రామస్తులు తమ సమస్యలను ఆర్డీ ద్వారా వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం గ్రామస్తులు గత 30 సంవత్సరాలుగా గ్రామంలో పడుతున్న సమస్యల గురించి ఒక్కొక్కటిగా వివరించారు. గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో ప్రజలకు కనీస వసతులు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని తమ ఊరికి మట్టి రోడ్డులు, రెండు సీసీ రోడ్డులు వచ్చాయని అప్పటిలో వేసిన సిసి రహదారి శిథిలావస్థకు చేరుకుందని, చిన్నపాటి వర్షం పడితే ఇంటిలో నుంచి బయటికి వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. గ్రామంలో మట్టి రోడ్డు కావడంతో కాలువలు లేకపోవడం వల్ల రహదారులపై మురికి నీరు నిలవ ఉండిపోతుందని, త్రాగడానికి మంచినీరు లేక అవస్థలు పడుతున్నామని వివరించారు. రాజకీయ నాయకులు ఓట్లు వేసే సమయంలో వచ్చి గ్రామ సమస్యలపై పరిష్కారం చూపుతామని మాటలతో కడుపు నింపుతున్నారే... కానీ మా గ్రామం వైపు ఏ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూసే పరిస్థితి లేదని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ సర్వీసులు, అగ్నిమాపక వాహనాలు రావడానికి వీలు లేక చాలామంది మృత్యువాత పడుతున్నట్లు తెలిపారు. ప్రధానంగా త్రాగడానికి మంచి నీరు, గ్రామంలో సిసి రోడ్లు, రోడ్డుకి ఇరువైపులా మురికి నీటి కాలువలు, పోలవరం నుంచి లచ్చన్నపేట గ్రామం వరకు సిసి రహదారి నిర్మించాలని, స్మశాన వాటికలో చిన్న గది మరియు రక్షణ గోడ నిర్మించాలని గ్రామస్తులు ఆర్డిఓ కి కోరారు. గత 30 సంవత్సరాలుగా గ్రామంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని, కనీసం ఈ ప్రభుత్వంలో అయినా మా గ్రామానికి కనీస సదుపాయాలు కల్పిస్తారని నమ్మకంతో ఈ సమస్యలతో మీ ముందుకు తీసుకు వచ్చామని, మా గ్రామ సమస్యలను ప్రభుత్వం దృష్టిలో పెట్టాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో ఆటో దగ్ధం



**దేవరాపల్లి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలో ఆటో దగ్ధమైన సంఘటన సోమవారం ఉదయం చోటు చేసుకుంది. దేవరాపల్లి గ్రామానికి చెందిన అల్లు వెంకటరావు ఆటో నడుపుకుంటూ తన కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఈ క్రమంలోనే ఎప్పటి మాదిరిగా ఆదివారం రాత్రి ఇంటి ముందు తన ఆటోను పార్కింగ్ చేశాడు. అయితే సోమవారం ఉదయం అకస్మాత్తుగా ఆటోలో మంటలు చెలరేగడంతో ఆటో పూర్తిగా అగ్నికి ఆహుతయయింది. సోమవారం ఉదయం ఆటో కాలిపోవడాన్ని వెంకటరావుకు గమనించిన స్థానికులు ఆటో యజమానికి సమాచారం అందించారు. వెంటనే ఆటో వద్దకు వచ్చి చూడగా అప్పటికే ఆటో మంటల్లో చిక్కుకుంది. ఒక ప్రక్క మంటలు అదుపు చేస్తూనే చోడవరం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకున్నప్పటికే ఆటో పూర్తిగా కాలిపోయింది. అయితే ఆటోలోని బ్యాటరీలో షార్ట్ సర్క్యూట్ జరగడంతోనే మంటలు చెలరేగి ఆటో దగ్ధమైనట్లు స్థానికులు అంచనా వేస్తున్నారు. సుమారు రూ. 1.50 లక్షల మేర ఆస్తినష్టం జరిగిందని బాధిత కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నష్ట పరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## శిథిలావస్థకు చేరిన వంతెనలు, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగుల వద్ద అప్రమత్తంగా ఉండాలి

**ఎంపీపీ అనూష దేవి**





**చింతపల్లి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** అల్పపీడన ప్రభావం కారణంగా గడచిన రెండు రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో శిధి లావస్థకు చేరిన వంతెనల వద్ద, అదే క్రమంలో ఉధృతం గా ప్రవహిస్తున్న వాగుల వద్ద ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో వాహనదారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి అన్నారు. మండల కో ఆప్షన్ సభ్యుడు షేక్ నాజర్ వల్లి, జే ఈ లోకేష్ లతో కలిసి మండలంలోని పలు వంతెనలను, వాగులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అల్పపీడనం కారణంగా గడచిన రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కుంభ వృష్టిగా కురుస్తున్న వర్షాల దాటికి అంతంత మాత్రంగా ఉన్న వంతెనలు కూలే ప్రమాదం లేకపోలేదన్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్న లంబసింగి, తాజంగి పంచా యతీల పర్యటించిన తనకు శిథిలావస్థకు చేరిన తాజంగి వంతెనతో పాటు పొంగిపొర్లు తున్న వాగులు ప్రమాదాన్ని తలపించాయన్నారు. అదే క్రమంలో మండలంలోని రాజు పాకల, పెద్దగెడ్డ అప్రోచ్ రహ దారులను పరిశీలించడం జరిగిందన్నారు. చింతపల్లి, నర్సీపట్నం ప్రధాన మార్గంలో రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపడుతున్నా మన్నారు. మారుమూల పంచాయతీలలో పరిస్థితి మరింత దారుణంగా ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఆయా పంచాయతీలలో పూర్తి స్థాయి లో రహదారి సౌకర్యం లేక పోవడం వలన వాగుల గుండా ప్రయాణించే గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప సమీపంలోని వారపు సంతలకు వెళ్లేందుకు వాగులు దాటవద్దని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

# రాతి వినాయక విగ్రహానికి వెండి తొడుగు




**అరకులోయ, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** అరకులోయలో కొలువైన శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన రాతి వినాయక విగ్రహానికి వెండి తొడుగుతో భక్తులు సోమవారం అలంకరించారు. ఇంతవరకు రాతి వినాయకుడిగా పూజింపబడుతున్న లంబోధరుడు వెండి తొడుగు తో మెరిసిపోతూ కనిపించారు. పాడేరు ఏపీ ఆర్టీసీ డిపో మేనేజర్ గా పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన వేదుల.శ్రీనివాస్ ఆయన సతీమణి శారద దంపతులు లక్ష 35 వేల రూపాయల విలువగల వెండి తొడుగును ఆలయ ధర్మకర్త కాపుగంటి. కృష్ణారావుకు బహుకరించారు. దీంతో పలువురు భక్తుల సమక్షంలో రాతి వినాయక విగ్రహానికి వెండితొడుగుతో ముస్తాబు చేశారు. ఆలయంలో ఓ పక్క ఆంజనేయస్వామి భారీ విగ్రహం,మరోపక్క దగదగ మెరిసిపోతున్న వినాయకుడి విగ్రహం కొలువు ధీరడంతో ఆలయంలో సరికొత్త శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ఏపీఎస్ఆర్టీసీ సిబ్బంది కాపుగంటి.గుప్తా,పోతురాజు, భక్తులు కాపుగంటి.హరిబాబు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# అనాధాశ్రమంను తలపిస్తున్న బీసీ సంక్షేమ వసతి గృహం

**- సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి**





**చింతపల్లి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** అనాధాశ్రమం కన్నా ఘోరంగా ఉన్న చింతపల్లి బీసీ సంక్షేమ వసతి గృహం లో సౌక ర్యాలు కల్పించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహంలోఉన్న విద్యార్థిను లంతా గిరిజనులేనని, నాలుగు రూములు. 78 మంది పిల్లలు ఉన్నా రని ఆయన అన్నారు. వసతి గృహం (హాస్టల్) శిథిలా వస్థ కు చేరుకుం దని, పెచ్చులు ఊడిపోయి రూము లు మొత్తం వర్షపు నీటితో తడిసి పోతుందనీ అయిన బీసీ సంక్షేమ అధికారులు పట్టించుకోక పోవడం బాధాకరమని ఆయన అన్నారు. మండల కేంద్రం లోని ఐ టి డి ఏ క్వార్టర్స్ లో గత కొన్నేళ్లుగా బిసి వెల్ఫేర్ వసతి గృహం (హాస్టల్) కొనసాగుతుందన్నారు. గతంలో ఈ ప్రాంతం నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి విద్యార్థినిలు వచ్చి ఈ వసతి గృహంలో (హాస్టల్) ఉండి విద్యను అభ్యసించేవారన్నారు. ప్రస్తుతం ఈ వస తి గృహంలో బీసీ విద్యార్థులు తక్కువ, గిరిజన విద్యార్థులు ఎక్కువగా ఉన్నారన్నారు. పైపెచ్చు ఎప్పుడో కట్టిన క్వార్టర్ భవనం కావడంవల్ల పూర్తిగా శిథిలావస్థకు చేరింద న్నారు. 78 మంది విద్యార్థిని లకు గాను నాలుగు గదులే ఉన్నా యన్నారు. అది కూడా పైన కవర్లు కట్టి ఉందని, గదు ల లోపల స్లాబ్ పెచ్చులు ఊడి పడిపోతున్నా యన్నారు. ఈ సమస్య పై సంబంధిత అధికారులలో చలనం లేక పోవడం తో వసతి గృహం కాస్త అనాధాశ్రమాన్ని తలపి స్తుందన్నా రు. భవనాల మర మ్మత్తుల కోసం రెండు లక్షలు వచ్చిందని చెప్తున్నా, కనీస మరమ్మత్తులు చేయడానికి నోచుకో లేదని ఆయన మండి పడ్డారు. ప్రభుత్వం, సంబం ధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి, విద్యార్థినిల యొక్క వసతి గృహ గదుల సమస్య పరిష్కరించకపోతే విద్యార్థినులందరూ సమస్య పరిష్కా రం కోసం రోడ్డు మీదకు వస్తారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# వైద్య, విద్యా రంగాల్లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన హోం మంత్రి అనిత





**నక్కపల్లి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలో హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా నక్కపల్లి ప్రభుత్వ హాస్పటల్‌ను సందర్శించి పలు వార్డులను పరిశీలించారు. రోగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్న మంత్రి, వైద్య సేవలపై ఆరాతీసారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ట్రామా కేర్ సెంటర్‌ను త్వరలోనే ప్రారంభించనున్నామని, నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా విస్తరిస్తామని తెలిపారు. రోజురోజుకు ఓపీ పెరుగుతున్నందున అవసరమైన అన్ని వసతులను కల్పిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడమే ఎన్డీయే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఎక్స్ రే ప్లాంట్ - రూ.17.50 లక్షల ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేశామని, సి-అరమ్ మిషన్ - రూ.18.50 లక్షల వ్యయంతో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేశారు. ఆక్సిజన్ ప్లాంట్ - డెక్కన్ కెమికల్స్ సహకారంతో ఏర్పాటు చేశారు. వైద్య పరికరాలు - హెటీరో కంపెనీ సహకారంతో రూ.12.20 లక్షల విలువైన పరికరాలను ప్రారంభించారు. హాస్పటల్ పెయింటింగ్ వర్క్స్ - హెటీరో సహకారంతో రూ.7 లక్షల వ్యయంతో రంగులు వేశారాణి అన్నారు. నక్కపల్లి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో రూ.41.60 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ రూమ్ మరియు లైబ్రరీ రూమ్‌ను మంత్రి ప్రారంభించారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## గిరి రైతులను నిలువునా ముంచిన అల్పపీడన ద్రోణి

**కుంభవృష్టి వర్షాలకు జలమయమైన పంట పొలాలు**

**నష్టపోయిన రైతులను కూటమి ప్రభుత్వం ఆదుకోవాలి**

**చౌడుపల్లి సర్పంచ్ లలిత, వైకాపా నాయకుడు సింహాచలం**



**చింతపల్లి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** ఉపద్రవంలా ముంచు కొచ్చిన అల్పపీడనం గిరి రైతు లను నిలువునా ముంచిందని చౌడుపల్లి సర్పంచ్ గెమ్మెల లలిత, వైకాపా నాయకుడు సింహాచలం దంపతులు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ అనుకోకుండా సంభవించిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో మన్య ప్రాంతంలో కురుస్తున్న ఎడతెరిపిలేని కుంభవృష్టి వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి ప్రవహించడమే గాక ఇప్పటికే అనేకచోట్ల గ్రామాల మధ్య రాకపోకలకు అవరోధం ఏర్పడిన విషయం తెలిసిందే అన్నారు. అదే క్రమంలో గిరి రైతులు ఆరుగాలం శ్రమించి నాటుకున్న పంట పొలాలను సైతం ఈ వర్షాలు ముంచె త్తడంతో గిరి రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి తలెత్తింద న్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలన్నారు. అదే క్రమంలో పంచాయతీలోని అన్ని గ్రామాల ప్రజలు అల్పపీడన ప్రభావం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

## ప్రజా ఫిర్యాదులు పరిష్కరించుటలో జాప్యం ఉండరాదు

### జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** పబ్లిక్ గ్రీవెన్స్ లో స్వీకరించే ప్రజా ఫిర్యాదుల పట్ల జాప్యం లేకుండా,నిర్లక్ష్యం వహించకుండా, త్వరితగతిన ఆయా ఫిర్యాదులపై విచారణ జరిపి అర్జీదారులు సంతృప్తి పొందేలా పూర్తి స్థాయిలో పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి 47 మంది ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి, ఫిర్యాదు దారుల సమస్యలను తెలుసుకొని పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఫిర్యాదు దారుల అర్జీలు,వారి వివరాలు సంబంధిత పోలీసు అధికారులకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా తక్షణమే సంబధిత పోలీసు అధికారులకు తెలియ పరిచి చట్ట ప్రకారం చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశించారు.ప్రజా పిర్యాదులు పట్ల అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు.ఈ క్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా వృద్దులు వికలాంగుల అర్జీ దారులు తో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి గారు అధికారులు ఆదేశించారు. పిర్యాదులు వివరాలు మొత్తం 47 స్వీకరించగా అందులో కుటుంబ సమస్యలు, మోసపూరితమైన, ఆస్తి తగాదాల,సివిల్, ఇతరత్రా అంశాలపై స్వీకరించాను.

## నదీ పరివాహక ప్రాంతాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్..



**జలుమూరు, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మండలంలోని ముఖ్యముగా నదీ పరివాహక ప్రాంతాలైన కొమనాపల్లి, అచ్యుతాపురం, సురవరం, అందవరం ప్రాంతాలలో పర్యటించి స్పెషలాఫీసర్ జి. అరుంధతిదేవి సోమవారం పరిశీలించారు.నదీ ప్రవాహం కోసము అడిగి తెలుసుకున్నట్లు తహసిల్దార్ జే రామారావు తెలిపారు. వంశధార నది తీర పరివాహము, రంగసాగర్ గడ్డ కూడా పరిశీలించారు. అల్ప పీడనం కారణంగా భారీ వర్షాలు కురుస్తున్న సందర్భముగా వీఆర్ఏలు, వీఆర్వోలు,సర్వేర్లు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఆదేశించారు. పేర్కొన్నారు. గ్రామాల్లో ఉన్న పరిస్థితిని ప్రతి గంట గంటకు ఎమ్మార్వో ఆఫీస్ కు అందజేయాలని తాహసిల్దార్ రామారావు తెలిపారు. ఎప్పటికప్పుడు రెవిన్యూ సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొందూరు కేజీబీవీ ప్రిన్సిపల్ చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలు

### ప్రకటనలో ఎమ్మెల్యే కూన రవికుమార్

**ఆమదాలవలస, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రశ్నించినందుకే నాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, మాట్లాడుతూ విద్యార్థినుల అడ్మిషన్లకు అక్రమంగా డబ్బులు వసూలు చేయడం, వారికి ఉపయోగించాల్సిన నిత్యావసర సరుకులను దారి మళ్లించడం వంటి అంశాలను ప్రశ్నించినందుకు ప్రిన్సిపల్, వైసీపీ నేతలతో కలిసి తప్పుడు ప్రచారం చేస్తోందని ప్రకటనలో తెలిపారు.తల్లికి వందనం కార్యక్రమంపై ముగ్గురు ప్రిన్సిపల్స్‌తో ఒకేసారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, కేవలం పొందూరు కేజీబీవీ ప్రిన్సిపల్‌తోనే వీడియో కాల్ తీసుకున్నట్లు అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. విద్యార్థినులతో ఇంట్లో పనులు చేయించుకోవడం, మెగా టీచర్-పేరెంట్ మీటింగ్ కోసం విద్యార్థినుల నుండి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తోందని తల్లిదండ్రుల ఫిర్యాదుల ఆధారంగా మాత్రమే నేను ప్రిన్సిపాల్ ప్రశ్నించడం జరిగిందని వివరించారు.విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి, గతంలో రణస్థలంలో పనిచేసినప్పుడు సస్పెండ్ అయిన చరిత్ర ఉన్న ఆ ప్రిన్సిపల్‌ను అడ్డుపెట్టుకొని నాపై బురదజల్లేందుకు వైసీపీ నేతలు కుట్ర చేస్తున్నారని అన్నారు. అమెరికా నుండి తిరిగి రాగానే పూర్తి వివరాలతో మీడియా ముందుకు వస్తానని, నా నిజాయితీ అంటే ఏమిటో నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసునని ఎమ్మెల్యే తెలియజేశారు.



## గుడ్ టచ్- బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం..




**సారవకోట, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** సారవకోట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహంలో టెక్కలి సబ్ డివిజన్ శక్తి టీం ఇన్చార్జి గిరిధర్ ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ ఉపయోగాలను పనిచేసే విధానాన్ని డెమో రూపంలో వివరించారు. మహిళలందరూ తప్పనిసరిగా శక్తి యాప్ చరవాణిలో నిక్షిప్తం చేసుకోవాలని సూచించారు. అన్నివేళలా శక్తియాప్ మహిళలకు ఆపద సమయంలో భద్రతను అందిస్తుందని, అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో మహిళా భద్రత ప్రధాన లక్ష్యంగా యాప్ రూపొందించబడిందని వివరించారు. మహిళా, బాలికల భద్రత,సైబర్ క్రైమ్, జువైనల్ జస్టిస్ చట్టము, పోక్సో యాక్ట్ పై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్, రోడ్డు భద్రతా విద్యపై టీం సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్బిఐ ఖాతాదారులకు అవగాహన సదస్సు..



**నరసన్నపేట, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** నరసన్నపేట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో సోమవారం ఈదులవలస గ్రామంలో వినియోగదారుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్బిఐ సిజిఎం డి.మేరీ సగయా మాట్లాడుతూ వినియోగదారులు బ్యాంకు పథకాలపై అవగాహన కలిగి ఉండాలని, ఆర్థిక లావాదేవీలు వ్యక్తిగత అవసరాలు వ్యాపార నిర్వహణకు బ్యాంక్ రుణ సదుపాయం కల్పిస్తుందని అన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అందించే సేవలను వివరిస్తూ ఖాతాదారులు అందరికీ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా బ్యాంక్ కల్పిస్తుందని ప్రతి ఖాతాదారుడు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇన్సూరెన్స్ వల్ల కుటుంబానికి ఆసరా లభిస్తుందని, ప్రస్తుత రోజుల్లో వ్యక్తిగత ఇన్సూరెన్స్ తప్పనిసరని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట బ్యాంక్ చీఫ్ మేనేజర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలకు తప్పని పాట్లు..

### చెరువులు తలపిస్తున్న నివగాం ఆర్ అండ్ బి రోడ్డు



**కొత్తూరు, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** పాలకొండ హడ్డుబంగి ఆర్ అండ్ బి రహదారి మండలం లోని నివగాం యస్ సి వీధి దగ్గర చెరువులు తలపిస్తున్నాయి. ఇది ఆర్ అండ్ బి రోడ్డు అంటే ఎవరు నమ్మశఖ్యం కానిది. ప్రస్తుతం ఈ రోడ్డు అధికారుల నిర్లక్ష్యం వలనే చెరువులవలే తలపిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.కాలువలు, సిసి రోడ్డు నిర్మాణానికి యన్ ఆర్ జి ఇ యస్ నిధులు నుండి 38లక్షలు మంజూరు చేశారు. కాలువలు నిర్మాణం పూర్తి చేశారు. కానీ మురుగు నీరు, వర్షపు నీరు కాలువలు నుండి వెళ్లడం లేదు.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరద నీరు, వర్షపు నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో రోడ్డు పై నిలువ ఉండి పోవడం తో చెరువులను తలపిస్తున్నాయి. ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా ఆర్ అండ్ బి అధికారులు మాత్రం మచ్చుకైనా కన్పించడం లేదు.నివగాం యస్ సి వీధి గగ్గర గత కొంత కాలం నుండి రోడ్డు ఆక్రమణలు వలన రోడ్డు పై నీరునిలువ ఉండడం వలన , తహసీల్దార్ బాలకృష్ణ చొరవ తీసుకొని ఆక్రమణలు తొలగించడానికి చర్యలు చేపట్టారు. అయితే సమస్య కొంత పరిష్కారం చూపినా స్థానిక గౌడ వీధి దగ్గర మళ్లీ అదే సమస్య వచ్చింది మళ్ళీ మురుగు నీరు, వర్షం నీరు వెళ్లే మార్గం లేకపోవడం తో ఆర్ అండ్ బి రోడ్డు కు ఏర్పడిన భారీ గుంతలలో నీరు చేరి చెరువులు తలపిస్తున్నాయి. ప్రస్తుతం గత రెండు రోజులు కురుస్తున్న వర్షాలకు భారీ గా నీరు చేరడం తో వాహన చోదకులు రాకపోకలకు భయపడుతున్నారు.ఒడిశా సరిహద్దు కావడం తో నిత్యం వాహన రాకపోకలు రద్దీ గా ఉన్నాయి. ఆటోలలో ప్రయానిస్తున్న ప్రయాణీకులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రయాణీకులు చెబుతున్నారు. సోమవారం తహసీల్దార్ బాలకృష్ణ ఈ ప్రదేశాన్ని పరిశీలించారు.పరిస్థితి ఉన్నతా ధికారులదృష్టికితీసుకొని వెళ్ళనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదిక చర్యలు చేపట్టి సమస్య పరిష్కారం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదంలో విద్యుత్ స్తంభం

### కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం



**అరకులోయ, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** మండలంలోని సుంకరమెట్ట పంచాయతీకి చెందిన సంఘం వలస గ్రామ

రహదారిపై భాగంలోని మెట్ట ప్రాంతంలో ఉన్న విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉంది.గతవారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలతో విద్యుత్ స్తంభానికి ప్రమాదం పొంచి ఉంది. సంఘంవలస గ్రామ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న మెట్టపై కరెంటు సరఫరా నిమిత్తం విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయడం వల్ల కుండపోత వర్షాలకు తడిసి తడిసి ముద్దయిన మెట్ట ప్రాంతం మట్టి జారీ పడ్డాయి. దీంతో విద్యుత్ స్తంభం ప్రమాద భరితంగా తయారయింది.ఈ విద్యుత్ స్తంభం ఏ క్షణంలో కూలిపోతుందో చెప్పలేని విదంగా ఉంది.ఈ మేరకు ప్రమాద భరితంగా తయారైన విద్యుత్ స్తంభాన్ని వెంటనే తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని గిరిజన వినియోగదారులు కోరుతున్నారు.విద్యుత్ సంస్థ అధికారులు అశ్రద్ధ చేస్తే గిరిజనులు,మూగజీవాల ప్రాణాలకు ముప్పు ఏర్పడే ప్రమాదం లేకపోలేదని పలువురు అంటున్నారు.

## భారీ వర్షాలు కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### ఎస్ ఐ పాపినాయుడు



**డుంబ్రిగుడ, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** గత మూడు, నాలుగు రోజులుగా కురుస్తున్నా భారీ వర్షాలు కారణంగా గెడ్డలు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటం వలన మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ ఐ కె పి నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యంగా చిన్నపిల్లలు,పాఠశాల విద్యార్థులు గెడ్డల వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు జాగ్రత వహించాలన్నారు.పాడుబడ్ మట్టి గోడలు నివాస గృహాలు ఉంటున్నావారు సురక్షితమైన ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు.గెడ్డలు,వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటం వలన దాటే ప్రయత్నం చేయవద్దని,దూరపు ప్రాంతపు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని,ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఎమర్జెన్సీ నెంబర్ 112 , 100 నెంబర్ కి ఫోన్ చేయలని ఆయన కోరారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటా
### మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అన్నారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ కు సిఫార్సు చేయగా సీఎం రిలీఫ్ ఫండ్ ఖాతా నుండి12 మందికి నిధులు మంజూరు కాగా రింగ్ రోడ్డులో గల జనసేన పార్టీ ఆఫీసులో జనసేన పార్టీ ఇంచార్జి భీమశెట్టి రామకృష్ణ (రాంకీ) చేతుల మీదగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా రాంకీ మాట్లాడుతూ అనకాపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఎటువంటి ఆపద వచ్చిన మేమంతా వారికి వారి కుటుంబానికి అండగా ఉంటామని అనకాపల్లి శాసనసభ్యులు మన ప్రియతమ నాయకులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ సారథ్యంలో అనకాపల్లి అభివృద్ధికి గాని ప్రజా సమస్యల మీద గాని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.ఏ సమస్యలున్నా పార్టీ ఆఫీసులో సంప్రదించాలని ప్రజలందరికీ ఈ సందర్భంగా తెలియజేశారు.

# సౌర విద్యుత్‌పై పాతనగర వాసుల మొగ్గు

- సత్ఫలితాన్ని ఇస్తున్న ఏపీడీసీఎల్ విస్తృత ప్రచారం..
- ఇప్పటికే 435 మంది వినియోగదారులు రిజిస్ట్రేషన్..
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీతో వినియోగదారుల ఆసక్తి..
- లోను సౌకర్యంతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం..

(విశాఖపట్నం/మేజర్‌న్యూస్)

సౌర (సోలార్) విద్యుత్ ఏర్పాటు చేసుకోవడానికి పాతనగర వాసులు మొగ్గుచూపుతున్నారు. సౌర విద్యుత్‌పై ఇప్పటికే వన్‌టౌన్ కొత్తరోడ్డు ప్రాంత వాసులు 435 మంది ఏపీడీసీఎల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. సుమారు 50 మంది వినియోగదారులు వారి ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ సిస్టంను ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం వస్తున్న విద్యుత్ బిల్లులతో బెంబేలెత్తుతున్న వినియోగదారులకు ప్రత్యామ్నాయంగా అవకాశం ఉన్న ప్రతి ఇంటికి సౌర విద్యుత్‌ను అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బారీ సబ్సిడీ ప్రకటించింది. రాయితీతో ఇంటిపై సోలార్ రూఫ్ టాప్ నిర్మించుకోండి విద్యుత్ బిల్లులు తగ్గించుకోమంటూ ప్రభుత్వం విద్యుత్ వినియోగదారులకు పిలుపునిస్తోంది. ఇందుకు సంభందించిన వివరాలతో కూడిన కరపత్రాలను సైతం ముద్రించి ఇంటాంటా ప్రచారానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వినియోగదారులకు సోలార్ రూఫ్ టాప్‌పై అవగాహన కల్పించడంతో పాటు వారికి ఉన్న ఆపోహలను తొలగించే బాధ్యతను ఏపీఈపీడీసీఎల్ అధికారులకు ప్రభుత్వం అప్పగించింది. దీంతో విశాఖ పాతనగరంలోని ఏపీడీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీయర్ లక్షీనారాయణ ఆద్వర్యంలో విద్యుత్ శాఖ సిబ్బంది సోలార్ రూఫ్ టాప్ నిర్మాణంపై విద్యుత్ వినయోగదారులకు కల్పిస్తున్న అవగాహన సత్ఫలితాలు ఇస్తున్నాయి. సౌర విద్యుత్ కోసం వన్‌టౌన్ టౌన్‌కోత్తరోడ్డు ఏపీఈపీడీసీఎల్ పరిధిలో పెద్ద సంఖ్యలో ధరఖాస్తులు వస్తున్నాయి.

### సబ్సీడీ వివరాలు ఇవి..

సోలార్ రూఫ్‌టాప్ నిర్మాణం ప్రోత్సహించే దిశగా వినియోగదారులకు ప్రభుత్వం అకట్టుకునే సబ్సీడీ ఇస్తుంది. ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం క్రింద అన్ని వర్గాల వారికి 78 వేల రూపాయలు సబ్సీడిని ప్రభుత్వం అందిస్తుంది. ఇందులో ఒక కిలో వాట్ తీసుకుంటే 30 వేలు, రెండు కిలో వాట్స్ తీసుకుంటే 60 వేలు, మూడు కిలో వాట్స్ తీసుకుంటే 78 వేలు సబ్సీడీని ప్రభుత్వం నేరుగా వినియోగదారుని అకౌంట్‌లో జమ చేస్తుంది. అయితే బీసీ సామాజిక వర్గం వారికి అదనంగా మరో 20 వేల రూపాయలను ప్రభుత్వం ప్రకటించింది. దీంతో మూడు కిలో వాట్స్ తీసుకుంటే 98 వేల రూపాయలు సబ్సీడీ లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం వారికి రెండు కిలో వాట్స్ వరకు శత శాతం సబ్సీడీని ప్రభుత్వం అందిస్తుంది.

### లోన్ సౌకర్యం..



మరోవైపు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాడానికి పలు బ్యాంకులు ముందుకు వచ్చాయి. ప్రోజక్టు వెలపై 90 శాతం లోను అందిస్తున్నాయి. అయితే సబ్సీడీ నగదు మాత్రం బ్యాంకులకు కాకుండా నేరుగా లబ్దిదారునికి అకౌంట్‌కు జమ చేస్తుంది. ఇప్పటికే పలు బ్యాంకులు లోన్లు ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంకు, బ్యాంకు ఆఫ్ బరోడా, బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకులు లోన్లు ఇస్తున్నాయి. అంతేకాదు 25 ఎళ్ళ పాటు ఇన్సూరెన్స్ చేయిస్తున్నాయి.

### సోలార్ రూఫ్ టాఫ్ ద్వారా ఎన్నో లాబాలు



సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఎన్నో లాబాలు ఉన్నాయి. విద్యుత్ బిల్లులు తగ్గించుకోవడమే కాదు.. మిగులు విద్యుత్‌ను నేరుగా ఏపీ ఈపీడీసీఎల్ కొనుగోలు చేస్తుంది. వినియోగదారుడు వినియోగించుకోగా మిగిలిన విద్యుత్ నేరుగా గ్రిడ్‌లోకి చేరుతుంది. ఆ మిగులు విద్యుత్‌ను కొనుగోలు చేసి ప్రతి నెలా వినియోగదారుని అకౌంట్‌లోని మిగులు విద్యుత్ డబ్బులను జమచేయడం జరుగుతుంది. సోలార్ రూఫ్ టాప్‌పై ప్రజల్లో ఉన్న అపోహలు తొలగిస్తూ ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ప్రజల్లోకి తీసుకువెళ్ళే దిశగా ప్రభుత్వం, మా ఉన్నతాధికారులు మాకు తగిన అదేశాలు జారీ చేయడం జరిగింది. వారి అదేశాలతో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని ప్రజల్లోకి తీసుకువెళుతున్నాం. సౌర విద్యుత్ వినియోగంపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ.. సబ్సీడీ అంశాలను తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. ప్రజల నుంచి కూడా మంచి స్పందన వస్తుంది. కేవలం మా టౌన్ కొత్తరోడ్డు పరిధిలోనే 435 దరఖాస్తులు వచ్చాయంటే సోలార్ వైపు ప్రజలు పయనిస్తున్నారు. ఇందుకు సంభందించి ఏమైనా అనుమానాలు ఉన్నా.. పథకాన్ని వినియోగించుకోవాలన్నా.. నేరుగా సంప్రదించవచ్చు.

లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ఇంజనీర్ ఏపీఈపీడీసీఎల్

## ఎమ్మెల్యే సుందరపు కప్ కబడ్డీ పోటీలు ప్రారంభం



**అచ్యుతాపురం, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** యలమంచిలి నియోజకవర్గం మునగపాకలో మండలంలో నాగులపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే కప్ కబడ్డీ పోటీలను ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్.. ఉత్తరాంధ్ర జనసేన పార్టీ వ్యవహారాలు సతీష్ కుమార్ రవి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కబాడీ పోటీలు స్త్రీలు పురుషులు. రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించడం ఎంతో ఆనందాయకుండా ఉన్నట్లు ఆయన అన్నారు. అనంతరం.ఎమ్మెల్యే క్రీడాకారుల పరిచయం చేసుకుని బాగా ఆడాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో కూటమి వీర మహిళలు.నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## పంచలోహ ఉత్సవమూర్తుల సంప్రోక్షణ



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 18, మేజర్‌న్యూస్:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన కన్యకా పరమేశ్వరి దేవస్థానం శ్రావణమాసం బహుళ దశమి సోమవారం ఆలయ మండపంలో భక్తులు సహకారంతో నూతనంగా తయారు చేయించిన శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు శ్రీ జనార్ధనస్వామివారు, శ్రీ నగరేశ్వరస్వామివార్ల, పంచలోహ ఉత్సవమూర్తుల సంప్రోక్షణ పూర్వక ప్రతిష్టపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు . విఘ్నేశ్వర పూజ రక్ష సూత్ర బంధం అగ్నిప్రతిష్ట, మండపారాధన ఉత్సవమూర్తులు ప్రతిష్ట, పంచామృతల అభిషేకం, పూర్ణహౌతి నిరాజనం మంత్రపుష్పం, భక్తులు దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. శ్రీ కోన కమలాదేవి శ్రీ జనార్ధన్ స్వామి, శ్రీ వింధ్యవాహనీ దేవి శ్రీ నగరేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం కుంకుమార్చన నీరాజనం మంత్రపుష్పం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందించిన అధికారులు

# అక్రమ లేఔట్‌ను పరిశీలించిన మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్, ఎంపీడీవో







**పద్మనాభం, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ పరిధిలో మునివానిపాలెం గ్రామంలో పచ్చని వరి పొలాల మధ్య వేసినటువంటి బిబిజి లేఔట్ వలన గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రైతులు పొలాలలో నాటినటువంటి వరి నాట్లు నీట మునిగాయని సోమవారం సూర్య దినపత్రికలో వార్త ప్రచురించడం జరిగింది. మునువానిపాలెం గ్రామంలో పచ్చని పొలాల మధ్య నిర్మించిన బిబిజి లేఔట్ వలన పాండ్రంగి, మునువానిపాలెం పొలాల మధ్యలో పైనుంచి కింది వరకు నీరు పోవడానికి కాలువలు ఉండేవి, బిబిజి లేఔట్ వాళ్లు ఈ కాలువలను ఆక్రమించి లేఔట్ ను నిర్మించడం జరిగింది. గతంలో చాలా మంది రైతులు ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, అధికారులు ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం 100 ఎకరాల పైగా వరి నాట్లు నాటడం జరిగిందని, గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణం చేత, ఈ పొలాల్లో నీరు కిందకి వెళ్లడానికి కాలువలు లేకపోవడం వలన మొత్తం వరి నాట్లు అన్ని మునిగి, భారీ నష్టం కలిగిందని రైతులు సూర్యా దినపత్రిక ప్రతినిధితో తెలిపారు. రైతులకు జరుగుతున్నటువంటి ఈ సమస్యపై సోమవారం వార్త ప్రచురించడం జరిగింది. ఈ వార్తపై స్పందించిన స్థానిక తహశీల్దార్ కాకర ఆనందరావు సోమవారం ఉదయం తమ సిబ్బందితో కలిసి బిబిజి లేఔట్ వాళ్లు కాలువను కప్పి అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించారు. పద్మనాభ మండల ఎంపీడీవో ఎం విజయ్ కుమార్ కూడా తమ సిబ్బందితో కలిసి అక్రమంగా లేఔట్ వాళ్ళు వేసిన రోడ్డును తొలగించే పనులను పరిశీలించారు. అంతేకాకుండా బిబిజి లేఔట్ ను మండల ప్రత్యేక అధికారి కె జ్ఞానవేణి కూడా బిబిజి లేఔట్ ను, నీట మునిగిన పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రైతులను ఇబ్బందికి గురిచేసి, అక్రమంగా రోడ్లు వేసిన బిబిజి లేఔట్ పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఈ సమస్యపై స్పందించిన స్థానిక తహశీల్దార్ కె ఆనందరావు, ఎంపీడీవో ఎం విజయకుమార్, మండల వ్యవసాయ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాకుండా తమ పంట పొలాల మధ్య బిబిజి లేఔట్ వాళ్లు అక్రమంగా నిర్మించిన ఈ రోడ్డు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సూర్య దినపత్రికకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# గీత కులాలకు పది మద్యం బార్లు కేటాయింపు

### దరఖాస్తుదారుల సమక్షంలో లాటరీ తీసిన జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** గెజిట్ బార్ పాలసీకి అనుగుణంగా జీవీఎంసీ పరిధిలో గీత కులంలోని ఉపకులాలకు పది మద్యం బార్ల కేటాయింపు ప్రక్రియ సోమవారం జరిగింది. ప్రోహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టరేట్ వీసీ హాలులో జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ లాటరీ తీశారు. ఈ లాటరీ ప్రక్రియలో శెట్టిబలిజకు ఆరు, యాత ఉప కులానికి చెందిన వారికి నాలుగు బార్లు దక్కాయి. జీవీఎంసీ పరిధిలో జనరల్ కేటగిరీ అభ్యర్థులకు 121, గీత కళలకు 10 బార్లు రిజర్వు కాగా సోమవారం గీత కులాల్లోని ఉప కులాలకు సంబంధించిన లాటరీ ప్రక్రియ ముగిసింది. జనరల్ అభ్యర్థులకు ఆగస్టు నెల 28న బార్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శక విధానంలో జరుగుతుందని, ఈ మేరకు ఆగస్టు 18న గెజిట్ విడుదల చేసినట్లు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రామచంద్ర మూర్తి తెలిపారు. కలెక్టరేట్ వీసీ హాలులో జరిగిన లాటరీ ప్రక్రియలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ రామచంద్ర మూర్తి, సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, సిఐలు, ఎస్సైలు ఇతర అధికారులు, సంబంధిత దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

# గీతంలో సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి డోలా




**పిఎం పాలెం ఆగస్టు 18 మేజర్ న్యూస్:** గీతం కళాశాలలో 9 జిల్లాల సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి.సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఉండే హాస్టల్స్ సదుపాయాలపై అధికారులతో ముచ్చటించారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ ఈస్ట్ గోదావరి నుంచి శ్రీకాకుళం వరకు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. హాస్టల్ అడ్మిషన్స్ దగ్గర నుంచి ఫలితాలు, వసతులు ఇలా అనేక విషయాలపై రివ్యూ చేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు మధ్యాహ్నం నాణ్యమైన బియ్యాన్ని అందిస్తున్నామని, గతంలో ఎన్నడూ లేని విధంగా 143 కోట్ల రూపాయలతో రిపేర్లు పనులు, 100 కోట్లతో 29 నూతన భవనాలు, 58 కోట్లతో స్వచ్ఛంద కార్పొరేషన్ నుంచి టాయిలెట్స్ నిర్మాణాలను చేపట్టనున్నమని ఆయన తెలిపారు. ముఖ్యంగా అడ్మిషన్స్ తక్కువ ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టామని, రాష్ట్రంలో ఏ ఒక్క హాస్టల్ లో కూడా లోపాలు లేకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నతంగా స్థిరపడాలనే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందనీ మంత్రి డోలా పేర్కొన్నారు.

### ఎర్రిగెడ్డ పూడికతీత పనులు

# పరిశీలించిన మేయర్



**విశాఖపట్నం, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** నగరంలో కురుస్తున్న భారీ వర్షాల వలన గెడ్డలు, కాలువలు పొంగి పొరలకుండా అడ్డంకులు ఉన్నచోట్ల పూడికతీత పనులు నిరంతరం చేపట్టాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన 5వ జోన్ జ్ఞానాపురం ఎర్రి గెడ్డలోని పూడికతీత పనులను జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి.నరేష్ కుమార్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలువలు, గెడ్డలు పొంగి పొరలకుండా నిరంతరం పూడిక తీత పనులు చేపట్టి వర్షపునీరు సాఫీగా పారేలా చూడాలని అధికారులను ఆదేశించారు. 5వ జోన్ జ్ఞానాపురంలోని ఎర్రి గెడ్డ వరదల వలన సమీప కాలనీలు మునిగే ప్రమాదం ఉన్నందున గెడ్డలోని పూడికతీత పనులు జెసిబి సహాయంతో వేగవంతం చేయాలని ఆదేశించారు. అధికారులు ముంపు ప్రాంతాలను గుర్తించి నిరంతరం ఆయా ప్రాంతాలలో కాలువలు, గెడ్డలు పొంగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ నాళాలు లీకులు లేకుండా వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

# జీవీఎంసీ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 54 వినతులు: మేయర్ పీలా



**విశాఖపట్నం, ఆగస్టు 18, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 54 వినతులు వచ్చాయని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి కమిషనరు కేతన్ గార్గ్ తో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 54 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 03, 2వ జోన్ కు 10, 3వ జోన్ కు 12, 4వ జోన్ కు 03, 5వ జోన్ కు 09, 6వ జోనుకు 11, 8వ జోన్ కు 02, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 04 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %ఙ% అకౌంట్సు విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 06, ప్రజారోగ్య విభాగమునకు 03, పట్టణ ప్రణాళిక విభాగమునకు 33, ఇంజినీరింగు విభాగమునకు 09, మొక్కల విభాగమునకు 01, యుసిడి విభాగమునకు 01 కలిపి మొత్తంగా 54 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను అదే రోజు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను, జోనల్ కమీషనర్లను కమిషనర్ ఆదేశించారు.

## పేద బాలికలకు ఉచిత సైకిళ్లు కోసం

# ఈనెల 25 లోపు దరఖాస్తుల ఆహ్వానం



**బాడంగి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** వికి యూనివర్సల్ ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయనగరం, పార్వతీపురం మన్యం మరియు శ్రీకాకుళం జిల్లాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న తల్లి/తండ్రి లేని బాలికలకు ఉచిత సైకిళ్ల పంపిణీ చేయనున్నారు. అని ఫౌండేషన్ ప్రతినిధి కొల్లి ఈశ్వరరావు సోమవారం ఓ సందర్భంలో విలేకరులకు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగతంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో 650 సైకిళ్లు అర్హులైన బాలికలకు అందజేయగా, ఈసారి మరొక 100 సైకిళ్ల పంపిణీ చేయనున్నారు. దరఖాస్తు చేసుకోవడానికి బాలికలకు అర్హతలు తల్లి లేదా తండ్రి లేని విద్యార్థిని కావాలిప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతూ ఉండాలిపాఠశాలకు కనీసం 2 కిలోమీటర్ల దూరం ప్రయాణించాలిగత విద్యా సంవత్సరంలో 80%కు పైగా మార్కులు సాధించి ఉండాలి అని ఆయన అన్నారు అర్హులైన బాలికలు తమ ప్రధానోపాధ్యాయుల ద్వారా దరఖాస్తులు సమర్పించవలసి ఉంటుంది. ఎంపిక మెరిట్ ప్రాతిపదికన జరుగుతుంది. ఎంపికైన విద్యార్థినులకు సైకిళ్లను సెప్టెంబర్ నెలలో అందజేయనున్నట్లు ఫౌండేషన్ తెలిపిందని అన్నారు దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ ఆగస్టు 25. అని మరిన్ని వివరాల కోసం 9441306012 నంబర్‌ను సంప్రదించవచ్చని సూచించారు

## అంటువ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి





**కొత్తవలస ఆగస్టు 18 మేజర్ న్యూస్ :** అల్పపీడనం కారణంగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలకు అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కావున మండలంలోని ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు డాక్టర్ గోపాలకృష్ణ. సీతల్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పర్యటనలో తెలిపారు వారు మాట్లాడుతూ వర్షాలు వలన నీరు కలుషితం అవుతుందని, అందరూ కాచి చల్లార్చిన నీటినే తాగాలని, వేడి వేడిగా ఆహార పదార్థాలు తినాలని, వండిన ఆహార పదార్థాలు పై మూతలు పెట్టాలని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, పచ్చకామెర్లు, టైఫాయిడ్, వాంతులు, విరోచనాలు, ప్రబలే అవకాశం ఉంది కావున నిల్వ ఆహార పదార్థాలు తినరాదని, రోడ్డు సైడ్ బండ్లు పై ఆహార పదార్థాలు తినరాదని తెలిపారు. ఇంటి ముందు నీరు నిల్వ లేకుండా చూడాలని, టైర్లు, రుబ్బి రోళ్ళు, కొబ్బరి బొండాలులో నీరు లేకుండా ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలిపారు.ప్రభుత్వ ఆస్పత్రులులో పాము కాటుకు కి, కుక్క కాటుకి మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, జ్వరాలుకి ఉచితంగా రక్త పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎమ్. ఎల్. హెచ్. పి.లు, ఏ.ఎన్.ఎమ్స్, ఆశ వర్కర్స్ అందు బాటులో ఉంటారని తెలిపారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో కూడా మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో సర్పంచ్ లు, సెక్రటరీలు సహకారంలో అన్ని నీటి వనరులలో క్లోరినేషన్ చేయిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ స్కూల్స్‌లో 5సంవత్సరాలు,10, సంవత్సరాలు, 16సంవత్సరాల పిల్లలకి టీ.డి, డి.పి.టి.వ్యాక్సిన్ ఈనెల 19న అనగా మంగళవారం నుండి వేస్తున్నట్లు వారు తెలియజేశారు.

## వేగవతి నదిలో నుంచి ప్రయాణం ప్రమాదకరం



**బాడంగి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావంతో వేగావతి నది ఉధృతంగా ప్రవహిస్తుంది కావున నదీ తీర ప్రాంత గ్రామస్తులు ఎవరు కూడా నదిలో నుంచి ప్రయాణం చేయవద్దని ప్రాణాపాయమని మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, (డివిజనల్ డెవలప్మెంట్ అధికారి బొబ్బిలి) అన్నారు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో దీంతోపాటు పలు అంశాలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూగౌరవ జిల్లా కలెక్టర్ అందించిన సూచనలు మేరకు ప్రస్తుత వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,వర్ష ప్రభావిత గ్రామాలలో తక్షణ చర్యలు, సమయానికి సహాయక చర్యలు చేపట్టే విధానాలు గురించి అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మండలంలో నదీతీరం గ్రామాల పర్యటనలో భాగంగా గొల్లాది గ్రామాన్ని ఎంపీడీవో ఎస్ రామకృష్ణతో కలిసి సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. స్థానిక ప్రజలతో మట్లాడి, అవసరమైన సూచనలు అందించారు గ్రామంలో దీనిపై గ్రామస్తులు అందరికీ తెలిసేలా దండోరా విధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఈఓపి అండ్ ఆర్డి దేవకుమార్ పాల్గొన్నారు.

## సదాశివుని చెరువును సందర్శించిన డిపిఓ, ఎంపీడీఓ



**మెరకముడిదాం ఆగస్టు 18 మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు తుపాను ప్రభావిత ప్రాంతాలను జిల్లా పంచాయతీ అధికారి, మండల స్పెషల్ ఆఫీసరు డి. మల్లికార్జున్ రావు సోమవారం పరిశీలించారు. మెరకముడిదాం మండలంలో గల ఉత్తరావల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సదాశివుని చెరువును డిపిఓ మల్లికార్జునరావు ఎంపీడీఓ జి.భాస్కర రావు తో కలిసి పరిశీలించారు. సాగునీటి సంఘాల పరిధిలోకి వచ్చే ఈ చెరువు అతి పెద్దది. డిపిఓ చెరువు గట్టు యొక్క స్థితిగతులను, నీటి సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. తుఫాను భీభత్యాన్ని దృష్టిలో ఉంచుకొని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా, ముందు జాగ్రత్తగా, డిపిఓ మల్లికార్జునరావు పర్యటించారని మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కరరావు తెలియజేశారు.ఇదిలా ఉండగా సోమవారం ఉదయం మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాస్కరరావు గరుగుబిల్లి గ్రామంలో విస్తృత పర్యటన చేసి తుఫాను బాధితుల ఎవరైనా ఉంటే వారి వివరాలను తెలియజేయమని ఆ గ్రామ కార్యదర్శితో కలిపి గ్రామ సందర్శన చేసారు. ఈ పర్యటనలో మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీరాముల నాయుడు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా
## వికలాంగుల పింఛన్ల రీ-వెరిఫికేషన్



**బాడంగి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద వికలాంగుల పింఛన్లకు రీ-వెరిఫికేషన్ ప్రక్రియ జనవరి 2025 నుండి కొనసాగుతోంది.ఇప్పటివరకు డాక్టర్లు ఆమోదించిన వికలాంగుల శాతాలు పింఛన్ వెబ్‌సైట్‌తో అనుసంధానం చేయబడ్డాయి. ఇందులో భాగంగా పలు మార్పులు చోటుచేసుకున్నాయి అని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ85% పైబడిన వికలాంగత్వం ఉండి మంచానికే పరిమితులైన వారికి హెల్త్ పింఛన్ 15,000 యథావిధిగా కొనసాగుతుంది.85% కన్నా తక్కువగా, కానీ 40% పైగా వికలాంగులైతే వారికి వికలాంగుల పింఛన్ 6,000 మంజూరు అవుతుంది.వికలాంగత్వం 40% కన్నా తక్కువగా ఉండి, వయస్సు 60 ఏళ్లు దాటినవారికి వృద్ధాప్య పింఛన్ 4,000 మంజూరు అవుతుంది.40% కంటే తక్కువ వికలాంగత్వం ఉండి, వయస్సు 60 ఏళ్లు నిండని వారికి సెప్టెంబర్ నుండి పింఛన్ నిలిపివేయబడుతుంది అని తెలిపారు పింఛన్ నిలిపివేయబడిన వారి వివరాలు సచివాలయ లాగిన్‌లో అందుబాటులో ఉన్నాయి. నోటీసులు డౌన్‌లోడ్ చేసి లబ్ధిదారులకు అందజేయాలి అని గ్రామ పంచాయతీ అధికారులు కు ఆయన సూచించారు ఎవరైనా అభ్యంతరాలు ఉన్నవారు నోటీసు అందుకున్న 30 రోజుల్లోపు అప్పీల్ చేయాలన్నారు. అప్పీల్ కోసం పాత సర్టిఫికేట్, నోటీసుతో కలిసి ఏరియా ఆసుపత్రి డాక్టర్ వద్ద వెరిఫై చేయించుకుని మాన్యువల్ సర్టిఫికేట్ పొందాలి.ఆ సర్టిఫికేట్‌తో పాటు పత్రాలను తనకు అందించాలి అని ఎంపీడీవో తెలియపరిచారు

## అన్నదాత సుఖీభవకి 20లోగా ఫిర్యాదు చేయాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పథకం ఫిర్యాదుల మాడ్యూల్ ఈనెల 20న ముగుస్తుందని మండల వ్యవసాయ అధికారి పి శ్రీలక్ష్మి తెలిపారు. నెల్లిమర్లలో సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఈకేవైసీ సమస్య కారణంగా తిరస్కరించబడి అర్హత ఉన్న రైతులు ఆధార్, 1బి, బ్యాంకు అకౌంట్, ఫోన్ నెంబరు, రేషన్ కార్డుతో గడువుకి ముందే రైతు సేవా కేంద్రంలో గ్రీవెన్స్ మాడ్యూల్ ద్వారా తమ ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. అర్హత గల రైతులందరికీ రాష్ట్ర పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇవ్వనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ ద్వారా ఏడాదికి రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.14 వేలు మొత్తంగా రూ.20 వేలు అందించనున్నట్లు చెప్పారు. అర్హులైన రైతులందరికీ ఈ పథకం వర్తింపజేయడానికి చర్యలు

## వర్షాలకు అప్రమత్తంగా ఉండండి : ఎమ్మార్వో సులోచనా రాణి



**మెరకముడిదాం, ఆగస్టు 18 మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండల రెవెన్యూ అధికారి ఎ.సులోచన రాణి అందరు మండల లెవెల్ అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం ఎమ్మార్వో ఎ. సులోచన రాణి హెవీ రైన్స్ వల్ల నష్టం వాటిల్లే ప్రమాదం ఉన్నదన్న ప్రాంతాలను సోమవారం పరిశీలించారు. శానిటేషన్ సక్రమంగా జరుగుతున్నదా! లేదా! జ్వర పీడితులు ఏమైనా ఉన్నారా! అనే విషయంపై ఎమ్మార్వో ఆరా తీశారు. డెంగ్యూ, మలేరియా జ్వరాలు గురించి మెడికల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిశీలనకు మండల్ లెవెల్ ఆఫీసర్లు ప్రతి గ్రామం వెళ్లి విషయ సేకరణ చేస్తున్నట్లు తెలియజేశారు. సమస్యలు సేకరణను సాయంత్రం 6 గంటలకు కలక్టరు వారి రివ్యూలో సమస్యలను తెలియజేయడం జరుగుతుందని ఎమ్మార్వో తెలిపారు. ఈ విషయమై ఎమ్మార్వో మండల హెడ్ క్వార్టర్ లో గల మెరకముడిదాం గ్రామంలోనూ, కార్యాలయాలకు వెళ్లి పరిశీలించడం జరిగింది. సమస్య ఉన్న చోట మెడికల్ వారితో మందులు వేయించి వ్యాధులు రాకుండా చూడాలని ముందస్తు జాగ్రత్తగా మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. ఈ పరిశీలనలో మండల రెవెన్యూ అధికారి వారితో మండల పంచాయతీ విస్తరణ అధికారి శ్రీరాముల నాయుడు,స్థానిక పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి ఉన్నారు.

## వర్షాకాలం దృష్ట్యా శానిటేషన్ పక్కాగా ఉండాలి

– మున్సిపల్ కమిషనర్



**బొబ్బిలి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** వర్షాకాలం దృష్ట్యా పట్టణంలో శానిటేషన్ పక్కాగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి తెలిపారు. ఈ మేరకు కమిషనర్ ఎల్.రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శాని జూలైటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మేదర బంద, నంబియార్ వేణు మిల్లు రోడ్డు మరియు టీ.బి.ఆర్ థియేటర్ రోడ్డులో పర్యటించారు. అనంతరం మేదరబంద రోడ్డులో ఇటీవల కురిసిన వర్షాలకు జలమయమైన ప్రాంతాలను పరిశీలించి వాటిని వెంటనే క్లియర్ చేయించాలని ఆదేశించారు. కాలువల పక్కన ఉన్న హీప్స్ తొలగించి కాలువలలోకి నీరు పారే విధంగా చేయాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్నందున వాటర్ లాగింగ్ ఏరియాలను గుర్తించి ఎప్పటికప్పుడు క్లియర్ చేయించాలని ఆదేశించారు.

## ఉగ్ర లింకులుపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుంది

### సారథ్యం యాత్రలో మాధవ్ కీలక వ్యాఖ్యలు





**విజయనగరం, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** మతోన్మాదం ఒక విష బీజంగా పెరిగే ప్రయత్నం విజయనగరం ప్రాంతంలో జరుగుతోందని, ఉగ్రవాద ప్రేరేపిత వ్యక్తులు దొరకడం పరిస్థితిని చాటి చెపుతున్నాయని రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పి.వి.మాధవ్ అన్నారు. ఉగ్రవాద కార్యకలాపాలపై కూటమి ప్రభుత్వం, భారతీయ జనతా పార్టీ కఠిన చర్యలు తీసుకుని ఉగ్రవాదాన్ని అణచి వేస్తామన్నారు. విజయనగరం పర్యటనలో భాగంగా సారథ్య యాత్ర, జిల్లా పార్టీ విస్తృత సమావేశంలో ఆయన పార్టీ నాయకులు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. విజయనగరం సాంస్కృతిక రాజధాని గా పేరొందిందన్నారు. కాలక్రమంలో ఎంతో అభివృద్ధి ని సాధించడం జరిగిం దనీ, ఒకప్పుడు పైలేరియా వంటి వ్యాధులతో ప్రజలు బాధపడిన పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం వైద్యరంగంలోనూ అభివృద్ధి చెందిందని, విజయనగరం లో ప్రభుత్వ వైద్య కళాశాల కూడా ఏర్పాటు చేశామన్నారు. అటువంటి విజయనగరం లో ఉగ్రవాద మూలాలున్న వ్యక్తి దొరకడం బాధాకరం అన్నారు. విజయనగరం లో విస్ఫోటనం సృష్టించడం ద్వారా విదేశాల్లో వున్న తమ నాయకులను ఆకర్షించి భవిష్యత్ లో జిహాద్ కోసం యత్నించే దిగ్భ్రాంతికర పరిస్థితులున్నాయన్నారు. అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. పుట్టపర్తిలో, రాయచోటిలో వెలుగు చూసిన పరిస్థితులు చూస్తుంటే ఉగ్రవాద మూలాలున్నవారు పెరుగుతున్నారని తెలుస్తోందన్నా రు. అంతకుముందు చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ మాట్లాడుతూ చాయ్ పే చర్చ మంచి కార్యక్రమమని, ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఇదో మంచి వేదిక అన్నారు. ప్రజలు అనేక సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల వద్ద డ్రగ్స్ వినియోగం జరుగుతున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. డ్రగ్స్ ను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే ప్రత్యేక ఉద్యమం చేపట్టిందనీ, మత్తు పదార్థాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావు, జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేశ్ వర్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.

### విద్యుత్ స్తంభాన్ని ఢీకొని

## వ్యక్తి మృతి



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎస్ సీతారాంపురానికి చెందిన వెన్నెల అప్పారావు 31 ఇదే గ్రామం వద్ద విద్యుత్ స్తంభాన్ని డీ కొని అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పనిమీద బయటకు వెళ్లి ద్విచక్ర వాహనం పై గ్రామానికి వెళుతుండగా వర్షం కారణంగా బండి అదుపు తప్పడం తో విద్యుత్ స్తంభాన్ని డీ కొట్టాడు. తీవ్ర రక్త గాయాలతో అక్కడే చనిపోయాడు. ఇతనికి ఇటీవల జూన్ నెలలోనే వివాహం అయ్యింది. భార్య ప్రశాంత కుమారి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్ఐ

## ప్రజలకు, ప్రభుత్వానికి వారధులు జర్నలిస్టులు

### సీనియర్ జర్నలిస్టులకు ఘన సత్కారం : ఎమ్మెల్యే బేబీ నాయన




**బొబ్బిలి, ఆగస్టు 18: మేజర్ న్యూస్ :** జర్నలిస్టులు ప్రజలకు ప్రభుత్వానికి వారదులని బొబ్బిలి శాసన సభ్యులు బేబీ నాయన అన్నారు. సోమవారం బొబ్బిలి రోటరీ, కారుణ్య సంస్థల చైర్మన్ జె సి రాజు, క్లబ్ అధ్యక్షులు శ్రీ హరి ,కార్యదర్శి శివకాంత్‌ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ 68 వ వార్షికోత్సవ నేపథ్యంలో 25 సంవత్సరాలు పై బడి జర్నలిజం వృత్తిలోకొనసాగుతూ నియోజకవర్గ స్థాయిలో ఉన్న 7 గురు సీనియర్ జర్నలిస్టులను సత్కరించే కార్యక్రమాన్ని స్థానిక ఎన్ అర్ ఐ సమావేశ మందిరం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా ఎమ్ ఎల్ ఏ బేబీ నాయన మాట్లాడుతూ జర్నలిజం చాలా కష్టమైన వృత్తని సుదీర్ఘ కాలం పాటు పాత్రికేయులు గా సమాజానికి సేవాలందించటం గొప్పవిషయమని అన్నారు. ప్రభుత్వ పరంగా, వ్యక్తి గతంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రోటరీ ,కారుణ్య సంస్థల చైర్మన్ జెసి రాజు మాట్లాడుతూ సమాజాన్ని జాగృతం చేసి చైతన్య పరచేది జర్నలిస్టులేనని అన్నారు.

ప్రజాస్వామ్య వ్యవస్థకు 4 వ స్తంభం జర్నలిజం అని అన్నారు. నాణ్యమైన, అవినీతిరహిత సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం అని అన్నారు. అనంతరం సుదీర్ఘ కాలంగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులు బొబ్బిలి మండలం నుండి కందుల వాసుదేవరావు, వి.రవిశంకర్, కె.ఆచారి ఆదినారాయణ, బాడంగి మండలం నుండి గొట్టాపు కృష్ణ మూర్తి, రాజా సాహెబ్, రామ భద్ర పురం నుండి ఆకుల వెంకట్రావు, మమ్ముల తిరుపతి రావులను ఎమ్ఎల్ఏ బేబీ నాయన, మున్సిపల్ చైర్మన్ శరత్, పట్టణ తెలుగు దేశం అధ్యక్షులు గెంబలి శ్రీని వాసరావు ఎన్ అర్ ఐ సి ఈ ఓ సింద్రీ శ్రీని వాసన్ రోటరీ ,కారుణ్య సంస్థ ప్రతినిధులుఉచిత రీతిన ఘనంగా సత్కరించి నూతన వస్త్రాలను బహుమతిగా అందించారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ కందుల వాసుదేవరావు మాట్లా డుతూ జర్నలిస్టులు వృత్తి యెడల నిబద్ధతను కలిగించేలా ప్రభుత్వం నుండి ఆర్థిక వేసులు బాటు, జర్నలిస్టులకు పింఛను సౌకర్యం కల్పించాలని జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించాలని శాసన సభ్యులవారు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ, కారుణ్య సభ్యులుసి హెచ్.జె.ప్రవీణ్ కుమార్, నితీష్, నాగ రాజు, రామ కృష్ణ, జయ ప్రకాష్, రమేష్, చిన్నారావు,చందు,అశోక్, దుర్గ తదితరలు పాల్గొన్నారు.

# భోగాపురం ఇక బంగారు బాట

## – కోస్టల్ హైవేకు గ్రీన్ సిగ్నల్ – పర్యాటకం పారిశ్రామికాభివృద్ధికి ఊతం

**భోగాపురం, ఆగస్టు 18: మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్రకు మణిహారమైన



భోగాపురం మరో ముందడుగు వేయనుంది. తీరం వెంబడి ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎయిర్ పోర్టు నిర్మాణం ఇప్పటికే శరవేగంగా నిర్మాణంలో ఉండడంతో కోస్టల్ కారిడార్ వైపు ప్రభుత్వ ఆలోచనలు ముమ్మరం చేస్తోంది. విజయనగరం జిల్లా పరిధిలో ఉన్న భోగాపురం, పూసపాటిరేగ మండలాల తీరం 29 కిలోమీటర్లు కాగా కారిడార్ నిర్మాణం జరిగినట్లయితే జిల్లా ఒక మణిహారంగా గుర్తించబడుతుంది. ఇప్పటికే ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవతో ప్రభుత్వం అడుగులు ముందుకేస్తోంది. కారిడార్ నిర్మాణం జరిగినట్లయితే తీరానికి ఆనుకుని ఉన్న సుమారు 21 గ్రామాల అభివృద్ధి ఆకాశాన్నంటడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు. ఉత్తరాంధ్రకు కీలకమైన గ్రీన్ ఫీల్డ్ కోస్టల్ నేషనల్ హైవే శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి మండలం మూలపేట పోర్టు నుంచి భోగాపురం ఎయిర్ పోర్టు మీదుగా విశాఖ జిల్లా భీమిలి వరకు నిర్మించాలన్న ముఖ్యమంత్రి ప్రతిపాదనలకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సైతం అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. ఇదే క్రమంలో మూలపేట ఓడరేవును విశాఖ జిల్లా భీమిలికి అనుసంధానించే కారిడార్ నిర్మాణానికి వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను రూపొందిస్తున్నట్లు సమాచారం. అయితే నిర్మాణంలో ఉన్న మూలపేట ఓడరేవు, భోగాపురం విమానాశ్రయాలకు మౌలిక సదుపాయాలను అందివ్వడంలో కోస్టల్ రహదారి కీలక పాత్ర పోషించనుంది. దీనితో గ్రామీణ, తీర ప్రాంతాల అభివృద్ధి మెరుగు పడుతుందనే అంచనాలు తెలుస్తున్నాయి. డీపీఆర్ ఖరారైన తరువాతే రాష్ట్ర ప్రభుత్వం 200 కిలోమీటర్ల విస్తీర్ణంలో భూసేకరణ ప్రక్రియను ప్రారంభించనుంది.



## లోక కళ్యాణర్థం స్టీల్ ఎక్స్ చేంజ్ కంపెనీలో శ్రీ లక్ష్మి గణపతి సహితీ శత చండీ రుద్ర యాగం

**లక్కవరపు కోట, ఆగస్టు 18 :** మండలంలోని శ్రీరాంపురం గ్రామ కేంద్రంగా నడపబడుతున్న స్టీల్ ఎక్స్చేంజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ యాజమానులు బండి రమేష్ బండి సురేష్ కుటుంబ సభ్యులు కంపెనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో లోక మంగళవారం నుంచి గురువారం వరకు శ్రీ లక్ష్మీ గణపతి సహిత శత చండీ రుద్రయాగం కంపెనీ ఆవరణలో నిర్వహిస్తున్నట్లు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ బాలకృష్ణ తెలియజేశారు.

ఈ సందర్భంగా మంగళవారం 19 వ తేదీ నాడు యాగ సంకల్పం గోపూజ యాగశాల ప్రవేశం అగ్ని ప్రతిష్ట చండీ పరాయణ దీక్ష మండపారాధన అర్చన నీరాజన మంత్రపుష్పం వేద స్వస్తి అగ్ని ప్రతిష్ట చండీ హావనం తదితర పూజా కార్యక్రమాలు వేద పండితులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని అలాగే బుధవారం ఆగస్టు 20వ తేదీ మండపార్చన చండీ పరాయన ప్రారంభం శ్రీ చక్ర నవవా రార్చన చండీ హొమం నిర్వహించడం జరుగుతుందని ఆగస్టు 21 గురువారం చండీ పరాయణ హొమం మహా పూర్ణాహుతి అవబ్రదం వేద స్వస్తి మహాదాశీర్వచనంతో ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ సందర్భంగా గురువారం అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రసాద పంపిణీ కంపెనీ ఆవరణ నిర్వహిస్తామని వారు తెలిపారు కంపెనీలో ఉద్యోగులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆశిస్తూ ఈ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బాలకృష్ణ తెలిపారు.

# రాహుల్ జాతికి క్షమాపణ చెప్పాలి

**గురజాడ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళతాం**

**పాత్రికేయుల సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్**



**విజయనగరం, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** బోగస్ ఓట్ల విషయంలో రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు ఆధారాలుంటే చూపాలని, లేదంటే ఆయన జాతికి క్షమాపణ చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తెలిపారు. విజయనగరం పర్యటనలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో హడావిడిగా లేని విషయాన్ని ఉన్నట్లుగా చూపించడానికి రాహుల్ ప్రయత్నం చేయడం ప్రజలకు అర్థం అవుతోందన్నారు. కడప జిల్లాతో రాష్ట్ర పర్యటనకు శ్రీకారం చుట్టానని, పార్టీ బలపడేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళతామని తెలిపారు. అమెరికా టారిఫ్ విధానం వల్ల గోదావరి జిల్లా ల్లో ఆక్వారంగం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందనీ, ప్రధాని మోదీ దృష్టి కి సమస్య తీసుకు వెళ్లామని, కొత్త మార్కెట్ వైపు దృష్టి సారిస్తున్నామన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో గానీ, రాబోయే స్థానిక ఎన్నికలలో గానీ కూటమితో సర్దుబాటు చేసుకుంటామని వివరించారు. కూటమి ప్రభుత్వంలో మంచి వాతావరణం వుందన్నారు. సంచార జాతులకు హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## వినాయక చవితి మండపాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

**- ఎల్విన్ పేట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హరి**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 18 (మేజర్ న్యూస్) :** ఎల్విన్ పేట సర్కిల్ పరిధిలో వినాయక మండపాలకు, వినాయక చవితి మహోత్సవాలు జరుపుకునే భక్తులు వారి కమిటీ మెంబర్స్ వివరాలతో,కార్యక్రమాల వివరాలు, అనుప పండుగ ఊరేగింపు జరుపుకునే రూట్ మ్యాప్ పాల్గొనే భక్తులు వారి సంఖ్యతో కూడిన పూర్తి వివరాలతో మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్కు సమర్పించాలని ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి తెలిపారు. తద్వారా భక్తులకు ఎటువంటి ఆటంకం జరగకుండా , అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ హరి తెలిపారు. ముందస్తు అనుమతి తీసుకోని ఎడల అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఆధార్ క్యాంపలను సద్వినియోగం చేసుకోవాలి



బాడంగి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ : ఆధార్ క్యాంపులు-ఆగస్టు 19 నుండి 23, 28 నుండి 30 వరకు విజయనగరం జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని బొబ్బిలి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కిరణ్ కుమార్ అన్నారు సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎస్. రామకృష్ణ, తాసిల్దార్ కె. సుధాకర్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంకా జిల్లాలో16 లక్షల పైచిలుకు మంది ఆధార్ మాండేటరీ బయోమెట్రిక్ అప్డేట్ చేయించుకోవలసి ఉందని, మొదటిసారిమాండే టరీ బయోమెట్రిక్ అప్డేట్ 5 నుండి 15 సంవత్సరాల మధ్యలో చేయించుకోవాలని రెండవసారి 15 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాత చేయించుకోవాలని ఆయన అన్నారు. విద్యార్థులు తమ కోర్ బయోమెట్రిక్ (వేలిముద్రలు, కంటి గీటురాళ్లు) ఆధార్ డేటాబేస్‌లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని సూచించారు ఈ డ్రైవ్‌ను విద్యాశాఖ మరియు గ్రామ/వార్డు సచివాలయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. జిల్లాలోని 150 ఆధార్ కిట్లు రేపటి నుండి అధిక విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఏర్పాటు చేయాలని గౌరవ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు అని దానికి అనుగుణంగా అమలు చేయడం జరుగుతుందని

# విభజించడంలో భాగమే ఎస్సీ వర్గీకరణ

**వత్తాసు పలికిన అపూర్వ సహోదరులు**

**స్టాండ్ ఏంటో చెప్పని దళితుల హోల్ సేల్ మేనమామ జగన్**

**రాక్స్, మాల మహానాడు అధ్యక్షుడు రత్నాకర్**



**చీపురుపల్లి ఆగస్టు 18 మేజర్ న్యూస్ :** దేశంలో దళితులను విభజించడంలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ అంశానికి బిజెపి తెర తీసిందని రాక్స్, మాలమహానాడు జాతీయ అధ్యక్షులు ఆర్ ఎస్ రత్నాకర్ ఆరోపించారు. స్థానికంగా సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీ కుట్రలో భాగస్వామిగా అపూర్వ సహోదరులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడన్నారు. చంద్రబాబు మాల సామాజిక వర్గంపై పగబట్టి తొక్కేసే కార్యక్రమాన్ని భుజాన వేసుకుని నడిపిస్తున్నారని విమర్శలు చేశారు. అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గంపై తెలుగు రాష్ట్రాల్లో కత్తిగట్టాయన్నారు. దళితులను ముఖ్యంగా మాలలను గంపగుత్తుగా వాడుకున్నటువంటి హోల్సేల్ మేనమామ జగన్మోహన్ రెడ్డి దీనిపై కనీసం నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందని, ఇప్పటికి తన స్టాండ్ ఏంటో చెప్పకపోవడం అత్యంత బాధాకరమన్నారు. కులాన్ని, మతాన్ని రెచ్చగొట్టి ఈ దేశాన్ని విభజించి, దేశాన్ని అమ్ముకునే పనిలో మోడీ అతని గుజరాతి పరివారం మొత్తం ఎక్కమయ్యారని ఆరోపించారు. ఎలక్షన్ కమిషన్ ను పావుగా వాడుకుని దొంగతనంగా గెలిచి బీజేపీ పబ్బం గడుపుకుంటుందన్నారు. రిజర్వేషన్ పేరుతో ఎంగిలి మెతుకులు పడేసి అందులో వాటాల కోసం కొట్టుకు చావండి అనే ఉద్దేశంతోనే ఈ ఎస్సీ వర్గీకరణ తెరపైకి తేవడం జరిగిందన్నారు. ఈ దేశంలో అన్ని రాజ్యాంగ వ్యవస్థల్ని మోడీ నిర్వీర్యం చేశారని, దమ్ముంటే ఎలక్షన్లు రద్దుచేసి స్వాతంత్రంగా బ్యాలెట్ పేపర్ తో గెలిచి తన సామర్థ్యాన్ని నిరూపించుకోవాలి సవాల్ విసిరారు. బిజెపి, కులాల మతాల పేరుతో ప్రజలను విభజించి పాలించే పద్ధతి ఎంతో కాలం కొనసాగదన్న విషయాన్ని బిజెపి గమనించాలన్నారు.

అపూర్వ సహోదరులు, గురు శిష్యులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి ఇద్దరు కూడా మాల సామాజిక వర్గం పై కక్ష సాధింపు విషయంలో ఇకనైనా పునరాలోచన చేసుకోవాలని సూచించారు. ఎస్సీ వర్గీకరణ తప్పుని వెనక్కి తీసుకోవాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎస్సీ వర్గీకరణ తాత్కాలికం మాత్రమేనన్నారు. శాంతియుత నిరంతర పోరాటం, పార్లమెంట్లో సవరణ చేసేవరకు ఇప్పుడు ఇచ్చిన ఏడుగురు జడ్జిల తీర్పును 11 జడ్జిలు, అంతకన్నా ఎక్కువ జడ్జిలతో ఈ తీర్పును పునః సమీక్షించేంతవరకు ఈ నిరంతర శాంతియుత పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. భవిష్యత్ కార్యాచరణ లో భాగంగా వచ్చేనెల మొదటి వారంలో పిఠాపురం నుంచి శాంతియుత ఉద్యమం చేపడుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో రేగిడి రామకృష్ణ, ఎత్తుల ఈశ్వర్, అడ్డురి కృష్ణ, భవిరి రవిశంకర్, దీనుపల్లి చిన రాముడు, ఎల్ రాము, నెల్లి సూరిబాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- మండల స్పెషలాఫీసర్ ప్రశాంత్ కుమార్**



**రామభద్రపురం, ఆగస్టు 18 ( మేజర్ న్యూస్) :** మండలంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల స్పెషలాఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ కోరారు. సోమవారం గిరిజన ప్రాంతాల్లో ఆయన పర్యటించి గిరిజనులకు పలు సూచనలు ఇచ్చారు. గత 2 రోజులుగా కురుస్తున్న వర్షాలకు మట్టి ఇళ్లల్లో ఉండవద్దని సూచించారు. అలాగే ఎనుబరువు గిరిజన గ్రామం సమీపంలో కొండవాగు పొంగిపొర్లు తుందని ఈ సమయంలో రాకపోకలు సాగించవద్దని తెలిపారు. అలాగే ఏడొంపులగెడ్డ ఆనకట్ట పరిశీలించారు. ముఖ్యంగా ఈ సీజన్లో ప్రజలంతా కాచిన వేడి నీటిని తాగాలని సూచించారు. వర్షాలు కురుస్తున్న ఈ సమయంలో జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని, ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే వాటర్ బ్యాంక లను కూడా క్లోరినేషన్ చేయించాలని ఆర్ డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అజు రఫీ జాన్, హెచ్ఎటీ గిరిధర్, హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్, ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్, వీఆర్వో రామకృష్ణ నాయుడు తదితరుల పాల్గొన్నారు.

## కళింగ వైశ్య భవనంలో ఘనంగా

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**బొబ్బిలి ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** ఓం శాంతి బొబ్బిలి కలింగ వైశ్య భవనంలో త్రైత సిద్ధాంత భగవద్గీత సమస్త వారు నిర్వహించిన మూడు రోజులు శ్రీకృ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆఖరి రోజు బ్రహ్మకుమారీస్ సమస్థ ముఖ్యులు పాల్గొని శ్రీకృష్ణ జన్మాష్టమి విశేషతలు శ్రీమత్ భగవద్గీత నిఘూడమైన రహస్యాలు తెలియజేసారు. శ్రీమత్ భగవద్గీత ఎవరు ఎప్పుడు బోధించారు. భగవంతుడు కేవలం అర్జునుడి ఒక్కరికే బోధించారా? ప్రస్తుతం మనందరికీ బోధించారా? ఇలాంటి ఎన్నో విషయలు బికె.రాజేశ్వరి అక్కయ్య మాట్లాడారు. ఇది కేవలం సనాతన ధర్మానికే కాదు ప్రపంచ మొత్తం ఆచరించవలసిన శ్రేష్ఠమైనది భగవద్గీత అని తెలిపారు.భగవద్గీ మహా వాక్యాలు ఆచరించి ప్రతి మనిషి నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలు ఎలా ఎదుర్కోవాలి అనే విషయంపై అవగాహన కలిగించడం జరిగినది . ఇంకా కలింగా వైశ్య భవన్ ప్రెసిడెంట్ , మరియు టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ అయిన జి. శ్రీనివాసరావుకి రాఖీ కట్టి ఈశ్వరయ కానుకను పలువురి త్రైత సిద్ధాంత సమస్థ సభ్యులకు కూడా రాఖీ కట్టి ఈశ్వరియ కానుకను అందజేశారు. ఈ కార్య క్రమంలో ఎంతోమంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మొండెంఖల్లు కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్‌కు వినతి ఇచ్చిన ట్రైబల్ రైట్స్ ఫోరం : జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు




**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 18 (మేజర్ న్యూస్) :** ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాలు, మండలాల ఏర్పాటు సరిహద్దులు మార్చడం కొరకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిన నేపథ్యంలో కురుపాం మండలం మొండెంకళ్ళు కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని ట్రైబల్ రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంటికొప్పల రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా కురుపం మండలం తూర్పు ముఠా ప్రాంతానికి చెందిన ఆదివాసులు మండల కేంద్రానికి రావాలంటే సుమారుగా 50 నుంచి 60 కిలోమీటర్లు దూరం ప్రయాణం చేయవలసి ఉంటుందనీ, తూర్పు ముఠా ప్రాంతంలో 11 గ్రామ పంచాయతీలకు కేంద్రమైన మొండెంఖల్లు కేంద్రంగా నూతన మండలం ఏర్పాటు చేయాలన్నారు. గతంలో మెండెంఖల్లు గ్రామం తాలూక గా ఉండేదనీ, ఈ ప్రాంతంలో ఎక్కువగా పి వి టి జి ఆదివాసులు ఎక్కువగా నివాసం ఉంటున్నారన్నారు. నూతన మండలం ఏర్పాటు చేసినట్లయితే పరిపాలన పరంగా అందరికీ అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతాల్లో 11 గ్రామపంచాయతీలు సుమారు 15 వేల పైగా జనాభా కలిగి ఉన్నారన్నారు. జిల్లా కలెక్టర్ కు వినతి అందించిన వారిలో ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు రోబ్బా లోవరాజు, ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అసిస్టెంట్ సెక్రెటరీ దుక్క సీతారం,గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా సురేష్,గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ భరోసా వికలాంగుల పింఛన్ల రీ-వెరిఫికేషన్‌కు సిద్ధం కండి: ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పథకం కింద వికలాంగుల పింఛన్లకు రీ-వెరిఫికేషన్ కోసం జనవరి 2025 నుండి కొనసాగుతోందని ఎంపిడిఓ పి రవికుమార్ తెలిపారు. ఇప్పటివరకు వైద్యులు ఆమోదించిన వికలాంగుల పింఛన్ వివరాలు వెబ్‌సైట్‌తో అను సంధానం చేయబడ్డాయని చెప్పారు. ఇందులో భాగంగా పలు మార్పులు చోటుచేసు కున్నాయన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ 85% పైబడిన వికలాంగులు మంచానికే పరిమితులైన వారికి హెల్త్ పింఛన్ 15,000 యథావిధిగా కొనసాగుతుంది. 85% కన్నా తక్కువగా, కానీ 40% పైగా వికలాంగులైతే వారికి వికలాంగుల పింఛన్ 6,000 మంజూరు అవుతుంది. వికలాంగత్వం 40% కన్నా తక్కువగా ఉండి, వయస్సు 60 ఏళ్ల దాటినవారికి వృద్ధాప్య పింఛన్ 4,000 మంజూరు అవుతుంది. 40% కంటే తక్కువ వికలాంగత్వం ఉండి, వయస్సు 60 ఏళ్లు నిండని వారికి సెప్టెంబర్ నుండి పింఛన్ నిలిపివేయబడుతుందని చెప్పారు. పింఛన్ నిలిపివేయబడిన వారి వివరాలు సచివాలయ లాగిన్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

## చిన్నమంగళాపురం సచివాలయమును ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**పాలకొండ, ఆగస్టు 18,మేజర్ న్యూస్ :** మండలం చిన్న మంగళాపురం గ్రామ సచివాలయంను ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెంటీన్సస్ రిజిస్టర్ ను చెక్ చేయడం మరియు సచివాలయం సిబ్బంది పనితీరును ప్రజలకు అందిస్తున్న సేవలను ప్రభుత్వ పథకాలను గ్రామంలో ఎలా మంజూరు చేస్తున్నారు అడిగి తెలుసుకోవడం జరిగింది రైతులకు పంటకు సరిపడా ఎరువులను సకాలంలో అందేటట్లు చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించడం జరిగింది, అలాగే ప్రాథమిక వైద్య శిబిరాన్ని కూడా సందర్శించి గ్రామంలో ఈ వర్షం వలన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలకూడదని మందులు డ్రైరీ కిట్లు శానిటేషన్ సరిగ్గా నిర్వహించాలని వైద్యశాఖ సిబ్బంది తెలియజే శారు. ఈయన తో పాటు వాకముడి అనీల్, జాడ శ్రీధర్, పొగిరి వెంకట రమణ వున్నారు.

## సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి హరిబాబు



**పాలకొండ, ఆగస్టు 18,మేజర్ న్యూస్ :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జునైద్ అహ్మద్ మౌలానా, చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, వారి ఆదేశాలు మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు సోమవారం పాలకొండ సబ్ జైలును అకస్మికంగా సందర్శించి జైల్లో ఉన్న ముద్దాయిలతో మాట్లాడారు మీకు ఆరోగ్యం పరీక్షలు చేయడానికి డాక్టర్ వస్తున్నారా లేదా వారంలో రెండు సార్లు వచ్చి మీ ఆరోగ్య సమస్యలు తెలుసుకుని అవసరమైతే మందులు ఇవ్వాలి అని అలాగే జైలు మీకు ఎటువంటి ఆహారాన్ని ఇస్తున్నారు ప్రభుత్వ మెనూ ప్రకారం మంచి ఆరోగ్యవంతం రుచి కరమైన ఆహారాన్ని ఇస్తున్నారా అని అడిగారు దీనిపై ముద్దాయిలు మాట్లాడుతు జైల్లో ఆహారం వైద్యం తోపాటు జైలు అధికారులు అన్ని బాగనే చూస్తున్నారు అని తెలిపారు అనంతరం జైలు పరిసర ప్రాంతాలు గురించి అడిగి తెలుసుకుని జైల్లో పరిసరాల పరిశుభ్ర పాటించాలి అని జైల్లో ఉన్న ఖైదీలకు త్రాగటానికి వేడి నీరు ఇవ్వాలని జైలు సూపరింటెండెంట్ బి. జోగులుకు సూచించారు ఈ కార్యక్రమంలో హెడ్ వార్డ్రన్ జి.రమణయ్య, బి.విజయ్ కుమార జిపిటి నాయుడు నరసింహులు హరికృష్ణ తదితరులు ఉన్నారు

## వరినాట్లు నీట మునిగిన మూడు రోజులకు పరిశీలన

– వ్యవసాయ శాఖ అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం – కనీస బాధ్యతను మరిచిన రావుపల్లి అగ్రికల్చర్ అసిస్టెంట్



**గరుగుబిల్లి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** గడిచిన మూడు రోజుల నుంచి నీటి ముంపులో ఉన్న వరి నాట్లును పరిశీలించాల్సిన వ్యవ సాయ శాఖ అధికారులు తీరిగ్గా సోమవారం రావుపల్లి, కొత్తపల్లి గ్రామాల్లోని పంట పొలాలను పరిశీ లించి రైతులకు తగు సూచనలు, సలహాలను అందజేశారు. గ్రామాల్లో రైతు లు పండిస్తున్న పలు రకాల పంటల కు సంబంధించి ఎప్పటి కప్పుడు తగు సూచనలు సలహాల ను అందజేసేందుకు ప్రభుత్వం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లను నియమిం చడం జరిగింది. ఈమేరకు గ్రామ సచి వాలయాల పరిధిలో ఏర్పాటుచేసిన రైతు సేవా కేంద్రాలు ద్వారా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతులు పండి స్తున్న పలు రకాల పంటలకు తగు సూచనలు సలహాలను అందజే యాల్సి ఉంది. అయితే రావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు దేసూరి గెడ్డ వరద ఉధృతి కి ఇటీవల ఉభాలు చేపట్టిన వరి నాట్లు దాదాపు మూడు రోజులు నీటి ముంపులో ఉన్నప్పటికి కనీసం పట్టిం చుకున్న దాఖలాలు లేవు. అయితే వరుస మూడు రోజులు సెలవులు కారణంగా నీటిముంపులో ఉన్న వరి నాట్లును పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలను అందజేయా ల్సిన వ్యవసాయ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించా రు. సోమవారం విధులకు హాజరైన రావుపల్లి విలేజ్ అగ్రికల్చర్ తో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి రావుపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో పర్య టించి నీటి ముంపులో ఉన్న వరి నాట్లును పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలను అందజేశా రు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు నష్టాలకు గురైతే సెలవు లైనప్పటికీ సంబంధిత అధికారులు విధులకు హాజరై ఉన్నతాధికారులకు నివేదికలను అందజేయాల్సి ఉంది. అయితే మండల వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం రైతుల పంటల కు నష్టం వాటిల్లినా తమకేమీ పట్ట నట్లు వ్యవహరించడం పట్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

## వ్యాక్సిన్ వేయని పిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం



**గరుగుబిల్లి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంను అను సరించి ఇంతవరకు వ్యాక్సిన్ వేయించని (క్రమంతప్పిన) పిల్లలకు విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేసేం దుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 23వ తేదీ వరకు గ్రామ పంచాయ తీల పరిధిలో స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంను నిర్వహిస్తు న్నామని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడిం చారు. మండల కేంద్రం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వైద్య సిబ్బంది ద్వారా ఇంతవరకు వ్యాక్సిన్ వేయని పిల్లలను గుర్తించి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈమేరకు గ్రామ పంచా యతీలు వారిగా ఇంతవరకు వ్యాక్సిన్ వేయని పిల్లల వివరాల జాబితాలను వైద్య సిబ్బంది తయా రు చేయడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో వారం రోజులు పాటు నిర్వ హించనున్న స్పెషల్ డ్రైవ్ కార్యక్ర మంలో వ్యాక్సిన్ వేయని పిల్లలకు విధిగా వ్యాక్సిన్ లను వేయించాలని కోరారు. వ్యాక్సిన్‌లు వేయించని పిల్లల కోసం నిర్వ హిస్తున్న ప్రత్యేక కార్యక్రమానికి సంబం ధించి పిల్లల తల్లిదండ్రులు వైద్య సిబ్బందికి సహకరిం చాలన్నారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం శత శాతం విజయవంతం అయ్యేలా వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యమును నిర్దేశించడం జరిగిందని లక్ష్యాలను పూర్తిస్థాయిలో అధిగమించేందుకు తగు చర్యలు చేపడుతున్నామని డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్ స్పష్టం చేశారు.

## పశుసంవర్ధక శాఖ కురుపాం ఏడిగా టి.సంధ్య నియామకం

కురుపాం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛం అందించిన ఏడి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 18 (మేజర్ న్యూస్) :** ప్రాంతీయ పశు వైద్యాశాల కురుపాం, మరియు అసిస్టెంట్ డైరెక్టర్గా డాక్టర్.టి.సంధ్య ను ఉన్నతాధికారులు నియమించారు. ఈ మేరకు సోమవారం కురుపంలో బాధ్యతలు చేపట్టిన అనంతరం కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి క్యాంప్ కార్యాలయం గుమ్మ లక్ష్మీపురంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఏడి సంధ్య కురుపాం నియోజక వర్గంలో పశుసంవర్ధక శాఖలో ఉన్న పలు సమస్యలపై చర్చించారు. ఇంకా ఏమైనా డిపార్ట్మెంట్ తరుపున సమస్యలు ఉన్న, తమ దృష్టికి తీసుకొని వచ్చిన యడల పరిష్కారం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే జగదీశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పశుసంవర్ధక శాఖ ఇన్చార్జి డిప్యూటీ డైరెక్టర్ ఎల్. విష్ణు, జిఎం వలస పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ఎన్. మునికుమార్ బాబు, కురుపాం పశు వైద్యులు డాక్టర్. శైలజ, గుమ్మ లక్ష్మీపురం పశువైద్యులు డాక్టర్ ఎల్.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలన్నీ పరిష్కారం కావాలి

**జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**





**పార్వతీపురం, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలన్నీ పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులకు తేల్చిచెప్పారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, డిఆర్డిఏ పీడీ ఎం.సుధారాణి ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు వినతులను కలెక్టర్, ఇతర అధికారులకు అందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ పీజీఆర్ఎస్ లో వచ్చిన అర్జీలన్నీ పరిష్కారం చేయాలని, ఎక్కడా పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలని, అర్జీదారులు సంతృప్తి చెందాలని స్పష్టం చేశారు.

**పీజీఆర్ఎస్లో అందిన అర్జీల వివరాలు :** వీరఘట్టం మండలం దశమంతపురంలో ఒక పాఠశాల భవనం శిధిలావస్థలో ఉన్నందున, ప్రమాదం జరిగే అవకాశం ఉందని, కావున దానిని కూల్చేందుకు అనుమతిని కోరుతూ యు.వెంకట రమణ వినతి పత్రం అందించారు.ఎర్రసామంతవలస నుంచి చెక్కవలస వరకు ఉన్న కంకర రోడ్డు వర్షాల కారణంగా కొట్టుకుపోయిందని, తారు రోడ్ నిర్మాణం కొరకు తదుపరి చర్యలు తీసుకోవాలని కె.సోమేశ్వరరావు, ఇతరులు అర్జీని ఇచ్చారు.డోకిశీల రెవెన్యూ సర్వేనెం. 254-3, 253-7,253- 3, 248-3లో ఉన్న డి-పట్టా భూములను వేరే వారు ఆక్రమణ చేసినందున, ఆ భూములను కాపాడాలని ఎన్.అరుణకుమారి అర్జీ అందజేశారు.ఉండేందుకు గృహం లేనందున తమకు పిఎం జన్మాన్ పథకం కింద ఇళ్లను మంజూరుచేయాలని భామిని మండలం నల్లరాయిగూడకి చెందిన ఎ.రేణుక, బి.సీతమ్మ, బి.సీత, ఎ.సురేష్ తదితరులు దరఖాస్తును అందించారు.కొమరాడ మండలం కొట్టు గ్రామానికి చెందిన ఎన్.శ్రీనివాస రావు అన్నదాత సుఖీభవ పథకం అందలేదని,తన ఆధార్ నెంబరుతో వేరే వ్యక్తి పేరు ఉందని,కావున దానిని సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.పార్వతీపురం పట్టణానికి చెందిన సిహెచ్.గుంపయ్య చదువు పూర్తి చేసిన తనకు ఎటువంటి ఉద్యోగం లేదని, కావున జీవనోపాధి కోసం ఉద్యోగం ఇప్పించాలని దరఖాస్తు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

# వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– పిఓ ఎన్.సి.డిడాక్టర్ జగన్మోహన్**



**సీతానగరం,ఆగస్టు18 మేజర్ న్యూస్ :** వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో వ్యాధులు ప్రబల కుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. బూర్జ గ్రామంలో సోమవారం వైద్య సిబ్బందితో కలిసి సందర్శించారు. గ్రామంలో ఎక్కడైనా సీజనల్ వ్యాధులు, జ్వరాలు నమోదు అవుతున్నాయా,అందుతున్న వైద్య సేవలపై గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. త్రాగడానికి ఉపయోగిస్తున్న నీటిని ఇంటి వద్ద పరిశీలించారు. త్రాగు నీటి నాణ్యత పరీక్షల నివేదికలపై వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సంచార చికిత్స వైద్య శిబిరంపై ముందు రోజున గ్రామంలో తెలియజేయాలన్నారు. దోమల లార్వా ప్రదేశాలను గుర్తించి ఎప్పటికపుడు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. త్రాగు నీటి ట్యాంక్ పరిశుభ్రతపై తెలుసుకుని అక్కడ పరిసరాలను పరిశీలించారు. వర్షాలు కురుస్తున్నందున వ్యాధుల ప్రబలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు,సూచనలు పాటించాలన్నారు.కాచి చల్లార్చిన నీటినే త్రాగాలన్నారు.ఆహారంపై మూతలు ఉండేలా చూసుకోవాలని,సాధ్యమైనంతవరకు వేడిగా ఉండే ఆహారం తీసుకోవాలని, చేతులు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటానికి ఆస్కారం ఉన్న పాడైన వస్తువులు, వ్యర్థాలను తొలగించాలని తద్వారా దోమల వ్యాప్తి తగ్గుతుందన్నారు.సీజనల్ వ్యాధుల నిర్ధారణ,చికిత్సకు అవసరమైన మందులు,పరీక్షలు గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో సిద్ధంగా ఉండేలా చూసుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రచార మాధ్యమాలు,గృహ సందర్శనల ద్వారా సీజనల్ వ్యాధులపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు.అనంతరం గ్రామంలో దీర్ఘకాలిక వ్యాదుల పర్యవేక్షణ,స్కూల్ హెల్త్ స్క్రీనింగ్పై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల. దాసు,సిహెచ్ఓ గాయత్రి,

## గిరిజన ప్రాంత రహదారులకు ప్రాధాన్యతనీస్తున్న కూటమి ప్రభుత్వం

**ఉదయపురం-కలిగొట్టు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 18 (మేజర్ న్యూస్) :** గిరిజన ప్రాంత రహదారులకు ప్రాధాన్య తను ఇస్తున్నామని ప్రజలు వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ఆకాంక్షించారు. సోమవారం ఉదయపురం-కలిగొట్టు బీటీ రహదారి పునర్నిర్మాణానికి కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు. ఉదయపురం నుండి కలిగొట్టు గ్రామం వరకు కోటి 30 లక్షల రూపాయలతో 3.5 కిలోమీటర్లు వరకు బీటీ రోడ్డు పునర్నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రహదారులకు అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కడ్రక కళావతి, ఏఎంసీ వైస్ ఛైర్మెన్ గౌరీ శంకర్, మండల పార్టీ అధ్యక్షులు కె.వి కొండయ్య, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కడ్రక మల్లేశ్వరరావు, ఎస్టి మోర్చా బిజెపి జిల్లా అధ్యక్షులు నిమ్మక సింహాచలం, నాయకులు రంజిత్ కుమార్ నాయకో, సుబ్బలక్ష్మి, యువరాజ్, దినేష్, తిరుపతి, దివాకర్, అప్పలస్వామి, దొరబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులు వివరాలు తెలియజేయాలి

**పోలీస్ శాఖకు కార్యక్రమాల వివరాలు తెలియజేయాలి : ఎస్ఐ పట్నాన రమేష్ నాయుడు వెల్లడి**



**గరుగుబిల్లి, ఆగస్టు 18, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు పూర్తి వివరాలను పోలీసు శాఖకు తెలియజేయాల్సి ఉందని మండల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పట్నాన రమేష్ నాయుడు తెలిపారు.మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు.వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే ఉత్స వ కమిటీ సభ్యులు వినాయక విగ్ర హం వివరాలు, మండపం వివరాలుతోపాటు కమిటీ మెంబర్స్ వివరాలు, కార్యక్రమాల వివరాలను తెలియ జేయాల్సి ఉందన్నారు.అదే విధము గా వినాయక చవితి ఉత్సవాలను ఎన్ని రోజులు నిర్వహిస్తారు,నిమ జ్జనం చేసే ప్రదేశం వివరాలు, తిరు వీధి నిర్వహించే రూట్ మ్యాప్ వివరాలు తోపాటు దాదాపుగా ఎంతమంది భక్తులు పాల్గొంటారు తదితర వివరాలను పోలీస్ శాఖకు ముందుగా తెలియజేయాల్సి ఉందని ఎస్ఐ రమేష్ నాయుడు పేర్కొన్నారు.వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే కమిటీ సభ్యులు తప్పని సరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని చెప్పారు.వినాయక చవితి పండుగ ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయం పంటల వలన

# పోషకాలతో కూడిన విలువలు ఉంటాయి

**– ఎంపీడీవో పి.త్రివిక్రమ రావు**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 18 (మేజర్ న్యూస్) :** ప్రకృతి వ్యవసాయంతో పండించిన పంటల వలన పోషకాలతో కూడిన విలువలు ఉంటాయని ప్రతి ఒక్కరు వాటిని పంపించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఎంపీడీవో త్రివిక్రమరావు అన్నారు. సోమవారం గుమ్మలక్ష్మీపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే పంటలు ఆకుకూరలు, తోటకూర గోంగూర పాలకూర ముల్లంగి కొత్తిమీర కూరగాయలు వంకాయలు బెండకాయలు కాకర కాయలు చిక్కుడు కాయలు ఆనపకాయలు మునగ కాడలు, చిరుధాన్యాలు కొర్ర బియ్యం సామ బియ్యం ఉదా బియ్యం, జొన్న బియ్యం పప్పుదినుసులు కంది పప్పు మినప పప్పు పసుపు, రాగిపిండి చిరుధాన్యాలతో తయారు చేసిన తిను బండరాలు బిస్కెట్లు మిక్చర్ జంతికలు నిమ్మకాయలు తదితర పంటలను పూర్తిగా రసాయనికి ఎరువులు, పురుగు మందులు లేకుండా ప్రకృతి సిద్ధంగా పండించే పంటలను ప్రతి సోమ, బుధవారం రైతులు పండించే పంటలనే రైతు ద్వారానే మార్కెటింగ్ చేసే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నేచురల్ గా పండించే పంటలతో ప్రజలకు కావలసిన పోషకాలతో కూడుకున్న ఆహారాన్ని అందిస్తున్న ప్రకృతి వ్యవసాయాని మనమంతా మిగతా వారికి ప్రచారం చేస్తూ ప్రతి గ్రామంలో ప్రతి పంచాయతీ పరిధిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు పాటించాలని అన్నారు. ఎక్కువగా రసాయనకి ఎరువులు పురుగుమందులతో పండించే పంటలు ఆహారంగా తీసుకోవడం వలన అనేక వ్యాధులకి ప్రజలు గురి అవుతున్నారనీ, ప్రతి ఒక్కరు ఈ ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించే ఆహార ఉత్పత్తులను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జి కే.భూషణ్, మండల మార్కెటింగ్ ఎంటి నిర్మల దేవి, శాంతి, యూనిట్ ఇన్చార్జి విన్నార, ఐసిఆర్పి కామయ్య తదితరులు ఉన్నారు.